Published from Vijayawada
PRGI NO:APTEL/2011/41440

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు
Prajabhoomi Telugu Daily
www.prajabhoomi.com


మనిషి మనుగడలో అతిముఖ్యమైనది
శాంతి సుఖం సంతోషం ఆర్థికాభివృద్ధిఎదుగుదల,
ఇలాంటివి సాధించుకోవటానికి ఎదురయ్యే సమస్యలకు
గృహవాస్తు. జాతకదోషాలు,
అనేక రకాల సందేహాల నివృత్తి కోసం
చక్కటి పరిష్కారం కోసం సంప్రదించగలరు.
వాస్తు - జ్యోతిష పండితులు
మహామంత్రోపశకులు
శ్రీ లలితాంబికా పీఠం వ్యవస్థాపకులు
బ్రహ్మశ్రీ మాడుగుల శివప్రసాద్ గురూజీ
79970 39039

విజయవాడ | సంపుటి:14 | సంచిక:196 | సోమవారం | డిసెంబరు 08, 2025 | ఎడిటర్:రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు :12 | వెల: 3 రూ
Vijayawada | Vol.No.14 | Issue No.196 | Monday | 08, December 2025 | Editor: Ankireddypalle Ramamohan Reddy | Pages:12 | Rs 3\-
published from Vijayawada, Ananthapuramu, Eluru, Kadapa, Kakinada, Tirupathi Circulated at AndhraPradesh & Telangana

# ప్రవాసాంధ్రులను గుండెల్లో పెట్టుకుని చూసుకుంటాం..

**మా కుటుంబానికి మీరు కొండంత బలం**

**డల్లాస్ తెలుగు డయాస్పోరా సమావేశంలో పాల్గొన్న మంత్రి లోకేశ్**

- ప్రతిపక్షంలో అండగా నిలిచిన ప్రవాసులను గుండెల్లో పెట్టుకుంటామన్న లోకేశ్
- కూటమి ప్రభుత్వ లక్ష్యం 20 లక్షల ఉద్యోగాలు సృష్టించడమన్న మంత్రి
- చట్టాన్ని ఉల్లంఘించిన వారిని వదిలిపెట్టేది లేదని వ్యాఖ్య... రెడ్ బుక్ ప్రస్తావన
- ఏపీని స్పీడ్‌కు బ్రాండ్ అంబాసిడర్‌గా మారుస్తామన్న లోకేశ్
- స్పీడ్ కు ఆంధ్రప్రదేశ్ బ్రాండ్ అంబాసిడర్ గా మారిందన్న మంత్రి
- విదేశాల్లో ఉన్న తెలుగువారికి ఏ కష్టం వచ్చినా ఏపీ ఎన్ఆర్టీ అండగా ఉంటుందన్న మంత్రి






డల్లాస్: ప్రతిపక్షంలో అండగా నిలిచిన ప్రవాసాంధ్రులను గుండెల్లో పెట్టుకుని చూసుకుంటాం, మా కుటుంబానికి మీరు కొండంత బలం ఇచ్చారని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. అమెరికా డల్లాస్ లోని కర్టిస్ కల్ వెల్ సెంటర్ లో నిర్వహించిన తెలుగు డయాస్పోరా సమావేశంలో మంత్రి నారా లోకేష్ పాల్గొన్నారు. ముందుగా శ్రీ హరిహరపీఠం వేదపండితులు మంత్రి లోకేష్ కు వేదాశీర్వచనాలు అందించారు. అనంతరం ప్రవాసాంధ్రులను ఉద్దేశించి మంత్రి నారా లోకేష్ ప్రసంగిస్తూ.... ఈ సమావేశానికి విచ్చేసిన నాకు ప్రాణసమానమైన తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు, జనసేన, బీజేపీ కార్యకర్తలకు నా హృదయపూర్వక నమస్కారాలు. నేను అమెరికాలో నాలుగేళ్లు అండర్ గ్రాడ్యుయేషన్ చేశాను, రెండేళ్లు వాషింగ్టన్ డీసీలోని వరల్డ్ బ్యాంక్ పనిచేశాను. మరో రెండేళ్లు స్టాన్ ఫోర్డ్ లో ఎంబీయే చేశాను.

మిగతా 2లో

# పవన్ కల్యాణ్ కు 'అభినవ కృష్ణ దేవరాయ' బిరుదు ప్రదానం చేసిన ఉడుపి పీఠాధిపతి



ఉడుపి:ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌కు అరుదైన గౌరవం లభించింది. ప్రముఖ పుణ్యక్షేత్రమైన ఉడుపిలో ఆయనకు 'అభినవ కృష్ణ దేవరాయ' అనే బిరుదును ప్రదానం చేశారు. కర్ణాటకలోని ఉడుపి పర్యాయ పుట్టిగే శ్రీకృష్ణ మఠం ఆధ్వర్యంలో నిర్వహించిన బృహత్ గీతోత్సవ కార్యక్రమంలో మఠాధిపతి శ్రీ సుగుణేంద్ర తీర్థ స్వామీజీ ఈ బిరుదును పవన్ కల్యాణ్‌కు అందజేశారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ, భగవద్గీత ప్రాముఖ్యత, ధర్మం, తన రాజకీయ ప్రయాణం గురించి కీలక వ్యాఖ్యలు చేశారు.ఈ కార్యక్రమానికి తాను ఉప ముఖ్యమంత్రిగానో, ప్రజాసేవకుడిగానో రాలేదని, ధర్మాన్ని అన్వేషించే ఒక వినయపూర్వక సాధకుడిగా మాత్రమే వచ్చానని పవన్ స్పష్టం చేశారు. సరైన పాలన, సేవ, బాధ్యతలతో కూడిన ప్రతి చర్యే నిజమైన నాయకత్వానికి నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ ఎన్నికలకు ముందు తాను కూడా అర్జునుడిలాంటి సందిగ్ధతను ఎదుర్కొన్నానని గుర్తుచేసుకున్నారు. వ్యక్తిగత ప్రయోజనాల కంటే రాష్ట్ర సమగ్ర శ్రేయస్సే ముఖ్యమని, ధర్మాన్ని అనుసరించే కేవలం 21 స్థానాలకే పరిమితమయ్యానని వివరించారు.

మిగతా 3లో



# ఈ పవిత్ర భూమిలో అడుగుపెట్టడం నన్ను ముగ్ధుడ్ని చేసింది



**ఉడుపి క్షేత్రాన్ని సందర్శించిన డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్**

**భారతదేశ ఆధ్యాత్మిక శక్తి కేంద్రం ఉడుపి అని అభివర్ణించిన వైనం**

ఉడుపి:ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కర్ణాటకలోని ప్రముఖ పుణ్యక్షేత్రం ఉడుపిని సందర్శించారు. ఈ పవిత్ర భూమి భారతదేశపు ఆధ్యాత్మిక శక్తి కేంద్రమని ఆయన అభివర్ణించారు. శ్రీకృష్ణుడు నిత్యం కొలువై ఉండే ఈ నేలపై అడుగుపెట్టడం తన అదృష్టమని పేర్కొన్నారు. బృహత్ గీతోత్సవం శుభ సందర్భంగా స్వామివారి ఆశీస్సులు కోరుకోవడానికి ఇక్కడికి వచ్చానని తెలిపారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ సోషల్ మీడియాలో స్పందిస్తూ.. "శ్రీకృష్ణుడు కొలువైన, ముఖ్యప్రాణ హనుమంతుడు శాశ్వత సంరక్షకుడిగా నిలిచిన, జగద్గురు మధ్వాచార్యులు తన జ్ఞానంతో ఎందరినో చైతన్యపరిచిన పవిత్ర భూమి ఉడిపి. మన నాగరికతకు ఆత్మలాంటి భగవద్గీత సందేశాన్ని జరుపుకునేందుకు భక్తులతో కలవడం ఆనందంగా ఉంది" అని తెలిపారు.శ్రీ సుగుణేంద్ర తీర్థ స్వామీజీ దార్శనిక మార్గదర్శకత్వంలో ఈ పవిత్ర భూమి చారిత్రక ఆధ్యాత్మిక ఉద్యమాలకు సాక్షిగా నిలుస్తోందని పవన్ ప్రశంసించారు. కోటి భగవద్గీత చేతిరాత ప్రాజెక్టు నుంచి లక్ష కంఠ పారాయణం వరకు చేపట్టిన కార్యక్రమాలు ప్రపంచవ్యాప్తంగా లక్షలాది మందికి స్ఫూర్తినిస్తున్నాయని కొనియాడారు. భగవద్గీత సందేశం మన చర్యలకు మార్గనిర్దేశం చేసి, సమాజాన్ని బలోపేతం చేసి, జాతీయ స్ఫూర్తిని ఉన్నత స్థాయికి తీసుకువెళ్లాలని ఆకాంక్షించారు.

# తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ కు సర్వం సిద్ధం

**అత్యంత ప్రతిష్టాత్మక నిర్వహణకు పూర్తిఅయిన ఏర్పాట్లు**

**భారీగా పెట్టుబడులకు ఆహ్వానం, ప్రభుత్వ సహకారంపై చర్చ**

**హాజరు కానున్న 44కు పైగా దేశాల ప్రతినిధులు**

**నేటి మధ్నాహ్నం సదస్సును ప్రారంభించనున్న గవర్నర్**




ప్రజాభూమి ప్రతినిధి,హైదరాబాద్:
తెలంగాణలో ఉన్న అపార అవకాశాలను వివరించి పెట్టుబడులను ఆకర్షించటం, యువతకు ఉపాధి కల్పించటమే లక్ష్యంగా రెండు రోజుల గ్లోబల్ సమ్మిట్ కు సర్వం సిద్ధమైంది. ఇందుకోసం భారత్ ఫ్యూచర్ సిటీలో అత్యంత అద్భుతంగా ఏర్పాట్లను ప్రభుత్వం పూర్తి చేసింది. రెండు రోజుల పాటు జరిగే ఈ సదస్సులో 44కు పైగా దేశాల నుంచి 154 మంది అంతర్జాతీయ ప్రతినిధులు హాజరవుతున్నారు. విశ్వవాప్తంగా పేరెన్నికగల కంపెనీల నుంచి యాజమాన్య ప్రతినిధుల బృందాలు ఈ సమ్మిట్ లో పాల్గొంటున్నారు. ఒక్క అమెరికా నుంచే 46 మంది వివిధ కంపెనీల ప్రతినిధులు తరలివస్తున్నారు.

మిగతా 3లో

# తిరుపతిలో విద్యార్థినిపై దారుణ లైంగిక వేధింపు

**వెంటనే జోక్యం చేసుకుని, తగిన చర్య తీసుకోండి**

**కేంద్ర ప్రభుత్వానికి వైయస్సార్‌సీపీ ఎంపీ గురుమూర్తి లేఖ**

**జాతీయ సంస్థల దృష్టికీ విషయం తీసుకెళ్లిన ఎంపీ**



న్యూఢిల్లీ: తిరుపతిలోని జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయంలో బీఈడీ విద్యార్థినిపై అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ లక్ష్మణ్‌కుమార్ దారుణ లైంగిక వేధింపులకు పాల్పడ్డారని, ఇంకా బ్లాక్‌మెయిల్ కూడా చేస్తున్నారని, అదే విషయాన్ని ఆమె లిఖితపూర్వకంగా కూడా ఫిర్యాదు చేసిందని తిరుపతి ఎంపీ ఎం.గురుమూర్తి వెల్లడించారు.

మిగతా 3లో

# జిల్లా స్థాయి కార్యక్రమం 15న నిర్వహించాలి

**నియోజకవర్గ స్థాయి కార్యక్రమం మాత్రం 10వ తేదీనే ఉంటుంది**

**వైసీపీ కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి**



ప్రజాభూమి ప్రతినిధి,తాడేపల్లి:
కోటీసంతకాల ఉద్యమం జిల్లా,నియోజకవర్గ స్థాయిలో యధావిధిగా నిర్వహించాలని వైసీపీ కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి తెలిపారు. ఆదివారం టెలి కాన్ఫరెన్స్‌లో సజ్జల రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ'ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ చేస్తున్న కోటి సంతకాల కార్యక్రమంలో స్వల్ప మార్పులు జరిగాయి. గవర్నర్ ని జగన్ కలిసే కార్యక్రమం ఈ నెల 17కు వాయిదా పడింది. 16న రాష్ట్రపతి పర్యటన కారణంగా గవర్నర్ షెడ్యూల్ లో స్వల్ప మార్పులు జరిగాయి. అయితే నియోజకవర్గ స్థాయిలో మాత్రం ముందుగా అనుకున్నట్లే ఈ నెల 10న నియోజకవర్గ కేంద్రాల నుంచి బయలుదేరాలి. అయితే జిల్లా స్థాయి కార్యక్రమం మాత్రం ఈనెల 13కు బదులుగా 15న జిల్లా స్థాయిలో ర్యాలీలు జరిపి అక్కడి నుంచి బయలుదేరాలి. 17న గవర్నర్ ని మన అధినేత జగన్ కొందరు ముఖ్యనాయకులు కలుస్తారు.

మిగతా 2లో

# లోకేష్ ఓ రాష్ట్ర మంత్రి



- విమానయాన సంస్థలకు, లోకేష్ కి ఏం సంబంధం?
- ఇండిగో ఎయిర్ లైన్స్ సమస్య పరిష్కారంలో మంత్రి రామ్మోహన్ విఫలం
- ఇష్టమొచ్చినట్లు టిక్కెట్ ధరలు పెంచిన విమానయాన సంస్థలు
- టిక్కెట్ రేట్లు అదుపుచేయడంలోనూ ఫెయిల్
- రీల్స్ చేయడం తప్ప కేంద్రమంత్రి సాధించిందేమీ లేదు : మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్

ప్రజాభూమి ప్రతినిధి,విశాఖ పట్నం:
తీవ్ర సంక్షోభంలో ఉన్న విమానయానరంగ సమస్య పరిష్కారంలో కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు విఫలమయ్యారని వైయస్సార్సీపీ అనకాపల్లి జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ మండిపడ్డారు. విశాఖపట్నం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ... ఫ్లైట్ డ్యూటీ టైమ్ లిమిటేషన్ల ( ఎఫ్ డీ టీ ఎల్) అమలు చేయడం వల్ల తలెత్తిన ఇబ్బందులను గుర్తించి, పరిష్కరించలేకపోయిన పౌరవిమానయానశాఖ వైఫల్యం వల్లే .. ఫ్లైట్స్ రద్దై లక్షలాది మంది ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నాని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒకవైపు ప్రయాణికులు ఇబ్బంది పడుతుంటే మరోవైపు ... ఈ సమస్యను లోకేష్ వార్ రూమ్ ద్వారా పర్యవేక్షిస్తున్నాడంటూ టీడీపీ అధికార ప్రతినిధులు జాతీయ మీడియాలో చేసిన కామెంట్లతో దేశంలో తెలుగువాడి పరువు, ప్రపంచంలో దేశం పరువు మంట గలిసిందని ఆక్షేపించారు. ఇండిగో ఎయిర్ లైన్స్ సమస్య పరిష్కారంలో విఫలమవడంతోపాటు, ఇష్టమొచ్చినట్లు టిక్కెట్లు రేటు పెంచిన విమానయానసంస్థలను అదుపుచేయడంలోనూ కేంద్రమంత్రి విఫలమయ్యారని తేల్చి చెప్పారు. తక్షణమే సమస్య పరిష్కారానికి కృషి చేసి ప్రయాణికులకు ఇబ్బంది లేకుండా చూడాలని డిమాండ్ చేశారు.విమానయాన చరిత్రలో ఇటువంటి ఘటన ఎప్పుడూ జరగలేదు. దేశంలోనే కాకుండా ప్రపంచంలోనే ఇటువంటి పరిస్థితులు ఎప్పుడూ రాలేదు. దీనికి కారణం ప్రైవేటు ఎయిర్ లైన్స్ సంస్థ ఒక ఎత్తైతే ... రెగ్యులేషన్స్ ఇంప్లిమెంట్ చేయడంతో పాటు రెగ్యులేషన్స్ అమలు చేయడం వల్ల తలెత్తిన పరిస్థితులు, ఇబ్బందులను అంచనా వేయడంలో విమానయాన శాఖ వైఫల్యమే ఎక్కువగా కనిపిస్తోంది. టీడీపీ ఎంపీ ఈ శాఖకు కేంద్రమంత్రిగా వ్యవహరిస్తున్న నేపథ్యంలో.. ఆ పార్టీ అధికార ప్రతినిధులు, ప్రజాప్రతినిధుల వ్యాఖ్యలు చూసిన తర్వాత.. దేశంలో మన తెలుగువారి పరువు, ప్రపంచంలో మన దేశం పరువు రెండూ మంటగలిశాయి. వాస్తవానికి రామ్మోహన్ నాయుడు ఉత్తరాంధ్రా నుంచి కేంద్ర మంత్రిగా ఎంపికైనప్పుడు.. మన ప్రాంతానికి మంచి అవకాశం వచ్చిందని అందరం సంతోషించాం. కానీ గడిచిన 18 మాసాలుగా ఎప్పుడూ చూడని పరిస్థితులు చూస్తున్నాం. జూన్ 12న చరిత్రలో ఎన్నడూ చూడని విధంగా ఎయిర్ ఇండియా విమానం కూలిన ఘటనలో 232 మంది ప్రయాణికులు, విమానం కూలిన ప్రాంతంలో దాదాపు 30మంది వైద్య విద్యార్థులు చనిపోయారు. ప్రపంచ విమానప్రమాదాల్లో ఇది చాలా పెద్ద ఘటన. దీనిపై అప్పటికే కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు మీద విమర్శలు వచ్చాయి. అటువంటి పెద్ద దుర్ఘటన జరిగినప్పుడు అక్కడకు కూడా వెళ్లి కేంద్రమంత్రి రీల్స్ చేసారన్న అపవాదు కూడా వచ్చింది. దేశవ్యాప్తంగా ఆయనపై జాతీయ మీడియా ఛానెల్స్ లో సైతం విమర్శలు వచ్చా యి. తాజాగా గడిచిన మూడు నాలుగు రోజు లుగా జరుగుతున్న పరిణామాలు చూస్తుంటే... దేశ ప్రజలకు, ఇబ్బందులు పడుతున్న విమానయానప్రయాణికులుకు క్షమాపణ చెప్పాల్సిన బాధ్యత విమానయానమంత్రిత్వశాఖ మీద ఉంది.ఇదంతా ఒక ఎత్తైతే మరోవైపు టీడీపీ అధికార ప్రతినిధులు విమానయానరంగంలో వచ్చిన సంక్షోభాన్ని మా నేత లోకేష్ పర్యవేక్షిస్తున్నారని జాతీయ మీడియాలో మాట్లాడుతున్నారు. అసలు లోకేష్ కి కేంద్ర పౌరవిమానయానసంస్థకు ఏమి సంబంధం? దేశంలో ఉన్న 29 రాష్ట్రాల్లో ఒక రాష్ట్రకేబినెట్ లో ఆయన మంత్రిగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఆయన దేశంలో ఉన్న పౌరవిమానయానశాఖను పర్యవేక్షిస్తున్నారని ఆ పార్టీ అధికార ప్రతినిధులు జాతీయ మీడియా చర్చల్లో సిగ్గులేకుండా చెబుతున్నారు. దేశంలో దాదాపు 6-7 లక్షల మంది ప్రయాణికులు తమ గమ్యస్థానాలు చేరడానికి విమానాశ్రయాల్లో ఇబ్బంది పడుతున్నారు. కొన్ని చోట్ల అయితే... తండ్రిని కోల్పోయిన బిడ్డ... ఆఖరు చూపులకు వెళ్లడానికి కూడా అవకాశం లేని పరిస్థితుల్లో నిస్సహాయంగా మిగిలిపోయారు. పెళ్లి చేసుకుని కొత్త జంట రిసెప్షన్ కి వెళ్ళడానికి అవకాశం లేకపోవడంతో.. అతిథులందరూ వచ్చినా వీరు మాత్రం వెళ్లడానికి అవకాశం లేక విమానాశ్రయంలోనే ఉండిపోయారు. చివరకు వీడియా కాల్ ద్వారా ఎయిర్ పోర్ట్ నుంచే తమ రిసెప్షన్ కి వచ్చిన వాళ్లను పలకరించాల్సి వచ్చింది. వీసా ఇంటర్వ్యూ కోసం వచ్చిన వాళ్లూ ఎయిర్ పోర్టుల్లో నిలిచిపోయారు. ఫ్లైట్ డ్యూటీ నార్మ్స్ అనే రెగ్యులేషన్స్ తీసుకొచ్చినప్పుడు వాటి వల్ల వచ్చే ఇబ్బందులేంటి, వాటి వల్ల ప్రయాణికులకు ఏ రకమైన ఇబ్బందులు వస్తాయన్నది అంచనా వేయాల్సిన బాధ్యత కేంద్ర పౌరవిమానయానశాఖదే. కమర్షియల్ ఫ్లైట్ మార్కెట్ షేర్ లో 65 శాతం ఉన్న ఇండిగో సంస్థ.. దాదాపు రోజుకూ 2వేల విమానసర్వీసులు ద్వారా 4-5 లక్షల మంది ప్రయాణికులను తమ గమ్యస్థానాలకు చేర్చుతుంది. అటువంటిది నిన్న 1000 విమానసర్వీసులు, మొన్న 1000 సర్వీసులు, అంతకముందు రోజు 500 ఫ్లైట్లు రద్దయ్యాయి.

మిగతా 2లో

# సంపాదకీయం

## పార్లమెంటుకు చేరిన.. 'కోనసీమ కొబ్బరి'.. !



పార్లమెంటులో తొలిసారి కోనసీమ కొబ్బరి రైతుల కష్టాలు.. కన్నీళ్లు ప్రతిబింబించాయి. దాదాపు 30 ఏళ్ల తర్వాత.. తొలిసారి పార్లమెంటులో కోనసీమ రైతులపై ప్రస్తావన వచ్చింది. వారికి ట్రాన్స్ పోర్టు ఏర్పాటు చేయడం తోపాటు కొబ్బరికి కూడా గిట్టుబాటు ధర కల్పించేలా చూడాలన్న వాదన వినిపించింది. అంతే కాదు.. కోనసీమలోనూ కాయిర్ ఇండస్ట్రీ డెవలప్ చేయాలన్న డిమాండ్ స్పష్టంగా వినిపించింది. దీంతో కొబ్బరి రైతులకు మేలు జరిగేలా చర్చ జరగడం గమనార్హం.ఇలా.. కోనసీమ రైతుల గురించి.. తన తండ్రి తర్వాత... తొలి సారి పార్లమెంటులో ప్రస్తావించిన ఘనత.. అమలాపురం ఎంపీ గంటి హరీష్ కు దక్కుతుంది. గతంలో ఆయన తండ్రి.. బాలయోగి స్పీకర్‌గా ఉన్నప్పుడు.. తొలిసారి.. కొబ్బరి రైతుల కష్టాలు పార్లమెంటుకు చేరాయి. ఆ సమయంలోనే కాయిర్ బోర్డు ఏర్పాటు చేయాలన్న డిమాండ్ ఏర్పడింది. అయితే.. ఆ కల సాకారం కాకుండానే ఆయన మృతి చెందారు. ఇక, తర్వాత ఎంపీలు అయిన వారు ఎవరూ పెద్దగా దీనిని పట్టించుకోలేదు.అమలాపురం ఎంపీగా తొలిసారి విజయం దక్కించుకున్న యువ నాయకుడు, గంటి హరీష్.. తాజా సమా వేశాల్లో ఈ విషయాన్ని ప్రస్తావించారు. ముఖ్యంగా ఉప్పాడ తీరంలో సముద్ర నీరు కారణంగా దెబ్బతిం టున్న కొబ్బరిని కాపాడాలని.. దీనికి సంబంధించి.. గోడను ఏర్పాటు చేయాలని కోరారు. అదేవిధంగా కాయర్ బోర్డును ఏర్పాటు చేయడం ద్వారా.. అనుబంధం పరిశ్రమలను తీసుకువచ్చేందుకు అవకాశం ఉంటుందని కూడా చెప్పారు. ప్రస్తుతం దక్షిణాది రాష్ట్రాల్లోకేవలం కేరళలోనే కాయర్ బోర్డు(కొబ్బరి అనుబంధ ఉత్పత్తుల మార్కెటింగ్, ప్రాసెసింగ్ యూనిట్లకు ఇచ్చే ప్రోత్సాహం. కొనుగోలు కేంద్రాల ఏర్పాటు వంటివి) ఉంది. ఈ నేపథ్యంలో కోనసీమ కూడా కేరళకు సమాంతరంగా కొబ్బరి ఉత్పత్తిలో దూసుకుపోతున్నా.. ఇక్కడ సరైన మార్కెటింగ్ లేకుండా పోయింది. దీనికి గాను బోర్డును ఏర్పాటు చేయాలన్న ప్రతిపాదన కొన్ని దశాబ్దాలుగా నలుగుతోంది. తాజాగా గంటి హరీష్ ఈ విషయాన్ని పార్లమెంటులో లేవనెత్తడం ద్వారా సక్సెస్ అయ్యారనే చెప్పాలి.

## జిల్లా స్థాయి కార్యక్రమం 15న నిర్వహించాలి

మొదటిపేజీ తరువాయి

మనం చేస్తున్న ఉద్యమం తుది అంకానికి వచ్చింది. కోటి సంతకాలు, రచ్చబండ కార్యక్రమాలకు అనూహ్య స్పందన వచ్చింది. కోటి సంతకాల ప్రజా ఉద్యమ కార్యక్రమంకు అన్ని నియోజకవర్గాల్లో అనూహ్య స్పందన వచ్చింది. అన్ని వర్గాల ప్రజల నుంచి ఊహించని ఆదరణ వచ్చింది, కోటి సంతకాల సేకరణ ప్రజా ఉద్యమంలా జరిగింది, మనం అనుకున్న సంతకాలు కోటి అనుకుంటే అంతకుమించి సంతకాలు వస్తున్నాయి. మనం సేకరించిన సంతకాలన్నీ నియోజకవర్గ కేంద్రాల్లో ప్రజల ముందు, మీడియా ముందు ప్రదర్శించి వారి సమక్షంలోనే బాక్సుల్లో సర్ది వాహనంలో పెట్టి నాయకులు జెండా ఊపి జిల్లా పార్టీ కార్యాలయానికి పంపాలి. ఈ కార్యక్రమంలో ముఖ్యమైన నాయకులంతా పాల్గొనాలి. ఈ కార్యక్రమాలన్నీ మీడియాలో, సోషల్ మీడియాలో హైలెట్ అవ్వాలి. ఆ తర్వాత జిల్లా స్థాయిలో జరిగే కార్యక్రమంపై నాయకులంతా దృష్టిపెట్టి సక్సెస్ చేయాలి. టెలి కాన్ఫరెన్స్ చివరిలో పార్టీ సెంట్రల్ ఆఫీస్ ఇంఛార్జ్ లేళ్ళ అప్పిరెడ్డి మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో జరిగిన స్వల్ప మార్పులను పార్టీ నాయకులంతా గమనించి తగిన విధంగా ఏర్పాట్లు చేసుకుని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని"సజ్జల సూచించారు.

# ప్రవాసాంధ్రులను గుండెల్లో పెట్టుకుని చూసుకుంటాం..

మొదటిపేజీ తరువాయి

ఈ దేశంలో సుమారు తొమ్మిదేళ్లు ఉన్నాను. కానీ ఎప్పుడూ జరగని సంఘటన ఈ రోజు జరిగింది. నేను ఎయిర్ పోర్ట్ నుంచి బయటకు వస్తుండగా ఆరుగురు పోలీసులు వచ్చారు. వారు నన్ను ఇక్కడ ఆగండి అని చెప్పారు. బయట చాలా రద్దీగా ఉంది, మీరు బయటకు వెళ్లేందుకు పర్మిషన్ లేదు అని చెప్పారు. డల్లాస్ లో అడుగు పెట్టిన దగ్గర నుంచి ఈ రోజు ఈ కార్యక్రమం వరకు నాకు ఇంతపెద్ద ఘనస్వాగతం పలికిన మీ అందరికీ నా హృదయపూర్వక ధన్య వాదాలు.

### ప్రవాసాంధ్రులను గుండెల్లో పెట్టుకుని చూసుకుంటాం..

అమెరికాలో ఉన్నానా, ఆంధ్రప్రదేశ్ లో ఉన్నానా అనే అనుమానం వచ్చింది. మీ ఉత్సాహం, జోష్ చూస్తుంటే.. నా యువగళం పాదయాత్ర రోజులు గుర్తుకువస్తున్నాయి. ఆనాటి పాలకులు నన్ను అడుగడుగునా అడ్డుకున్నారు. నడనివ్వ లేదు, మైక్ లాక్కున్నారు, స్టూల్ లాక్కున్నారు. అయినా మన వాళ్లు తొడగొట్టి, తగ్గేదేలేదు అని ఆనాడు ఎలాగైతే చెప్పారో, అదే విధంగా ఈ రోజు నాకు అంత ఘనస్వాగతం పలికారు. ఇక్కడ చాలామంది నాకు ప్రతిపక్షం రోజుల నుంచి పరిచయం ఉన్నవారు ఉన్నారు. వారిని చూసినప్పుడు ఆ రోజులు గుర్తుకువస్తున్నాయి. మిమ్మల్ని గుండెల్లో పెట్టుకుని కాపాడే బాధ్యత మీ లోకేష్ తీసుకుంటాడు. చంద్రబాబు గారిని 53 రోజులు పాటు అక్రమంగా బంధించినప్పుడు అమెరికాలోని ప్రవాసాంధ్రులు పెద్దఎత్తున బయటకు వచ్చి మాకు అండగా నిలిచారు. డల్లాస్ లో ఏకంగా మూడు కార్యక్రమాలు నిర్వహించారు. మా కుటుంబానికి మీరు కొండంత బలం ఇచ్చారు. ఈ రాజకీయాలు మనకు అవసరమా ఆనాడు బ్రాహ్మణి అడిగారు. అమెరికాలో, హైదరాబాద్ లోని స్టేడియంలో నిర్వహించిన గ్రాటిట్యూడ్ కార్యక్రమానికి సుమారు 45వేల మంది వచ్చి మాకు అండగా నిలబడ్డారు. ధైర్యం ఇచ్చారు. ఈ వేదికపై నిల్చొని మాట్లాడుతున్నానంటే మీరు అండగా నిలవడం వల్లే.

### ఈ మీటింగ్ చూసిన తర్వాత టీమ్ 11కి నిద్ర పట్టదు

ఈ మీటింగ్ చూసిన తర్వాత టీమ్ 11కి నిద్ర పట్టదు. తెలుగువారి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి పరిచయం చేసిన వ్యక్తి ఎన్టీఆర్ గారు. సంక్షేమాన్ని భారతదేశానికి పరిచయం చేసిన వ్యక్తి అన్న ఎన్టీఆర్. గతంలో మనల్ని మదరాసీలు అనేవారు. మదరాసీలు కాదు.. తెలుగువాళ్లం ఉన్నామని దేశానికి చాటిచెప్పిన వ్యక్తి అన్న ఎన్టీఆర్. అభివృద్ధికి బ్రాండ్ అంబాసిడర్ సీబీఎన్ గారు. అభివృద్ధి చేసి ఎన్నికల్లో గెలవవచ్చని నిరూపించిన వ్యక్తి చంద్రబాబు గారు. ఐటీ చదువుకుంటే ఉద్యోగాలు వస్తాయని చంద్రబాబు గారు చెబితే.. కంప్యూటర్లు అన్నం పెడతాయా అని ఆనాటి ప్రతిపక్ష నేతలు ఎగతాళి చేశారు. ఇప్పుడు మిమ్మల్నందరినీ అడుగుతున్నా.. కంప్యూటర్ అన్నం పెడుతోందా అని. హైదరాబాద్ కు పెద్దఎత్తున ఐటీ కంపెనీలు తీసుకువస్తే విమర్శించారు. మీరొక్కసారి హైటెక్ సిటీకి వెళితే.. గుర్తుపట్టలేని పరిస్థితి.

### చంద్రబాబునాయుడు గారు దార్శనిక నాయకుడు

చంద్రబాబు గారు ఐటీని పరిచయం చేసిన తర్వాత ఈ రోజు బెంగళూరుకు హైదరాబాద్ పోటీ ఇస్తోంది. చంద్రబాబు గారి వయసు 75 ఏళ్లు. 20 ఏళ్ల కుర్రాడిలా పరిగెడుతున్నారు. ఆయన స్పీడ్ ను ఇంకా అందుకోలేకపోతున్నా. ఏదో ఒకరోజు ఆయన స్పీడ్ కు దరిదాపుల్లోకి వస్తానని భావిస్తున్నా. గతంలో ఐటీ, ఇప్పుడు క్వాంటం టెక్నాలజీ. ఆయన ముందుచూపు ఉన్న నాయకుడు. తెలుగుజాతికే అది ఒక అదృష్టం. ఏ దేశానికి వెళ్లినా, ఏ కంపెనీకి వెళ్లినా సాదర స్వాగతం పలుకుతున్నారంటే కారణం.. మన నాయకుడు చంద్రబాబునాయుడు గారు. దేశంలో ఏ పార్టీ ప్రకటించని విధంగ కార్యకర్తే మా అధినేత అని ప్రకటించిన పార్టీ తెలుగుదేశం పార్టీ. నాయకులు శాశ్వతం కాదు.. కార్యకర్తలే టీడీపీకి బలం. అధికారంతో సంబంధం లేదు. అన్నగారిని చూసినా, ఆ పసుపు జెండా చూసినా మనకు ఎక్కడలేని ఎమోషన్.

### వై నాట్ 175 అంటే.. ప్రజలే వై నాట్ 11 అని అన్నారు

కార్యకర్తల త్యాగాలను మనం ఒక్కసారి గుర్తుచేసుకోవాలి. మెడపై కత్తిపెట్టినా జై చంద్రబాబు, జై తెలుగుదేశం అని నినదించి ప్రాణాలు కోల్పోయిన తోట చంద్రయ్య నాకు స్ఫూర్తి. రక్తం కారుతున్నా చివరి ఓటు వేసే వరకు బూత్ లో అండగా నిలబడిన మంజుల రెడ్డికే మీ లోకేష్ అండ. స్థానిక సంస్థల ఎన్నికల్లో పుంగనూరులో మీసాలు మెలేసి, తొడగొట్టిన అంజిరెడ్డి తాత నాకు స్ఫూర్తి. జై తెలుగుదేశం అని అన్నందుకు విజయవాడలో గాంధీ గారు కంటిచూపు పోగొట్టుకున్నారు. 2019 నుంచి 2024 వరకు ఎంతటి విధ్వంస పాలన జరిగిందో మీకు తెలుసు. ఇంటి నుంచి బయటకు అడుగు పెట్టలేని పరిస్థితి. టీడీపీ నాయకులను ఇబ్బందులకు గురిచేశారు. వై నాట్ 175 అన్నారు.. ప్రజలే వై నాట్ 11 అని అన్నారు. చంద్రబాబు గారు, పవనన్న ఫోటోలు పెట్టి బాక్సింగ్ చేశారు. ప్రజలే వారితో ఫుట్ బాల్ ఆడుకున్నారు. ఏకంగా సిద్ధం సిద్ధం అని బయలుదేరారు. ప్రజలు ఏకంగా ఆ పార్టీని భూస్థాపితం చేశారు.

### ప్రవాసాంధ్రుల మద్దతుతో కూటమి సూపర్ హిట్

అందరూ మిమ్మల్ని ఎన్ఆర్ఐలు అని అంటారు. కానీ మీరు ఎంఆర్ఐలు. మోస్ట్ రిలయబుల్ ఇండియన్స్. మీరు అమెరికాకు వచ్చి దశాబ్దాలు గడిచినా మీ మనసు ఎప్పుడూ ఆంధ్ర రాష్ట్రం వైపు, మీ ఊరివైపు ఉంటుంది. ఊరి ప్రజలకు అండగా నిలవాలని ఎప్పుడూ ఆలోచిస్తారు. చంద్రబాబు గారిని అక్రమంగా అరెస్ట్ చేసినప్పుడు పెద్దఎత్తున బయటకు వచ్చి మాకు అండగా నిలిచారు.

సొంత రాష్ట్రంపై ప్రేమ ఉంది కాబట్టే.. ఎన్నికలకు ఆరు నెలలు, ఏడాది ముందు వచ్చి మీరు ఏ పదవీ, డబ్బు ఆశించకుండా మాకు అండగా నిలిచారు. అందుకే ఎప్పుడూ లేనివిధంగా 94శాతం సీట్లు కూటమి కైవసం చేసుకుంది. 175 సీట్లకు గాను 164 సీట్లు గెలిచి రికార్డ్ లు బద్దలు కొట్టాం. రాబోయే రోజుల్లో రికార్డ్ లు కూడా తిరిగి రాస్తాం. 8 ఉమ్మడి జిల్లాల్లో కూటమి క్లీన్ స్వీప్ చేసింది. ఎవరూ ఊహించని విధంగా మీరు మమ్మల్ని గెలిపించారు. అందుకే కూటమి సూపర్ హిట్ అయ్యింది.. వైసీపీ 11 ఆలౌట్ అయింది.

### స్పీడ్ కు ఆంధ్రప్రదేశ్ బ్రాండ్ అంబాసిడర్ గా మారింది

దేశంలో అనేక రాష్ట్రాల్లో డబుల్ ఇంజన్ సర్కార్ లు ఉన్నాయి. ఒక్క ఏపీలోనే డబుల్ ఇంజన్ బుల్లెట్ ట్రైన్ సర్కార్ ఉంది. కేంద్రంలో ప్రధాని మోదీ గారి నాయకత్వం, ఏపీలో చంద్రబాబు గారి నాయకత్వం, మరో వైపు నాకు అన్నసమానమైన పవనన్న నాయకత్వంతో మనం ముందుకు వెళ్తున్నాం.

ఈ రోజు స్పీడ్ కు ఆంధ్రప్రదేశ్ బ్రాండ్ అంబాసిడర్ గా మారింది. 2019 నుంచి 2024 వరకు మేం ఏపీ నుంచి వచ్చాం అని చెప్పుకునేందుకు సిగ్గుపడే వాళ్లం. ఈ రోజు అన్ని రంగాల్లో ఏపీ స్పీడ్ గా ముందుకు వెళ్తోంది. ఒకే రాష్ట్రం-ఒకే రాజధాని, అభివృద్ధి వికేంద్రీకరణ మా నినాదం. అనంతపురం జిల్లాను ఆటోమోటివ్ హబ్ గా చేశాం, కర్నూలులో పెద్దఎత్తున రెన్యూవబుల్ ఎనర్జీని ప్రోత్సహిస్తున్నాం, అనేక సిమెంట్ ఫ్యాక్టరీలు తీసుకువస్తున్నాం. చిత్తూరు, కడపకు ఎలక్ట్రానిక్స్ మాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్స్, నెల్లూరు జిల్లాకు





డైవర్సిఫైడ్ మాన్యుఫ్యాక్చరింగ్, సోలార్ సెల్ మాన్యుఫ్యాక్చరింగ్ కంపెనీలు తీసుకువచ్చాం. ప్రకాశంను సీబీజీ హబ్ గా తయారుచేస్తున్నాం. కృష్ణా, గుంటూరులో రాజధానితో పాటు క్వాంటమ్ కంప్యూటర్ తీసుకువస్తున్నాం. ఉభయ గోదావరి జిల్లాల్లో ఆక్వాను పెద్దఎత్తున ప్రోత్సహిస్తున్నాం. రిఫైనరీలు, అనేక మాన్యుఫ్యాక్చరింగ్ కంపెనీలు తీసుకువస్తున్నాం. ఉత్తరాంధ్రకు వచ్చేసరికి ఐటీ, ఫార్మా, మెడికల్ డివైజెస్ మాన్యుఫ్యాక్చరింగ్ తో పాటు ఆర్సెల్లర్ మిత్తల్ స్టీల్ ప్లాంట్ ను కూటమి ప్రభుత్వం తీసుకువస్తోంది. 20 లక్షల ఉద్యోగాలు కల్పించాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యం. యువగళం పాదయాత్ర చేస్తున్నప్పుడు గంగాధర నెల్లూరులో రోడ్డు పక్కన బజ్జీలు విక్రయించే మోహన అనే మహిళను కలిశాను. ప్రభుత్వం నుంచి ఏం ఆశిస్తున్నారని అడిగినప్పుడు.. తన ఇద్దరు పిల్లలకు ఉద్యోగాలు కల్పిస్తే చాలని ఆమె చెప్పారు. కూటమి ప్రభుత్వం ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు కల్పించాలని ఆ రోజే నిర్ణయించుకున్నా. మేం తిరగని దేశాలు లేవు. గత 17 నెలల్లో రూ.20 లక్షల కోట్ల పెట్టుబడులు, తద్వారా 16 లక్షల మందిగి ఉద్యోగాలు కల్పించేలా ఒప్పందాలు కుదుర్చుకున్నాం. అవన్నీ వచ్చే మూడు నెలల్లో గ్రౌండ్ చేసే బాధ్యత కూటమి ప్రభుత్వం తీసుకుంటుంది.

### విడాకులు ఉండవు, మిస్ ఫైర్ లు ఉండవు, క్రాస్ ఫైర్ లు ఉండవు

ప్రభుత్వ కొనసాగింపు చాలా అవసరం. గుజరాత్, ఒడిశాలో ఒకే ప్రభుత్వం ఉండటం వల్ల అభివృద్ధి జరిగింది. రాష్ట్రంలో ఐదు కాదు.. పది కాదు.. పదిహేనేళ్లు కూటమి ప్రభుత్వం అధికారంలో ఉండటం ఖాయం.. కలిసికట్టుగా పనిచేస్తామని పవనన్న పదేపదే చెబుతున్నారు. ఆంధ్రులందరూ గర్వపడే విధంగా ముందుకు వెళ్తాం. విడాకులు ఉండవు, మిస్ ఫైర్ లు ఉండవు, క్రాస్ ఫైర్ లు ఉండవు. ఎన్డీయే కూటమి రాబోయే పదేళ్లు రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్తుంది. కలలకు రెక్కలు పేరుతో వచ్చే ఏడాది నుంచి విదేశాల్లో చదువుకునే వారికి అండగా నిలవాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది. మన సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకుంటూ ఏపీ ఎన్ఆర్టీ మీకు అండగా నిలుబడుతోంది. విదేశాల్లో ఉన్న తెలుగువారికి ఏ కష్టం వచ్చినా ఏపీ ఎన్ఆర్టీ మీకు అండగా ఉంటుంది.

### జాబ్ క్రియేటర్స్ గా తయారు కావాలి

ఇక్కడ ఉన్న అందరూ క్లిష్ట పరిస్థితుల్లో ఉన్నారు. చదువుకుని మంచి ఉద్యోగాల కోసం ఇంత దూరం వచ్చాం. ఒక్కో కుటుంబానికి దేవుడు ఒక్కో పరీక్ష పెడతాడు. 2019లో నేను మంగళగిరిలో పోటీచేసి ఓడిపోయాను. కానీ అధైర్యపడలేదు. కసితో పనిచేసి 91వేల మెజార్టీతో విజయం సాధించాను. చిన్న ఎదురుదెబ్బ తగిలిందని బాధపడటం, ఆత్మహత్యలకు పాల్పడటం సరైన మార్గం కాదు. మన తల్లిదండ్రులు ఎంతో కష్టపడ్డారు. అద్భుతంగా పెంచారు. వారి గురించి కూడా ఆలోచించాలి. అందుకే అండగా నిలబడతాం. కేవలం జాబ్ సీకర్స్ గా మాత్రమే కాకుండా జాబ్ క్రియేటర్స్ గా మనం తయారు కావాల్సిన అవసరం ఉంది. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ కూడా మీకు అండగా నిలబడుతుంది. అమెరికాలో మనకు ఇంత గౌరవం దక్కుతుందంటే.. దానికి కారణం మనకంటే ముందు వచ్చిన వారు. 1960 నుంచి పెద్దఎత్తున తెలుగువారు అమెరికాకు వచ్చారు. అద్భుతంగా రాణించారు. మన గౌరవాన్ని పెంచారు. ఇప్పుడు ఆ బాధ్యత మన భుజస్కంధాలపై ఉంది. ఆ గౌరవాన్ని మరింత ముందుకు తీసుకెళ్లాలని కోరుతున్నా. అందరం కలిసికట్టుగా పనిచేయాలి. ఒకరికొకరు అండగా నిలవాలి. అప్పుడే మనం అనుకున్నది సాధించగలుగుతాం.

### చట్టాన్ని ఉల్లంఘించిన వారిని వదిలిపెట్టేది లేదు

రెడ్ బుక్ తన పని తాను చేసుకుపోతుంది. చట్టాన్ని ఉల్లంఘించిన ఎవరినీ వదిలిపెట్టేది లేదు. మేం ఎలాంటి కక్షసాధింపులకు పాల్పడటం లేదు.

నా తల్లిని అవమానించిన వారిని వదిలిపెట్టను. మీ తల్లిని అవమానించినా వదిలిపెట్టను. నా తల్లి బాధ, ఆవేదనను చూసిన వాడిని. మా అమ్మ ఏనాడూ రాజకీయాల్లోకి రాలేదు. వారి నాన్న గారు ముఖ్యమంత్రి, భర్త ముఖ్యమంత్రి. కానీ ఒక్క పోస్టింగ్ కానీ, కాంట్రాక్ట్ లో కానీ ఏనాడూ ఇన్ వాల్వ్ కాలేదు. అలాంటి తల్లిని శాసనసభ సాక్షిగా అవమానిస్తే వదిలిపెట్టే ప్రసక్తే ఉండదు. మీకు ఎలాంటి డౌట్ వద్దు. వారు అవమానించారని మనం అవమానించకూడదు. స్త్రీలను గౌరవించాలని మంత్రి నారా లోకేష్ అన్నారు.

ఈ కార్యక్రమంలో ఏపీ ప్రభుత్వ ప్రవాసాంధ్ర వ్యవహారాల సలహాదారు, ఏపీ ఎన్ఆర్టీ సొసైటీ అధ్యక్షులు వేమూరు రవికుమార్, ఎన్ఆర్ఐ టీడీపీ యూఎస్ఏ కోఆర్డినేటర్ కోమటి జయరాం, టెక్సాస్ లోని గార్లాండ్ నగర మేయర్ డైలాన్ హెడ్రిక్, డల్లాస్ టీడీపీ నాయకులతో పాటు పెద్దఎత్తున ప్రవాసాంధ్రులు పాల్గొన్నారు.

# లోకేష్ ఓ రాష్ట్ర మంత్రి

మొదటిపేజీ తరువాయి

ఎఫ్ డీ టీ ఎల్ రెగ్యులేషన్స్ పెట్టినప్పుడు.. పైలెట్ల విశ్రాంతి సమయాన్ని 36 నుంచి 48 గంటలు చేశారు. అంటే గతంలో 4 వేల మంది పైలట్లు ఉంటే...ఈ నిబంధనల ప్రకారం అదనంగా మరో 8 వందల మంది కావాలి. అదనంగా 8వందల మంది పైలట్లు ఉంటే.. రెగ్యులర్ ఆపరేషన్స్ జరుగుతాయి. వారు అందు బాటులో లేకపోతే... ఉన్నటువంటి ఫ్లైట్ ఆపరేషన్స్ నే 25 శాతం తగ్గించుకోవాలి. అంటే 2వేల ఫ్లైట్లు రోజుకు నిర్వహించుకుంటే.. అందులో 500 సర్వీసులు రద్దు చేసుకోవాలి. అప్పుడే ఆపరేషన్స్ సక్రమంగా నిర్వహించుకోగలుగుతారు. పైలట్లు సంఖ్య తగినం తగా లేదని తెలిసినా.. ఇవ్వాల్సిన రూట్ పర్మిషన్స్ ముందే ఇచ్చే సి.. ఇవాళ మేం వార్ రూమ్ పెట్టి మానిటరింగ్ చేస్తున్నామని చెప్ప డం వలన ఉపయోగం లేదు. దేశ వ్యాప్తంగా ప్రజలు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు. ఒక్క విశాఖలోనే 12 విమానసర్వీసులు రద్దయ్యాయి. ఇవాల విశాఖ నుంచి హైదరాబాద్ వెళ్లాలంటే... రూ. 26 నుంచి రూ.30వేలకు టిక్కెట్లు అమ్ముతుంటే.. విశాఖ నుంచి ఢిల్లీకి ఒకవైపు జర్నీకే రూ.50వేలు ఛార్జ్ చేస్తున్నారు. ఫ్లైట్ కాస్ట్ రెగ్యులేషన్ లేదు. కేంద్రమంత్రి ఏం చేస్తున్నారో అర్థం కావడం లేదు.ఢిల్లీ నుంచి శ్రీకాకుళం వెళ్లేటప్పుడు.. మా ప్రభు త్వం నిర్మించిన భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయానికి వెళ్లి, నెత్తిన ఓ హెల్మెట్ పెట్టుకుని నాలుగు రీల్స్ చేసుకుని వెళ్లడం మినహా.. ఇంతకుమించి పౌరవిమానయానశాఖ మంత్రి సాధిం చిం దేమీ లేదు. జూన్ లో విమాన ప్రమాదం, ఇప్పుడు లక్షలాది ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నా... పట్టింపులేదు. ఎప్పటి నుంచో ఎయిర్ పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్మా ణం జరుగుతున్న విజయవాడ విమానాశ్రయాన్ని మాత్రం ఒక్కసా రి కూడా పరిశీలించరు, తనిఖీ కూడా చేయరు. ఆ ఎయిర్ పోర్టు పనులు నత్తనడకన నడుస్తున్నాయి. అవి పూర్తిచేయడం లేదు. రాజధాని అమరావతి.. దానికి సంబంధించిన విజయవాడ ఎయిర్ పోర్టు పనుల మీద పరిశీలన ఉండదు. బోగాపురం ఎయిర్ పోర్టు కర్త, కర్మ, క్రియ వైయస్.జగనే, దాదాపు 2700 ఎకరాల భూమి సేకరించాం. 4-5 గ్రామాలకు పునరావాసంలో భాగంగా రూ.500 కోట్లతో నిర్మాణాలు చేపట్టాం, పరిహారం కూడా ఇచ్చాం. జీఎమ్మార్ సంస్థకు ఎయిర్ పోర్ట్ నిర్మాణానికి కావాల్సిన అన్ని అనుమతులు తెచ్చిపెట్టాం. ఎయిర్ పోర్ట్ కు అవసరమైన భూమిని అప్పగించాం. డిసెంబరు 3,2023లో శంకుస్థాపన చేసేటప్పటికే అన్ని అనుమతులు తెచ్చాం. రెండున్న, మూడు సంవత్సరాల్లో పూర్తి చేస్తామని చెప్పాం. 2024 జూన్ 4 న మా ప్రభుత్వం దిగిపోయేనాటికి 35 శాతం పనులు పూర్తి చేశాం. అది కొనసాగుతుంది. మీరు చూసినా, చూడకపోయినా పనులు ఆగవు. అది మా కమిట్‌మెంట్. కేంద్ర మంత్రిగా ఉన్న వ్యక్తికి దాదాపు ముఖ్యమం త్రితో సమానమైన ప్రోటోకాల్ ఉంటుంది. కానీ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న చాలా కార్యక్రమాల్లో ముఖ్యమంత్రి, ఆయన కుమారుడు లోకేష్ మాత్రమే ఉంటారు. కేంద్రమంత్రి కింద కూర్చొంటాడు. అంటే ఈయనే కావాలని కూర్చుంటు న్నాడా? లేదంటే మీ విలువ ఇదేనని ఆయన్ను కూర్చొబెడుతున్నారా? అర్థం కావడం లేదు? చంద్రబాబును, లోకేష్ ని జాకీలు పెట్టి లేపే కార్యక్రమం చేస్తున్నారు. అదేమీ టీవీ5 సాంబశివరావు షో కాదు కదా? దేశంలోని ప్రముఖ నేషనల్ మీడియా ఛానెల్స్ లో మీరు లోకేష్ ని జాకీలెత్తి లేపే కార్యక్రమం చేస్తే.. దేశవ్యాప్తంగా ఏ రకంగా గౌరవిస్తున్నారో చూస్తే అర్థం అవుతుంది. ఎక్స్, ఫేస్ బుక్, ట్విట్టర్ లో మన బాగోతం బయటపడుతుంది.ఎఫ్ డీ టీ ఎల్ నిబంధన చాలా ముఖ్యమైనది. కోర్టు ఆదేశాలను ఆధారంగా చేసుకుని ఈ నిబంధన తీసుకొచ్చారు. శీతాకాలంలో మంచు ఎక్కువగా ఉండడం వల్ల ఉత్తరాదిలోనూ ఇతర ప్రాంతాల్లోనూ విమానాలు ఆలస్యం కావడం సహజం. ఈ నిబంధనలు తీసుకొచ్చినప్పుడు సిబ్బందిని పెంచుకోవడమూ, రూట్స్ తగ్గించుకోవడమూ చేయాలి. అలా కాకుండా కేంద్ర మంత్రి ఈ నిబంధనను ఉపసంహరించుకుంటున్నామని చెప్పారు. దేశంలో లక్షలాది మంది ప్రయాణం చేస్తున్న వారి భద్రతను ఫణంగా పెట్టి మీరిచ్చిన నిబంధనలనే పక్కనబెడతారా? 2010లో దుబాయ్ నుంచి మంగుళూరు వచ్చిన ఫ్లైట్ కూలిన ఘటనలో 150 మంది చనిపోయారు. దానికి కేవలం ఫైలెట్ కు తగిన విశ్రాంతి లేకపోవడమే కారణం. ఆయనకు తగిన విశ్రాంతి లేకపోవడం వల్లే ఆ దుర్ఘటన జరిగింది. అలాంటిది మీరిచ్చిన ఆదేశాలను మీరే వెనక్కి తీసుకుంటారా? ఇండిగోతో మీకున్న లాలాచీ ఏమిటి? ఇవన్నీ ప్రైవేటు వ్యక్తుల చేతుల్లో కొన్ని వ్యవస్థలు ఉండడం వల్ల వస్తున్న ఇబ్బందులు. దేశంలో అన్ని విమానయాన సంస్థలు ప్రైవేటు వ్యక్తుల చేతుల్లో ఉన్నప్పుడు... ప్రభుత్వ ఆధీనంలో ఒక్కటీ లేదు. పౌరవిమానయానశాఖ, డీజీసీఏ తప్ప ఎయిర్ లైన్స్ ఏవీ ప్రభుత్వ ఆధీనంలో లేవు. దాని వలన నియంత్రణ లేకుండా పోయింది. చెన్నై నుంచి ఢిల్లీ వెళ్లాలంటే రూ.70వేలు, బెంగులూరు నుంచి ముంబాయికి రూ.40వేలు, హైదరాబాద్ నుంచి ఢిల్లీ ర.60వేలు టిక్కెట్ ధరలు ఉంటే.. నియంత్రణ ఎక్కడ ఉన్నట్టు? పౌరవిమానయాన మంత్రిత్వశాఖ ఏం చేస్తున్నట్టు? ప్రయాణికుల పరిస్థితి ఏంటి? విమానయానం పేదవాడికి చేరువ చేయాలన్న ఆలోచన ప్రభుత్వాలకి ఉండాలే తప్ప... ఈ రకమైన పరిస్థితులు తీసుకొచ్చి ఒక సంస్థకు కొమ్ముకాస్తే దేశంలో ఇలాంటి పరిస్థితులే ఏర్పడతాయి. ఎయిర్ పోర్టులో తన కుమార్తెకు ఒక సానిటరీ న్యాప్ కిన్ కూడా ఇప్పించుకోలేని స్థితిలో ఓ తండ్రి ఉన్నాడంటే.. పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. గత నాలుగైదు రోజులుగా జరుగుతున్న పరిణామాల వల్ల, టీడీపీ ప్రచార పిచ్చి వల్ల తెలుగువారి పరువు దేశవ్యాప్తంగా, ప్రపంచవ్యాప్తంగా దేశం పరువు తీసేసిన ఘతన టీడీపీకి, కేంద్రమంత్రికే దక్కుతుంది. సిగ్గులేకుండా టీడీపీ నాయకులు మాట్లాడుతున్నారు. మంచి, చెడు దేనికైనా లోకేష్ పేరు చెప్పడం టీడీపీ నేతలకు అలవాటుగా మారింది. ఇకనైనా ప్రయాణికులు ఇబ్బందిపడకుండా చూడ్డంతో పాటు .. దేశంలో తెలుగువారి పరువు పోకుండా వ్యవహరించాలని మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ సూచించారు.

# ఒంటిమిట్ట–సిద్ధవటం కడపలోనే ఉండాలి

-ప్రతిపాదనలకు టిడిపి సవాలు

– బుధవారం భారీ ర్యాలీలు, పూజలు, మానవహారం

ప్రజాభూమి ఒంటిమిట్ట:

సిద్ధవటం, ఒంటిమిట్ట మండలాలను అన్నమయ్య జిల్లాలో కలిపే ప్రతిపాదనలకు వ్యతిరేకంగా తెలుగుదేశం పార్టీ ఆందోళనకు రంగం సిద్ధం చేసింది. "మండలాలను కడప జిల్లాలోనే కొనసాగించాలి... లేకపోతే రాజంపేటను అన్నమయ్య జిల్లా కేంద్రంగా ప్రకటించాలి" అనే ప్రధాన డిమాండ్‌తో బుధవారం ఒంటిమిట్టలో జేపీసీ ఆధ్వర్యంలో భారీ కార్యాచరణ చేపట్టనున్నారు ఉదయం ఒంటిమిట్టలో భారీ ర్యాలీ ప్రధాన రహదారుల గుండా సాగనుంది. అనంతరం రామాలయంలో ప్రత్యేక పూజలు, టెంకాయ కొట్టు, హారతి కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఆపై తహసీల్దార్, ఎంఆర్డీఓ కార్యాలయాలకు వినతిపత్రాలు అందజేయనున్నారు తరువాత ఒంటిమిట్ట ప్రధాన సర్కిల్‌లో మానవహారం ఏర్పాటు చేయబడుతుంది. విద్యార్థులు, మహిళలు, యువత, రైతులు పెద్దఎత్తున పాల్గొననున్న ఈ కార్యక్రమం ప్రజా ఐక్యతకు సంకేతంగా నిలుస్తుందని నిర్వాహకులు తెలిపారు. అదే ప్రాంగణంలో వంటావార్పు చేసి రెండు గంటల పాటు సామూహిక భోజనాన్ని నిర్వహించనున్నారు. కార్యక్రమాల అనంతరం మధ్యాహ్నం ఐదు వాహ నాల కాన్వాయ్‌గా జిల్లా కలెక్టర్‌ను కలిసి, ఒంటిమిట్ట–సిద్ధవటం మండలాలను కడప జిల్లాలోనే కొనసాగించాలని అధికారిక వినతిపత్రం సమర్పించను న్నారు.ఇదే నేప థ్యంలో ఆదివారం సాయంత్రం హరిత హోటల్‌లో జరిగిన టిడిపి సమీక్షా సమావేశంలో బుధవారం జరిగే కార్యక్రమాలకు పార్టీ సంపూర్ణ మద్దతు ఇవ్వాలని తీర్మానించారు. మండలాల భవిష్యత్తు ప్రజల ఆశయాలకు





అనుగుణంగా ఉండాలని, ప్రభుత్వం ప్రజాభిప్రాయాన్ని గౌరవించాలని నేతలు స్పష్టం చేశారు.

ప్రజాభూమి

వైఎస్సార్ కడప, శ్రీఅన్నమయ్య

సోమవారం, డిసెంబరు 08, 2025



## కార్యకర్తలకు ఎల్లవేళలా అండగా ఉంటాం

### - టిడిపి నియోజకవర్గ ఇంఛార్జీ బిటెక్ రవి

ప్రజాభూమి, చక్రాయపేట





తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు, నాయకులకు ఎల్లవేళలా అండగా ఉంటామని ఆ పార్టీ పులివెం దుల నియోజక వర్గం ఇంచార్జీ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి (బిటెక్ రవి) అన్నారు. ఆదివారం చక్రాయపేట మండలంలో టిడిపి కార్యకర్త రెడ్డయ్య ఇటీవల మరణించారు. ఈ విషయం తెలుసుకున్న నియోజకవర్గ ఇంఛార్జీ బిటెక్ రవి, మృతుని కుటుంబాన్ని పరామర్శించి ధైర్యాన్ని కల్పించారు. అలాగే కొండవాండ్లపల్లి గ్రామానికి చెందిన పట్టెం అశోక్ ఇటీవల రోడ్డు ప్రమాదం లో గాయపడ్డారు. అశోక్ ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీసి, త్వరగా కోలుకోవాలని, ప్రజా సేవల్లో పాల్గొన్నాలని బిటెక్ రవి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ఒంటిమిట్ట కోసం ఉద్యమం ఉధృతి.. జేపీసీ నేతృత్వంలో రిలే నిరాహార దీక్షలు రెండో రోజు కొనసాగింపు

ప్రజాభూమి ఒంటిమిట్ట:

ఒంటిమిట్ట, సిద్ధవటం మండలం ను కడప జిల్లాలోనే కొనసాగించాలని, రాయచోటిని జిల్లా కేంద్రంగా ప్రకటించే ప్రతిపాదనను వెంటనే ఉపసంహరించాలని డిమాండ్ చేస్తూ జేపీసీ ఆధ్వర్యంలో ప్రారంభమైన రిలే నిరాహార దీక్షలు రెండో రోజుకు చేరుకున్నాయి. ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలపై ప్రజల్లో అసంతృప్తి పెరుగుతుండటంతో ఉద్యమం వేగం పెంచుకుంది. మండలంలోని పలువురు గ్రామాల నుంచి ప్రజలు పెద్దఎత్తున తరలివచ్చి దీక్షకారులకు సంఘీభావం తెలిపారు రెండో రోజు దీక్షలో కట్టా యానాదయ్య, చల్లా రోశయ్య, కట్టా చలపతి, నంద్యాల వెంకటేష్, అవసాని రమణయ్య, చినబాబు తదితరులు పాల్గొని నిరసన వ్యక్తం చేశారు. ఉదయం నుంచే దీక్షా ప్రాంగణంలో మౌనంగా క్రమశిక్షణతో కూర్చుని తమ అభ్యంతరం తెలిపారు. వారిని ప్రోత్సహిస్తూ స్థానికులు, యువత పెద్ద సంఖ్యలో హాజరయ్యారు దీక్షా శిబిరాన్ని అడ్వకేట్ రామదాసు, కొత్తపల్లి బొబ్బిలి రాయుడు, గెడ్డం నాగేశ్వర్ రెడ్డి, సిద్ధవటం మండలం నుంచి పుత్త రామచంద్రయ్య, చంద్రలు సందర్శించి పాల్గొన్న వారిని అభినందించారు. ఒంటిమిట్టకు కడప జిల్లాతో ఉన్న చారిత్రక, సాంస్కృతిక, పరిపాలన అనుబంధాన్ని విస్మరించడం ప్రజావ్యతిరేకమని వారు హెచ్చరించారు. ప్రజల న్యాయమైన డిమాండ్‌ను ప్రభుత్వం గౌరవించాల్సిందేనని స్పష్టం చేశారు దీక్షా ప్రాంగణం అంతా «ఒంటిమిట్ట కడప జిల్లాకే కావాలి», «వద్దురా... రాయచోటి వద్దురా...», «ప్రజల మాటే తీర్పు» వంటి నినాదాలతో మార్మోగింది. ఈ ఉద్యమం వ్యక్తిగత స్థాయిని దాటి ప్రజా ఉద్యమంగా మారిందని ప్రాంతీయంగా చర్చ నడుస్తోంది ప్రభుత్వం నుంచి స్పష్టమైన ప్రకటన వచ్చే వరకు దీక్షలు కొనసాగుతాయని జేపీసీ నాయకులు ప్రకటించారు. అవసరమైతే రాస్తారోకోలు, బంద్‌లు, మహాధర్నాలు వంటి తదుపరి దశల పోరాటాలకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఒంటిమిట్ట–సిద్ధవటం మండలాలు కడప జిల్లాలోనే కొనసాగాలన్నదే తమ లక్ష్యమని, లేకపోతే రాజంపేటను జిల్లా కేంద్రంగా ప్రకటించాలని స్పష్టం చేశారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను లబ్ధిదారులకు అందజేత

– ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం – టిడిపి మండల కన్వీనర్ రామముని రెడ్డి

ప్రజాభూమి, వేంపల్లె



పేద ప్రజల వైద్య మరియు అత్యవసర అవసరాలను దృష్టిలో ఉంచుకుని, ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన ఆర్థిక సహాయాన్ని శనివారం స్థానిక పట్టణంలోని టిడిపి కార్యాలయంలో లబ్ధిదారులకు రూ.10,33,000 (పది లక్షల ముప్పై మూడు వేల రూపాయలు) సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను టిడిపి మండల కన్వీనర్ రామముని రెడ్డి లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా కన్వీనర్ రామముని రెడ్డి మాట్లాడుతూ కూటమి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు అర్హులైన ప్రతి ఒక్కరికీ సకాలంలో ఆర్థిక సహాయం అందజేయడం జరుగుతోందని తెలిపారు. ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ప్రభుత్వ పరంగా పేద ప్రజలకు అండగా ఉండటంలో ముఖ్యమంత్రి సహాయ నిధి కీలక పాత్ర పోషిస్తోందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ మహమ్మద్ షబ్బీర్, టిడిపి పట్టణ అధ్యక్షులు వేమ కుమార్, మండల ఉపాధ్యక్షుడు పసుపులేటి వీరభద్ర, క్లస్టర్ ఇంచార్జి మహమ్మద్, టిఎన్ఎస్ఎఫ్ మండల అధ్యక్షుడు యాసిన్, మండల ప్రధాకార్యదర్శి బాలకృష్ణ రెడ్డి, రమేష్, జబిబుల్ల, ఫయాజ్, మాబు షరీఫ్, భాస్కర్, అంజి తదితరులు పాల్గొన్నారు.

## అనాధ వృద్ధాశ్రమానికీ బియ్యం పంపిణీ

### జనసేన పార్టీ నేత దాసరి రవిశంకర్

ప్రజాభూమి, వేంపల్లె



స్థానిక మధర్ థెరిస్సా ఛారిటబుల్ ట్రస్ట్ అనాధ వృద్ధాశ్రమానికీ బియ్యం పంపిణీ చేసినట్లు జనసేన పార్టీ నేత డా.దాసరి రవిశంకర్ అన్నారు. ఆదివారం ఆశ్రమ నిర్వాహకుడు అల్ఫాన్స్ రెడ్డికీ 150 కేజీల బియ్యం బస్తాలు అందజేశారు.

ఈ సందర్భంగా రవిశంకర్ మాట్లాడుతూ శబరిమల అయ్యప్ప స్వామి దర్శనానికి వెళ్తున్న సందర్భంగా అనాధవృద్ధులకు బియ్యం పంపిణీ చేశామన్నారు. అలాగే సమాజంలోని నిరాశ్రయులు, అనాధల పట్ల ప్రేమ, ఆప్యాయత చూపడం అవసరమన్నారు.

వీరి పట్ల ప్రతి ఒక్కరూ శ్రద్ధ చూపాలని పిలుపునిచ్చారు. మానవ సేవే మాధవ సేవగా భావించినప్పుడే సమాజాభివృద్ధికి తోడ్పాటు అందించినట్లు అవుతుందన్నారు.



## గవి మల్లేశ్వర స్వామికీ ఆరుద్ర నక్షత్ర పూజలు

### - భక్తులకు తీర్థ ప్రసాదాలు

ప్రజాభూమి, వేంపల్లె :స్థానిక పాపాగ్ని నది ఒడ్డున వెలసిన శ్రీ దుర్గా గవిమల్లేశ్వర స్వామికి ఆరుద్ర నక్షత్రం పూజలు నిర్వహించారు. ఆదివారం అర్చకుడు దుర్భాక ప్రసాద్ శర్మ నేతృత్వంలో అభిషేకం తదితర విశేష పూజలు నిర్వహించినట్లు ఆలయ ఛైర్మన్ రాఘువేంద్ర ప్రసాద్ వెల్లడించారు. స్వామి వారిని ప్రత్యేక అలంకరణ చేసి భక్తులకు దర్శన భాగ్యం కల్పించామన్నారు. అనంతరం తీర్థ ప్రసాదాలను అందజేశామన్నారు.

## భక్తిశ్రద్ధలతో శ్రీ బాలా త్రిపుర సుందరి దేవి సమేత శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో ఏకాదశ రుద్రాభిషేకాలు

ప్రజాభూమి పోరుమామిళ్ల :



కడప జిల్లా పోరుమామిళ్ల మండలం బ్రాహ్మణ వీధిలో అతిపురాతనముగా వెలసిన శ్రీ బాలా త్రిపుర సుందరి దేవి సమేత శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానం ట్రస్ట్ నందు మార్గశిర మాసం ఆ పరమేశ్వరుడు జన్మ నక్షత్రమైన ఆరుద్ర నక్షత్రం కావున తెల్లవారుజామున సుప్రభాత సేవతో మొదలై పంచామృతాలతో విశేషంగా మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకాలు నిర్వహించారు ఆలయ అర్చకులు, ప్రధాన కార్యదర్శి మధుశర్మ మాట్లాడుతూ ఆదివారం ఎంతో శుభదినం ఆదిదేవుడైన ఆ పరమేశ్వరుడు ఆరుద్ర జన్మ నక్షత్రం కావున ఈరోజు భక్తులు భక్తిశ్రద్ధలతో స్వామి వారికి అభిషేకాలు నిర్వహిస్తే సిరిసంపదలు కలుగుతాయిని వేద ప్రమాణికం ఈ అభిషేకం చేయడం వలన 12 రాశుల వారికి ఏలి నాటి శని, కటక శని, అర్ధాష్టమ శని, నరదిష్టి తొలగిపోయి సుఖః సంతో షాలతో పాడి పరిశ్రమలతో ఆయురారోగ్యాలతో సకల ఐశ్వర్యాలతో వర్ధిల్లుతారు కనుక ఈరోజు స్వామివారికి విశేషంగా పంచామృతాలతో అభిషేకం నిర్వహించడం జరిగినది అనేకమంది భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు దేవస్థానం కమిటీ వారు భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలకుండా తగిన ఏర్పాట్లు చేయడ ఓం నమః శివాయ అనే పంచాక్షరి నామ స్మరణతో అభిషేకం తిలకించి తన మనసులోని కోరికలు నెరవేరాలని భక్తులు అభిషేకంలో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త కత్తెర గండ్ల సత్యనారాయణ రెడ్డి చిల్లేకాంపల్లి నాగేశ్వరరెడ్డి, ద్వారకచర్ల విజయభాస్కర్ రెడ్డి, గొంగల్ రెడ్డి రామిరెడ్డి, ఆలమూరు మురళి, కె. శ్రీను,తులసి సుబ్బయ్య శ్రేష్టి, మధు శ్రీకాంత్, చిన్ని సునీల్ శ్రేష్టి, మేకల గంగాధర్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వం సబ్సిడీతో ఇచ్చే ఏరియా రైతులకు పంపిణీ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ సుప్రజ

ప్రజాభూమి పోరుమామిళ్ల :



కేంద్ర ప్రభుత్వం సబ్సిడీతో ఇచ్చే యూరియా రైతులకు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న బద్వేల్ మార్కెట్ యార్డు చైర్మన్ సుప్రజ, నాగేంద్ర కేంద్ర ప్రభుత్వం రైతుల కోసం 2500 విలువ చేసే యూరియా వస్తాను సబ్సిడీ ధరతో 250కే ఇస్తున్న కేంద్ర ప్రభుత్వానికి ఏఎంసీ చైర్మన్ సుప్రజా, నాగేంద్ర ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రంగసముద్రం పంచాయతీ రైతులు బద్వేల్ అసెంబ్లీ కో కన్వీనర్ పల్లంశెట్టి పందరి. మండల కార్యదర్శి మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ టి యు ఏపీ 79 వ రాష్ట్ర కౌన్సిల్ మహాసభలను జయప్రదం చేయండి

ప్రజాభూమి పోరుమామిళ్ల :




పోరాటాలకు పుట్టినిల్లు అయిన ఎస్ టి యు రాష్ట్ర మహాసభలు డిసెంబర్ 13 మరియు 14వ తేదీన కడప నగరంలోని జిల్లా పరిషత్ సమావేశమందిరం నందు ఘనంగా నిర్వహించనున్న నేపథ్యంలో వేలాదిమంది ఉపాధ్యాయులతో ర్యాలీ మరియు విద్యా సదస్సు రాష్ట్ర కౌన్సిల్ సమావేశాలు నిర్వహిస్తున్నందున పోరుమామిళ్ళ రీజియన్ కన్వీనర్, కో కన్వీనర్ ,రాష్ట్ర ,జిల్లా, మండల బాధ్యులు ,ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని ఎస్ టి యు జిల్లా ఆర్థిక కార్యదర్శి యు.సుబ్రమణ్యం విజ్ఞప్తి చేశారు. పోరుమామిళ్ల రీజియన్ ఆఫీస్ నందు కన్వీనర్ వి.వి.క్రిష్టారెడ్డి అధ్యక్షతనజరిగిన విస్తృత స్థాయి సమావేశంలో నాయకులు మాట్లాడుతూ పోరుమామిళ్ల రీజన్ నుండి పెద్ద ఎత్తున ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొనే విధంగా మండల స్థాయిలో విస్తృత ప్రచారం చేసి రాష్ట్ర మహాసభలను జయప్రదం చేస్తామని తెలియజేశారు .ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిలర్లు వి. చంద్రశేఖర్, ఓ. చంద్రహాసరెడ్డి, కే .పుల్లయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు ఏం. శేఖర్ బాబు సి.వెంకటరెడ్డి, ఆర్.గుర్రయ్య, కె.వెంకటసుబ్బయ్య, జిల్లా కమిటీ సభ్యులు యం. రామక్రిష్టారెడ్డి, ఆఫీస్ ఇంచార్జ్ కే .శ్రీనివాసులు, జిల్లా కౌన్సిలర్ బి. భాషా,అధ్యక్ష, ప్రధాన, ఆర్థిక కార్యదర్శులు వి.వి.నారాయణ, ఎ.జయరామిరెడ్డి, ఎస్ .అబ్దుల్ హుస్సేన్,టి.ప్రదీప్ ,యం.నాగ సుబ్బారెడ్డి, ,గురు ప్రసాద్, పీర్ భాషా,శ్రీనివాసులు , బయపురెడ్డి తదితరులు పాల్గొన్నారు .

## గ్రామ కమిటీలను ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నుకోవాలి ఎమ్మెల్యే డాక్టర్ సుధా

ప్రజాభూమి పోరుమామిళ్ల :



వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు గ్రామ కమిటీల ఎన్నిక రచ్చబండ కార్యక్రమాన్ని పో రు మామిళ్ల మండలం గానుగ పెం ట గ్రామపంచాయతీ లోను మరి యు. ఎస్ వెంకట రామాపురం గ్రామ పంచాయతీలో కమిటీ ఎలుక లు జరిగాయి ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే శ్రీమతి డాక్టర్ సుధా మరియు మాజీ ప్రభుత్వ సలహాదారు పోతిరెడ్డి నాగార్జున్ రెడ్డి. మండల ఉపా ధ్యక్షులు చెన్ను రాజశేఖర్. మాజీ సింగిల్ విండో అధ్యక్షులు చవ్వా వెంగల్ రెడ్డి. సర్పంచ్ వీరభద్రుడు. ఎంపీటీసీ కృష్ణారెడ్డి. రెండు పంచాయతీల కన్వీనర్ పి కృష్ణారెడ్డి. డాక్టర్ మాబు ఎస్వి రామాపురం సర్పంచ్ బాలయ్య .మాజీ సర్పంచులు సంటయ్య. చిన్న గురయ్యా. రామ లక్ష్మయ్య కె పెద్ద సుబ్బయ్య. ఇంకా వైసిపి కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు ఈ సందర్భంగా . ఎమ్మెల్యే సుధా, నాగార్జునరెడ్డి మాట్లాడుతూ జగనన్న ఆదేశాల మేరకు గ్రామ కమిటీలను ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నుకోవాలని. మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వారికి సముచిత స్థానం కల్పిస్తామని ప్రతి ఒక్కరు కూడా ఈ ప్రభుత్వం చేస్తున్నటువంటి అవినీతి అక్రమాలను ఎండగట్టాలని ఎలక్షన్లకు ముందు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని. రాష్ట్రాన్ని అప్పులపాలు చేస్తున్నారని. రాష్ట్రంలో పండించిన ప్రతి రైతుకు ఏ పంటకు గిట్టుబాటు ధర లేవని రైతుల అప్పుల పాలవుతున్నారని గతంలో జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు. ఆర్ బి కే లు ద్వారా ఎరువులు విత్తనాలు. గిట్టుబాటు ధరలు లేకపోతే ప్రభుత్వమే కొనుగోలు చేసేదని .ఇప్పుడు ఆ పరిస్థితి లేదని ప్రతి రంగంలోనూ ఈ ప్రభుత్వం లో. అందరికీ అన్యాయం జరుగుచున్నదని ఇప్పుడు ప్రజలందరికీ అర్థమవుతుందని. కావున ఇప్పుడు మళ్లీ జగనన్నే రావాలని కావాలని ప్రజలు కోరుకుంటున్నారని వారు అన్నారు.

## తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ కు సర్వం సిద్ధం

మొదటిపేజీ తరువాయి

నేటి మధ్యాహ్నం ఒకటిన్నరకు గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ లాంఛనంగా సమ్మిట్ ను ప్రారంభిస్తారు. సుమారు రెండు వేల మంది దేశ, విదేశీ అతిథులు ప్రారంభవేడుకకు హాజరవుతున్నారు. సమ్మిట్ లో వివిధ అంశాలపై నోబెల్ బహుమతి గ్రహీత అభిజిత్ బెనర్జీ, ట్రంప్ మీడియా-టెక్నాలజీ గ్రూప్ సీఈఓ ఎరిక్ స్వైడర్, వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ సీఈవో జెరెమీ జుర్గెన్స్, నోబెల్ శాంతి బహుమతి గ్రహీత కైలాష్ సత్యార్థి, బయోకాన్ లిమిటెడ్ ఎగ్జిక్యూటివ్ ఛైర్‌పర్సన్ కిరణ్ మజుందార్-షా, తదితరులు ప్రసంగించనున్నారు. మధ్యాహ్నం రెండున్నర గంటలకు సీఎం రేవంత్ రెడ్డి ప్రసంగిస్తారు. తెలంగాణలో ప్రజాపాలన, పెట్టుబడుల అవకాశాలు, ప్రభుత్వంవైపు నుంచి అందించే సహకారం, విజన్ 2047 డాక్యుమెంట్ లక్ష్యాలు, భారత్ ఫ్యూచర్ సిటీపై ముఖ్యమంత్రి ఆహుతులకు వివరిస్తారు. రెండు రోజుల్లో మొత్తం 27 అంశాలపై సెషన్లు జరుగుతాయి. ఇందుకు వీలుగా సెమినార్ హాళ్లను అధికారులు సిద్ధం చేశారు. వచ్చిన అంతర్జాతీయ, దేశీయ అతిథులు, పెట్టుబడిదారులకు తెలంగాణతో పాటు హైదరాబాద్ ప్రత్యేకతలు తెలిసేలా ప్రచార సామాగ్రిని సిద్ధంచేశారు. ఎయిర్ పోర్టు నుంచి ఫ్యూచర్ సిటీలో వేదిక వరకు వివిధ రూపాల్లో వీటి ప్రదర్శన ఉంటుంది. అలాగే హైదరాబాద్ వ్యాప్తంగా అత్యాధునిక టెక్నాలజీ తో ప్రత్యేకంగా ప్రచార ఏర్పాట్లు జరిగాయి. లైటింగ్ ప్రొజెక్షన్, 3D ప్రొజెక్షన్ మ్యాపింగ్, ఎయిర్ పోర్టు అప్రోచ్ రోడ్ లో ఎల్ఈడీ స్క్రీన్స్ తో ఈ విభిన్న ప్రదర్శనలు ఉంటాయి. సబ్జెక్టులపై చర్చల తర్వాత ప్రముఖ మ్యూజిక్ డైరెక్టర్ కీరవాణి సంగీత కచేరి అతిథులను అలరించనుంది. అలాగే తెలంగాణ ప్రత్యేక నృత్య రూపాలైన కొమ్ము కోయ, బంజారా, కోలాటం, గుస్సాడీ, ఒగ్గు డొల్లు, పేరిణి నాట్యం, బోనాల ప్రదర్శనతో సాంస్కృతిక కార్యక్రమాల ప్రదర్శన ఉంటుంది. మరోవైపు నాగార్జున సాగర్ దగ్గర ఉన్న ప్రపంచంలోనే అతిపెద్ద వారసత్వ బౌద్ధ థీమ్ పార్కు అయిన బుద్ధవనం పర్యటనకు దౌత్య బృందం వెళ్లేలా టూరిజం శాఖ ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. సదస్సు జరిగే రెండు రోజుల పాటు హాజరైన అందరికీ పసందైన హైదరాబాదీ బిర్యానీతో పాటు, తెలంగాణ ప్రసిద్ధ వంటలతో భోజనాలను అందించేందుకు వంటశాలలు సిద్ధమయ్యాయి. ఇక అతిథులను తెలంగాణ పర్యటన ఎప్పటికీ గుర్తుండిపోయేలా గ్లోబల్ సమ్మిట్ డెలిగేట్లకు ప్రత్యేక సావనీర్లకు కూడిన బహుమతిని ప్రభుత్వం తరపున అందించనున్నారు. తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ లోగో పాటు, పోచంపల్లి ఇక్కత్ శాలువా, చేర్యాల కళాకృతులు, హైదరాబాదీ అత్తర్, ముత్యాలతో కూడిన నగలను ఈ సావనీర్ లో పొందుపరుస్తారు. అలాగే తెలంగాణకే ప్రత్యేకమైన వంటలైన ఇప్ప పువ్వు లడ్డు, సకినాలు, చెక్కలు, బాదం కీ జాలి, నువ్వుల ఉండలు, మక్క పేలాలతో కూడిన మరో ప్రత్యేక బాస్కెట్ ను కూడా అతిథులకు అందించనున్నారు.

## తిరుపతిలో విద్యార్థినిపై దారుణ లైంగిక వేధింపు

మొదటిపేజీ తరువాయి

అత్యంత దారుణమైన ఈ కేసులో వెంటనే జోక్యం చేసుకుని తగిన చర్య తీసుకోవాలని కోరుతూ ఆయన, కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌తో పాటు, జాతీయ మహిళా కమిషన్, జాతీయ షెడ్యూల్డ్ కులాల కమిషన్, జాతీయ మానవ హక్కుల సంఘానికి లేఖలు రాశారు. అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ లక్ష్మణ్ కుమార్ తనపై లైంగిక వేధింపులకు పాల్పడడమే కాకుండా, బ్లాక్‌మెయిల్ చేస్తున్నారని, వ్యక్తిగత ఫోటోలు, వీడియోలు చూపించి బెదిరిస్తున్నారని ఆ విద్యార్థిని ఫిర్యాదు చేసిన విషయాన్ని ఎంపీ తన లేఖలో పస్తావించారు. ఆ వేధింపులకు తాళలేక, తీవ్ర మానసిక క్షోభకు గురై ఆమె చివరకు తన చదువు మధ్యలోనే వదిలేసిందని తెలిపారు.తిరుపతిలోని జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయ ప్రాంగణంలో ఈ తరహా ఘటన దురదృష్టకరమన్న తిరుపతి ఎంపీ, అక్కడ పరిస్థితి దారుణంగా ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే ఈ విషయంలో జోక్యం చేసుకుని, పూర్తి పారదర్శకంగా సమగ్ర దర్యాప్తు జరిపించాలని కేంద్ర విద్యా శాఖ మంత్రిని కోరారు. వెంటనే ఆ అసిస్టెంట్ ప్రొఫెసర్‌ను సస్పెండ్ చేసి, అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.ఇంకా బాధితురాలికి న్యాయం చేయడంలోనూ, ఆమె హక్కులు కాపాడడంలోనూ తగిన చొరవ చూపాలని జాతీయ మహిళా కమిషన్‌తో పాటు, జాతీయ షెడ్యూల్డ్ కులాల కమిషన్, జాతీయ మానవ హక్కుల సంఘానికి ఎంపీ విజ్ఞప్తి చేశారు. ఆ బాధితురాలికి న్యాయం జరగడంతో పాటు, బాధ్యులకు తగిన శిక్ష పడేలా, ఈ అంశాన్ని తాము లోక్‌సభలో ప్రస్తావిస్తామని, ఆ మేరకు సభలో వాయిదా తీర్మానం ప్రవేశ పెడతామని ఎంపీ ఎం.గురుమూర్తి తెలిపారు.

## పవన్ కల్యాణ్ కు 'అభినవ కృష్ణ దేవరాయ' బిరుదు ప్రదానం చేసిన ఉడుపి పీఠాధిపతి

మొదటిపేజీ తరువాయి

భగవద్గీత అనేది కేవలం ఒకసారి చదివి, ఎర్ర వస్త్రంలో చుట్టి పూజాగదిలో పెట్టే గ్రంథం కాదని పవన్ అన్నారు. జీవితంలో ఎదురయ్యే ప్రతి నిర్ణయంలో, ప్రతి గందరగోళంలో, ప్రతి అంతర్గత పోరాటంలో గీత మనతోనే నడుస్తుందని, మన కురుక్షేత్రాల్లో స్థిరమైన తోడుగా నిలుస్తుందని తెలిపారు. నేటి తరం యువత నిరంతరం సమాచార వెల్లువ, కెరీర్ ఒత్తిడి, గుర్తింపు సంక్షోభం, వైఫల్య భయాలు వంటి ఆధునిక కురుక్షేత్రాలను ఎదుర్కొంటోందని, వారికి అత్యంత అవసరమైన మానసిక బలం, భావోద్వేగ నిలకడను గీత అందిస్తుందని అభిప్రాయపడ్డారు.మన కర్మభూమి ఎన్నో దండయాత్రలను తట్టుకుని నిలబడింది ఆయుధాలు లేదా సంపదతో కాదని, ధర్మాన్ని సజీవంగా ఉంచిన గ్రంథాలు, సంప్రదాయాలు, సాధువులు, పవిత్ర సంస్థల వల్లేనని పవన్ ఉద్ఘాటించారు. ఐన్‌స్టీన్ నుంచి ఓపెన్‌హైమర్ వరకు ఎందరో ప్రపంచ మేధావుల ఆలోచనలను గీత శతాబ్దాలుగా ప్రభావితం చేస్తోందని గుర్తు చేశారు.ఉడిపి వంటి పుణ్యక్షేత్రాల్లో ప్రపంచవ్యాప్తంగా ఉన్న భక్తులు సమావేశమైనప్పుడు 'వసుధైక కుటుంబం' అనే ప్రాచీన భారతీయ దార్శనికతకు జీవం పోస్తారని, ఇదే నేడు ప్రపంచానికి భారత్ అందిస్తున్న సందేశమని వివరించారు. జగద్గురు మధ్వాచార్యుల శాశ్వత వారసత్వం ద్వారా మన ఆధ్యాత్మిక సంపదను కాపాడిన వారిని స్మరించుకోవాలని పిలుపునిచ్చారు.

## కడప-చెన్నై జాతీయ రహదారి వద్ద అనుమానాస్పదె మృతి_ _ _ క్లూస్ టీం గాలింపు

ప్రజాభూమి ఒంటిమిట్ట:



కడప–చెన్నై జాతీయ రహదారి సిద్ధవటం, భాకరాపేట సమీపంలోని పంట పొలంలో శనివారం రాత్రి అనుమానాస్పద స్థితిలో పొలం కాపలాదారుడు నారాయణ (45) మృతి చెందాడు. విషయం తెలిసిన వెంటనే పోలీసులు, క్లూస్ టీం, డాగ్ స్క్వాడ్ సంఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించారు మృతుడి భార్య రత్నమ్మ తెలిపిన వివరాల ప్రకారం—శనివారం రాత్రి మద్యం మత్తులో నారాయణ దుర్భాషలతో తనపై దాడికి యత్నించగా భయంతో గ్రామానికి పరుగెత్తి వెళ్లిపోయానని, ఆదివారం ఉదయం తిరిగి వచ్చేసరికి ఆయన మృతి చెందినట్లు తెలిసిందని చెప్పింది.సర్కిల్ ఇన్స్పెక్టర నరసింహారాజు తెలిపారు,మృతుడి శరీరంపై రక్తపు మరకలు, గాయాలు ఉండటంతో అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నామని చెప్పారు ఈ పరిశీలనలో ఎస్సై మహమ్మద్ రఫీ, క్లూస్ టీం ఇన్‌స్పెక్టర్ రుప్పిని దేవి తదితరులు పాల్గొన్నారు.



మృతదేహాన్ని శవపరీక్ష నిమిత్తం కడప రిమ్స్‌కు తరలించారు.

## స్వామి వారి కి పంచామృత అభిషేకములు

**ప్రజాభూమి ప్రతినిధి జంగారెడ్డిగూడెం**



జంగారెడ్డిగూడెం మండలం రామచంద్రపురం గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ కోదండరామాలయవి స్వామి వారి దేవస్థానంలో ఈ రోజు స్వామివారి జన్మనక్షత్రమైన పునర్వసు నక్షత్రం సందర్భంగా గర్భగుడి లోని కృష్ణ శిల మూలవిరాట్టులకు పంచామృత అభిషేకములు నీరాజనం మంత్రపుష్పములు 108 వెండి పుష్పాలతో అష్టోత్తరము నిర్వహించటం జరిగింది ఈ పూజా కార్యక్రమం ఆలయ ప్రధాన అర్చకులు అనిపెద్ది సూర్యనారాయణ బాబు గారిచే నిర్వహించారు అభిషేక కార్యక్రమములో కమిటి అధ్యక్షులు మోతుకూరి నారాయణరావు సరోజినీ దంపతులు పువ్వాడ సీతామహాలక్ష్మీ విజయరవీంద్రబాబు కమిటి సభ్యులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొని వచ్చిన భక్తులకు గ్రామస్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు ఈ కార్యక్రమము ప్రతి నెల స్వామి వారి జన్మనక్షత్రమయిన పునర్వసు నక్షత్రం నాడు నిర్వహిస్తారని కమిటీ సభ్యులు చెప్పటం జరిగింధి.

## పోలవరం నియోజకవర్గాన్ని పోలవరం రంపచోడవరం జిల్లాలో కలపాలి.

**గిరిజన గ్రామాల్లో ఆదివాసీల నిరసన కార్యక్రమాలు.**

**ప్రజాభూమి, బుట్టాయగూడెం.**



నూతనంగా రూపుదిద్దుకోబోతున్న పోలవరం రంపచోడవరం జిల్లాలో పోలవరం నియోజకవర్గాన్ని కలపాలని కోరుతూ గిరిజన గ్రామాల్లో ఆదివాసీలు నిరసన కార్యక్రమాలు చేపట్టారు. మండలంలోని గుంజవరం, అమ్మపాలెం, చీమలవారి గూడెం కు చెందిన ఆదివాసీలు ఆదివారం పోలవరం రంపచోడవరం జిల్లా ఏర్పాటు పై తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తూ నిరసన కార్యక్రమం చేపట్టారు. పోలవరం రంపచోడవరం జిల్లాలో పోలవరం నియోజకవర్గంలో ఉన్న షెడ్యూల్ మండలాలు కలుపుతూ జిల్లా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆదివాసి గిరిజన సంఘం జిల్లా అధ్యక్షుడు తెల్లం రామకృష్ణ. జిల్లా ఉపాధ్యక్షుడు పోలోజు నాగేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన పోలవరం రంపచోడవరం జిల్లాలోని పోలవరం నియోజకవర్గంలో ఉన్న షెడ్యూల్ మండలాలు, నాన్ షెడ్యూల్ ప్రాంతంలోని గిరిజన గ్రామాలను కలిపి పోలవరం రంపచోడవరం జిల్లా చేయాలని కోరారు. పోలవరం నియోజకవర్గంలో మూడు ముంపు మండలాలను, పోలవరం నిర్వాసితులకు పునరావాసం కల్పిస్తున్న రెండు మండలాలను కూడా కలిపితే పరిపాలనకు సౌలభ్యంగా ఉంటుందన్నారు. ఎన్నికల ముందు రంపచోడవరం, పోలవరం నియోజకవర్గం కలిపి ప్రత్యేక జిల్లా ప్రకటిస్తామని చెప్పి రంపచోడవరం నియోజకవర్గాన్ని జిల్లా చేయడంలో ఆంతర్యం ఏమిటని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. తక్షణమే ప్రభుత్వం పోలవరం రంపచోడవరం జిల్లాలో పోలవరం నియోజకవర్గంలో షెడ్యూల్ మండలాలని కలపాలని, లేని పక్షంలో దశల వారి కార్యక్రమాలు నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రామాల నాయకులు కొర్ల రామిరెడ్డి. ఎం దుర్గారావ. ఎం దుర్గారావు. చూడ సూర్యరావు. ఎం పోసిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను సద్వినియోగం చేసుకోవాలి.

**జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి.**

**ప్రజాభూమి భీమవరం**



అర్జీదారులు దాఖలు చేసిన తమ అర్జీలు ఇప్పటికీ పరిష్కారం కాకపోయినా లేదా తమ ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్‌కు కాల్ చేయవచ్చునన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించి వాటిని పరిష్కరించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థను సోమవారం డిసెంబర్ 8న కలెక్టరేట్ లో నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవడానికి Meekosam. ap.gov.in వెబ్సైట్ నందు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చును. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ అర్జీల స్వీకరణ కార్యక్రమాన్ని జిల్లా కేంద్రంతో పాటు డివిజన్, మండల, మున్సిపల్ స్థాయిలో కూడా నిర్వహిస్తామన్నారు. అర్జీదారులు ఈ విషయాన్ని గమనించి తమ ఫిర్యాదులను సమీపంలోని డివిజన్, మండల కార్యాలయాలు లేదా మున్సిపల్ కార్యాలయాలలో కూడా సమర్పించు కోవచ్చునన్నారు. ప్రజలు ఈ విషయాన్ని గుర్తించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

## ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్ల సమస్యలు వెంటనే పరిష్కరించాలి.

**ప్రజాభూమి ప్రతినిధి ఏలూరు జిల్లా**




ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షన్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు ఎన్ఎస్వి రామకృష్ణారావు, జిల్లా కార్యదర్శి ఏ బంగారయ్య ప్రభుత్వాన్ని కోరారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం భవనములో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా కార్యవర్గ సమావేశంలో జిల్లా అధ్యక్షులు కార్యదర్శులు మాట్లాడుతూ ప్రభుత్వము వెంటనే విశ్రాంతి జడ్జి ఆధ్వర్యంలో పే రివిజన్ కమిషన్ వేయాలని ఉద్యోగస్తులకు బాకీపడ్డ డి ఎ .పి ఆర్ సి చాలా సంవత్సరాలుగా బాకీ పడ్డ సరెండర్ లీవులు, జిపిఎఫ్, ఏపీజిఎల్ఐ బకాయిలు చెల్లించాలని ఒక్కో ఉద్యోగి ఎంత సొమ్ము బకాయిలు ఉన్నాయో అది సర్వీస్ రిజిస్టర్ లో నమోదు చేయాలని, ఆ డబ్బుతో ఉద్యోగస్తులకు ఇళ్ల స్థలాల కేటాయించాలని, అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యులను వెంటనే ఏర్పాటు చేయాలని హెల్త్ కార్డులను మరింత మెరుగుపరిచి నగదరహిత వైద్యం అందించాలని, వైద్య ఆరోగ్య శాఖలో చాలా రోజుల నుండి ప్రమోషన్ లు లేవని వెంటనే ప్రమోషన్ ఇవ్వాలని, గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల సమస్యలు, ప్రమోషన్ తదిత సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లాస్థాయి స్టాఫ్ కౌన్సిల్ సమావేశం ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అసోసియేట్ ప్రెసిడెంట్ జే.గోవిందరావు ఏలూరు తాలూకా అధ్యక్షురాలు నీలిమ దేవి, వి పెద్దిరాజు షేక్ ఖలీల్ పి శ్రీనివాసరావు ఎం వెంకటేశ్వరరావు ఎన్ శ్రీనివాసరావు, భీమడోలు నూజివీడు జంగారెడ్డిగూడెం పోలవరం ఏలూరు, కొయ్యలగూడెం తాలూకా అధ్యక్ష కార్యదర్శులు, సంఘ సభ్యులు హాజరైనారు.

## ఆదిత్య డిగ్రీ కళాశాల, ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో క్లీన్ అండ్ నీట్ కార్యక్రమం



**ప్రజాభూమి ప్రతినిధి ఏలూరు జిల్లా**

ఏలూరు సత్రంపాడు లోని ఆదిత్య డిగ్రీ కళాశాల ఎంఎస్ఎస్ ఆధ్వర్యంలో క్లీన్ అండ్ నీట్ కార్యక్రమం విజయవంతం గా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో కళాశాల ప్రిన్సిపాల్ వంగ వెంకటేశ్వర రావు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ కే హరిబాబు, ఏవో సిహెచ్ కృష్ణ, వాలంటీర్స్ పాల్గొన్నారు. పరిసరాలను శుభ్రంగా ఉంచే లక్ష్యంతో క్లీన్ అండ్ నీట్ కార్యక్రమం చేపట్టగా స్వచ్ఛత పై అవగాహన పెంచేందుకు విద్యార్థులు చురుకుగా పాల్గొన్నారు, సత్రం పాడు లోని శ్రీ క్రిష్ణ యాదవ్ నగర్ లో ప్రాంతాలను శుభ్ర చేయటంతో పాటు పరిశుభ్రత యొక్క ప్రాముఖ్యతను వాలంటీర్స్ ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమన్ని విజయవంతం చేసిన ఎన్ఎస్ఎస్ యూనిట్ వాలంటీర్స్ కి ప్రిన్సిపాల్ వంగ వెంకటేశ్వర రావు ప్రశంసలు తెలిపారు. సమాజ సేవా లో విద్యార్థుల పాత్ర అత్యంత ముఖ్యమని ఇలాంటి కార్యక్రమాలు యువతలో బాధ్యతా భావాన్ని పెంపొందిస్తాయి అని ఆయన తెలిపారు.

## విభిన్నప్రతిభావంతునికి ఈ - ట్రై సైకిల్ అందచేసిన దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్

**ప్రజాభూమి ప్రతినిధి పెదవేగి**



అర్హత కలిగిన విభిన్న ప్రతిభావంతులకు పెన్షన్ అందించడంతో పాటు వారి సంక్షేమానికి సైతం కూటమి ప్రభుత్వం అన్ని విధాల అండగా నిలుస్తుందని దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తెలిపారు. దుగ్గిరాల లోని క్యాంపు కార్యాలయంలో ఆదివారం ఉదయం దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ప్రజల నుంచి వినతులు స్వీకరించి వాటిని పరిశీలించి, తక్షణమే పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అనంతరం పెదవేగి మండలం కొప్పాక గ్రామానికి చెందిన పరశా మంగయ్య అనే విభిన్న ప్రతిభావంతునికి ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ఈ- ట్రై సైకిల్ ను అందచేశారు... ఈ సందర్భంగా తనపై ఎంతో ఆప్యాయత చూపిన దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్కి పరాసా మంగయ్య ఆత్మీయ కృతజ్ఞతలు తెలిపారు.

## సీఎం రమేష్ కు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ పరామర్శ.

**ప్రజాభూమి ప్రతినిధి ఏలూరు జిల్లా**



అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్ ను ఈరోజు ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ పరామర్శించారు. కడప జిల్లా ఎర్రగుంట్ల మండలం పొట్లదుర్తి గ్రామంలో సీఎం రమేష్ మాతృమూర్తి కొద్ది రోజుల క్రితం మరణించగా, ఇవాళ వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను ఎంపీ పుట్టా మహేష్ కుమార్ పరామర్శించారు. ఆమె పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. రమేష్ కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. పార్లమెంటు శీతాకాల సమావేశాల నిమిత్తం ఢిల్లీ లో ఉన్న ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ తో పాటు పలువురు ఎంపీలు ఈరోజు తమ సహచర ఎంపీ సీఎం రమేష్ ను పరామర్శించేందుకు ప్రత్యేకంగా కడప వచ్చారు. వీరిలో కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ సహాయ మంత్రి కమలేష్ పాశ్వాన్, గత లోక్ సభలో ఎంపీగా ఉండి ప్రస్తుతం ఢిల్లీ బీజేపీ ప్రభుత్వంలో మంత్రిగా ఉన్న పర్వేష్ వర్మ, నరసరావుపేట ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు, ఇతర లోక్ సభ ఎంపీలు, పులివెందుల టీడీపీ ఇంచార్జి బీటెక్ రవి, ప్రొద్దుటూరు మాజీ ఎమ్మెల్యే మల్లెల లింగారెడ్డి తదితరులు ఉన్నారు.

## హెచ్ఐవి బాధితుల పట్ల మానవత్వంతో మెలగాలి

**- మంత్రి రామానాయుడు**

**ధర్మారావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత పౌష్టికాహారం, నిత్యవసర సరుకులు పంపిణీ.**

**ప్రజాభూమి ప్రతి నిధి, పాలకొల్లు**



సమాజంలో హెచ్ఐవి బాధితుల పట్ల మానవత్వం, ప్రేమానురాగాలతో మెలగాలని, వారి పట్ల వివక్షత చూపవద్దని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు అన్నారు. ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం పురస్కరించుకొని పాలకొల్లులో లైన్స్ కమ్యూనిటీ హాల్ నందు ధర్మారావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో హెచ్ఐవి బాధితులకు ఉచిత పౌష్టికాహారం, నిత్యవసర సరుకుల బ్యాగులను ఆయన అందించిన కార్యక్రమంలో మాట్లాడారు . తన తండ్రి పేరిట ఏర్పాటుచేసిన ధర్మారావు ఫౌండేషన్ ద్వారా సేవా కార్యక్రమాలు జరిపే అదృష్టం కలిగిందన్నారు. గత 20 సంవత్సరాలుగా హెచ్ఐవి బాధితులు ఆదుకునే సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు మంత్రి తెలిపారు. నేడు హెచ్ఐవి బాధితులు అధైర్యపడవలసిన అవసరం లేదని ప్రణాళికా బద్ధమైన వ్యాయామంతో మంచి పౌష్టికాహారం, మంచి మందులు తీసుకునేలా జీవనం సాగిస్తే ఆరోగ్యవంతంగా మెలుగుతారన్నారు. హెచ్ ఐ వి బాధితులకు105 రకాల వైద్య సేవలను కూటమి ప్రభుత్వం అందిస్తుందన్నారు. హెచ్ఐవి బాధితులకు సేవలందించడంలో ఆంధ్రప్రదేశ్ మొదటి స్థానంలో ఉందన్నారు. వచ్చే 2030 నాటికి హెచ్ఐవి రహిత రాష్ట్రంగా మార్చేందుకు కకూటమీ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు రుగ్మతలు, విపత్తుల వంటి సమయాల్లో ముందు చూపుగా తీసుకునే చర్యలు మంచి ఫలితాలు ఇస్తాయి అన్నారు. హెచ్ఐవి బాధితులకు భవిష్యత్తులో ఎటువంటి సాయం అడిగినా చేస్తానని మంత్రి రామానాయుడు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పెచ్చెట్టి బాబు, గండేటి వెంకటేశ్వరరావు, బోనం చినబాబు, కర్నేన గౌరు నాయుడు,రోజారమణి, పాముల రజిని కుమార్, గొట్టుముక్కల సూర్యనారాయణ రాజు, మామిడి శెట్టి పెద్దిరాజు, పీతల శ్రీనివాస్, పొట్నూరి శ్రీనివాస్, తులా రామలింగేశ్వరరావు, అంగర చిన్న, పాలవలస తులసీరావ్, బిట్టా లక్ష్మీనారాయణ, మేడిశెట్టి కేశవ, ముప్పిరి సత్యనారాయణ, కొట్టం గణేష్, ఆరిమిల్లి చిన్ని, యాపిల్ ప్రెసిడెంట్ శివకృష్ణ, ఏఆర్టి కౌన్సిలర్ ప్రభాకర్, ఐ సి టి సి కౌన్సిలర్ వీ సోమేశ్వరరావు, ఓ ఆర్ డబ్ల్యు లు శేష రాజ్యం, ప్రసాద్ రాజు, నాయుడు, శశికళ తదితరులు పాల్గొన్నారు.

## మాతృ వియోగం కలిగిన ఈనాడు విలేఖరి శ్రీధర్ కుటుంబాన్ని పరామర్శించిన దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్.

**ప్రజాభూమిప్రతినిధి,పెదపాడు**



పెదపాడు మండల ఈనాడు పత్రిక విలేఖరి శ్రీధర్ తల్లి దండమూడి. రత్న మాణిక్యం(70) ఇటీవల స్వర్గస్తులైనారు. ఈ నేపథ్యంలో కృష్ణా జిల్లా బాపులపాడు మండలం వేలేరు గ్రామంలో ఆదివారం ఉదయం జరిగిన సంస్మరణ కార్యక్రమంలో దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ పాల్గొని మాణిక్యం చిత్ర పటానికి నివాళులు అర్పించారు..అనంతరం శ్రీధర్ కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేసారు.. అలాగే కుటుంబ సభ్యులు, పెద్దలు,.పిల్లల యోగక్షేమాలు అడిగి తెలుసుకుని అందరిని ఎంతో అప్యాయంగా పలకరించారు.ద

## సిపిఎం నూతన మండల కార్యదర్శిగా ఎర్నం సాయికిరణ్ ఏకగ్రీవంగా ఎన్నిక

**పోలవరం జిల్లాలో పోలవరంను చేర్చాలి**

**సిపిఎం జిల్లా కార్యదర్శి ఏ రవి**

**ప్రజా భూమి కుకునూరు**



ప్రభుత్వం ప్రకటించిన పోలవరం జిల్లాలో పోలవరం నియోజకవర్గంలోని షెడ్యూల్డ్ గ్రామాలు కొయ్యలగూడెం జంగారెడ్డిగూడెం గోపాలపురం మండలాల్లోని 28 నాన్ షెడ్యూల్ గిరిజన గ్రామాల్లో చేర్చాలని సిపిఎం ఏలూరు జిల్లా కార్యదర్శి ఏ రవి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఆదివారం నాడు స్థానిక సుందరయ్య భవనం ప్రజాసంఘాల కార్యాలయంలో ఎం బాబు అధ్యక్షతన జరిగిన మండల కమిటీ సమావేశంలో రవి పాల్గొని మాట్లాడుతూ ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన పోలవరం జిల్లాలో పోలవరం నియోజకవర్గం లేకపోవడం దారుణం అన్నారు మైసూర్ బోండాలు మైసూరు ఉండదు పోలవరం జిల్లాలో పోలవరం ఉండదు అది చంద్రబాబు లెక్కని విమర్శించారు పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులు కలుపుతూ జిల్లా చేస్తానని చెప్పిన ముఖ్యమంత్రి పోలవరం లేకుండా జిల్లా ప్రకటన సరైంది కాదన్నారు నూతన జిల్లా ప్రకటన సందర్భంగా ప్రజా ప్రజాభిప్రాయం లేకుండా ఎలా ప్రకటిస్తారని ఆయన ప్రశ్నించారు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ప్రజాభిప్రాయం మేరకు పోలవరం నియోజకవర్గాన్ని పోలవరం జిల్లాలో కలపాలని లేదంటే పోరాటాలు ఉతృత్వం చేస్తామని హెచ్చరించారు అనంతరం సిపిఎం పార్టీ కుక్కునూరు మండల కార్యదర్శిగా ఎర్నం సాయికిరణ్ ను మండల కమిటీ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు అని తెలిపారు ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు నాగమణి జిల్లా కమిటీ సభ్యులు నాగేందర్రావు సిపిఎం నాయకులు సాయికిరణ్ బుయ్యని శ్రీను లక్ష్మయ్య రమేష్ లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు

## కె కోట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోక్లౌడ్ కంప్యూటింగ్ పై అవగాహన కార్యక్రమం

**ప్రజాభూమిప్రతినిధి,కామవరపుకోట**



స్థానిక కామవరపుకోట ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె విజయబాబు సూచనలు మరియు కళాశాల విద్య అకడమిక్ క్యాలెండర్ ప్రకారం నేడు ఇంఛార్జి ప్రిన్సిపాల్ ఎం మల్లేశ్వరరావు అధ్యక్షతన కామర్స్ విభాగం ఆధ్వర్యంలో క్లౌడ్ కంప్యూటింగ్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బెంగళూరు లో గల ఇంపాక్ట్ అనలైటిక్స్ సంస్థలో లీడ్స్ దేవాప్స్ ఇంజనీర్ కావూరి ప్రదీప్ చంద్ర ప్రసంగిస్తూ క్లౌడ్ కంప్యూటింగ్ నేర్చుకోవడం వలన విద్యార్థులు భవిష్యత్ లో ఎన్నో ఉపాధి అవకాశాలను పొందవచ్చు అని తెలిపారు. ఈ సందర్భంగా ప్రదీప్ చంద్ర ని అధ్యాపకులు మరియు విద్యార్థులంతా కలిసి చిరు సత్కారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇంఛార్జి ప్రిన్సిపాల్ ఎం మల్లేశ్వరరావు, ఐ క్యూ ఎ సి కో-ఆర్డినేటర్ డాక్టర్ జి శ్రీనివాసరావు అధ్యాపకులు ఎం ఉషారాణి, కె ఇందిరా కుమారి, ధారావతు మల్లేష్, బి రాజు, పి ఏడుకొండలు, ఎం విజయ కృష్ణ, పి కల్పన మరియు విద్యార్థులు పాల్గొన్నారు

## ఓణీల ఫంక్షన్ లో పాల్గొన్న పోలవరం శాసనసభ్యులు- బాలరాజు

**ప్రజాభూమిప్రతినిధి,జీలుగుమిల్లి**



జీలుగుమిల్లి మండలం బర్రింకలపాడు ఉదయ్ భాస్కర్ కాలనీలో జరిగిన పేరాబత్తుల గంగాధరరావు కుమార్తె ఓనిల కార్యక్రమానికి హాజరై ఆశీర్వదించిన పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు దంపతులను ఆశీర్వదిస్తూ, భవిష్యత్ కోసం శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన మండల ప్రెసిడెంట్ పసుపులేటి రాము, కోలా మధు, కోలా ధర్మరాజు, పసుపులేటి ప్రసాద్ తదితర కూటమి నాయకులు పాల్గొన్నారు.

## ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ మండల, డివిజనల్ మున్సిపల్ స్థాయిలకు విస్తరణ

**ప్రజాభూమి ప్రతినిధి ఏలూరు జిల్లా**



ప్రజా ఫిర్యాదుల పరిష్కారాన్ని మరింత వేగవంతంగా, ప్రజల దృష్టికి మరింత చేరువ చేయడం లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ సేవలను మండల, డివిజనల్ మరియు మున్సిపల్ స్థాయిల్లో కూడా నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి తెలిపారు. అదేవిధంగా జిల్లా స్థాయిలో కలెక్టరేట్ గోదావరి సమావేశం మందిరంలో డిసెంబర్, 8వ తేదీ సోమవారం ఉదయం 10 గంటల నుంచి యధావిధిగా పిజి ఆర్ ఎస్ కార్యక్రమం నిర్వహించబడుతుందన్నారు. ఇప్పటివరకు జిల్లా స్థాయిలో అమలవుతున్న ఫిర్యాదుల స్వీకరణ వ్యవస్థను ప్రభుత్వం ఇప్పుడు వికేంద్రీకరించింది. దీని ద్వారా ప్రజలు తమ ఫిర్యాదులను సమీప మండల కార్యాలయాల్లో, డివిజనల్ కార్యాలయాల్లో, లేదా మున్సిపల్ కార్యాలయాల్లో నేరుగా సమర్పించుకోవచ్చు. అలాగే, ఇంటి నుంచే ఆన్‌లైన్ ద్వారా ఫిర్యాదు చేసేందుకు, ప్రభుత్వం అందించిన అధికారిక వెబ్‌సైట్:https://meekosam.ap.gov.in ఫిర్యాదు నమోదు, ఫిర్యాదుల స్థితి తదితర సమాచారం తెలుసుకోవాలంటే, 1100 (డబుల్ వన్ డబుల్ జీరో) టోల్‌ఫ్రీ నంబర్‌కు కాల్ చేయవచ్చు. ఈ వ్యవస్థ వల్ల ప్రజల సమస్యలు తక్షణమే సంబంధిత అధికారులకు చేరి, సమయానుకూలంగా పరిష్కారమవుతాయని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు గుర్తించి పూర్తి స్థాయిలో ఉపయోగించుకోవాలని కలెక్టర్ వెట్రిసెల్వి కోరారు.

## గవరపేటలో రాయితీపై పశువుల దాన పంపిణీ

**ప్రజాభూమిప్రతినిధి,పాలకొల్లు**




పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లు మండలం ప్రభుత్వం సరఫరా జేసిన పశువుల దాన తెలుగుదేశం పార్టీ నేతల ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఎ ఏం సి చైర్మన్ కోడి విజయ భాస్కర్ రావు, ఫారెస్ట్ అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ మల్ల వెంకట మురళి, క్లస్టర్ ఇంచార్జ్ ఎల్లపు లోకేశ్వరరావు,రామచంద్ర రాజు టిడిపి నాయకులు ఎల్లపు వెంకట సత్యనారాయణ చేతుల మీదుగా పశువుల దాన 50 శాతం రాయితీ పై పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఫారెస్ట్ అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ మల్ల వెంకట మురళి మంత్రి నిమ్మల రామానాయుడు కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దగ్గులూరు, బల్లిపాడు పశు వైద్యాధికారులు, టిడిపి నాయకులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## గోదావరి మధ్యలో మొరాయించిన పంటు

**భోయాందోళనకు గురైన ప్రయాణికులు**

**ప్రజాభూమి,నరసాపురం**



పశ్చిమగోదావరి జిల్లా నర్సాపురం-సఖినేటిపల్లి రేవు వశిష్ట నదిలో దాదాపు అరగంట పైన వ్యవధి వరకు 80 మందికి పైగా ప్రయాణికులు తో ఉన్న పంటి నిలిచిపోయింది. దీంతో ప్రయాణికులంతా భయాందోళనకు గురి అయ్యారు. మరో పంటిని తీసుకొచ్చి తాడుతో కట్టి లాగుకొని వెళ్లడంతో ప్రయాణికులంతా ఊపిరి పీల్చుకున్నారు. సాంకేతిక లోపం వల్ల పంటి నిలిచిపోయిందని పలువురు విమర్శిస్తున్నారు. ప్రమాదం జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పంటి నిర్వాహకుల తప్పిద మే నని పలువురు దుమ్మెత్తి పోశారు. ఇకనైనా ఇలాంటి తప్పులు జరగకుండా నిర్వాహకులు చూసుకోవాలని హెచ్చరించారు.

## దివంగత దొమ్మేటి వెంకటరెడ్డి విగ్రహా ఆవిష్కరణ

**ప్రజాభూమి,నరసాపురం,:**



నరసాపురం పట్టణంలోని రుస్తుంబాదలో శెట్టిబలిజ సంఘ వ్యవస్థాపకుడు దివంగత దొమ్మేటి వెంకటరెడ్డి విగ్రహాన్ని ఆదివారం ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ , ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, నరసాపురం శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ గారికి స్థానిక యువత భారీ ఎత్తున స్వాగతం పలికారు. శెట్టిబలిజ సంఘ అభివృద్ధి, దొమ్మేటి వెంకటరెడ్డి చేసిన సేవలను ఈ సందర్భంగా నాయకులు స్మరించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కొత్తపల్లి జానకి రాం, టీడీపీ ఇంచార్జి పొత్తూరి రామరాజు, పాల శ్రీనివాస్, చెల్లుబోయిన వాసు తదితర ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

ప్రజాభూమి
కాకినాడ,తూర్పుగోదావరి 5
సోమవారం 08 ,డిసెంబర్ 2025

# త్వరలోనే దివ్యాంగుల కోసం కమ్యూనిటీ హాల్

:- మంత్రి కందుల దుర్గేష్



**దివ్యాంగుల సంక్షేమం కోసం కృషి చేస్తానని భరోసా**

**నిడదవోలు ప్రజా భూమి ప్రతినిధి**

దివ్యాంగుల సంక్షేమం కోసం కృషి చేస్తారని, త్వరలోనే దివ్యాంగుల కమ్యూనిటీ హాల్ ను మంజూరు చేస్తామని మంత్రి దుర్గేష్ అన్నారు. ఆదివారం నిడదవోలు పట్టణంలోని చర్చిపేటలో జ్యోతిర్మయి దివ్యాంగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన 66వ ప్రపంచ దివ్యాంగుల దినోత్సవ మాసోత్సవానికి మంత్రి దుర్గేష్ ముఖ్య అతిథిగా హాజరై కేక్ కట్ చేసి పలువురు దివ్యాంగులకు తినిపించారు. ఈ సందర్భంగా అన్ని అవయవాలు బాగుండి ఏమీ చేయలేని వారిని ఉదహరిస్తూ దివ్యాంగుడైన ర్యాలి శివ డాక్టరేట్ సాధించడం పట్ల మంత్రి దుర్గేష్ హర్షం వ్యక్తం చేసి సంబంధిత పత్రాన్ని అందించి ప్రశంసించారు. అనంతరం దివ్యాంగుల కోసం కృషి చేస్తున్న శివ చేస్తున్న కృషిని అభివర్ణిస్తూ ఘనంగా సత్కరించారు. శివ సాధించిన డాక్టరేట్ ప్రతి ఒక్కరికి స్ఫూర్తిగా నిలుస్తుంది అన్నారు. అదేవిధంగా విభిన్న ప్రతిభావంతుల కోసం చేసిన సేవలను గుర్తిస్తూ మదర్ థెరిస్సా అవార్డు పొందిన వంగా కృపా వరప్రసాద్ ను మంత్రి దుర్గేష్ అభినందించారు. ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ మాట్లాడుతూ దివ్యాంగుల కోసం కమ్యూనిటీ హాల్ కేటాయించలని పలువురు చేసిన విజ్ఞప్తి మేరకు తాను మున్సిపల్ అధికారులతో మాట్లాడాలని, అతి త్వరలోనే మంజూరు అవుతుందని భరోసానిచ్చారు. ఇప్పటికే రెండు మూడు గుర్తించామని, అందులో ఒకటి కేటాయిస్తామని స్పష్టం చేశారు. అందరికీ ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని, దివ్యాంగుల సంక్షేమం కోసం ప్రభుత్వం తరపున అవసరమైన అన్ని కార్యక్రమాలు చేపడతానని వెల్లడించారు. దివ్యాంగుల్లో అపారమైన శక్తి సామర్థ్యం, అంతులేని ఆత్మస్థైర్యం ఉంటుందని,అవకాశాలు ఇస్తే ప్రతి ఒక్కరు అద్భుతాలు సృష్టించగలరని వారిలో ధైర్యం నింపారు. దివ్యాంగులు సైతం అన్ని రంగాల్లో తమ ప్రతిభ కనబరుస్తూ రాణిస్తున్నారని పేర్కొన్నారు.

# కానూరు-ఉసులుమర్రు సిసి రోడ్డు పనులు ప్రారంభం

**రూ. 3 కోట్ల వ్యయంతో రహదారి నిర్మాణం**

**లిత్వరితగతిన పనులు పూర్తి చేయాలని అధికారులకు మంత్రి కందుల దుర్గేష్ ఆదేశం**

**నిడదవోలు ప్రజా భూమి ప్రతినిధి**





రూ. 3 కోట్ల వ్యయంతో నిడదవోలు నియోజకవర్గం పెరవలి మండలంలోని కానూరు-ఉసులుమర్రు సిసి రోడ్డు పనులను మంత్రి కందుల దుర్గేష్ ఆదివారం ప్రారంభించారు. రోడ్డు పనులకు కొబ్బరికాయ కొట్టి ప్రారంభించిన అనంతరం మంత్రి దుర్గేష్ స్వయంగా ప్రొక్లైన్ ను నడిపారు. ఈ సందర్భంగా ఆర్ అండ్ బీ అధికారులతో మంత్రి దుర్గేష్ మాట్లాడుతూ నాణ్యతలో రాజీ పడకుండా త్వరితగతిన పనులు పూర్తి చేసి వాహనదారులకు అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. త్వరలోనే నిడదవోలు నియోజకవర్గంలోని ప్రధాన రోడ్లకు సరికొత్త రూపు రానుందని, ఎన్నో ఏళ్లుగా వాహనదారులు పడుతున్న కష్టాలకు చెక్ పడుతుందని మంత్రి దుర్గేష్ అన్నారు.

# కానూరు శ్రీ కొండాలమ్మ తల్లి అమ్మవారి దేవస్థాన కమిటీకి మంత్రి దుర్గేష్ శుభాకాంక్షలు

**ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంత్రి కందుల దుర్గేష్ హాజరు**

**అంగరంగ వైభవంగా ఆలయ ఛైర్మన్, ధర్మకర్తల ప్రమాణ స్వీకారం**

**ఆలయ అభివృద్ధితోపాటు, సేవా కార్యక్రమాలు చేయాలని, ప్రజల్లో ఆధ్యాత్మిక భావన పెంపొందేందుకు దేవస్థాన కమిటీ కృషి చేయాలని సూచన**

**ఆలయ అభివృద్ధికి, దేవస్థానం కమిటీకి మంత్రిగా సంపూర్ణ సహకారం అందిస్తానని హామీ**

**నిడదవోలు,ప్రజా భూమి ప్రతినిధి**

ఆదివారం నిడదవోలు నియోజకవర్గం పెరవలి మండలం కానూరు గ్రామంలో కొలువైన శ్రీ కొండాలమ్మ తల్లి అమ్మవారి ఆలయం నందు ఆలయ నూతన ఛైర్మన్,ధర్మకర్తల ప్రమాణ స్వీకార మహోత్సవంలో మంత్రి కందుల దుర్గేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు మంత్రి కందుల దుర్గేష్ ను ఘనంగా సత్కరించారు. అనంతరం మంత్రి కందుల దుర్గేష్ సమక్షంలో శ్రీ కొండాలమ్మ దేవస్థానం కమిటీ ఛైర్మన్ గా బొబ్బిలి దుర్గారావు, డైరెక్టర్లు గా టి. దుర్గాదేవి, టి. ఆంజనేయులు, కే. దొరబాబు, జె. శ్రీను, బి. నాగ త్రివేణి, టి. సీతా రామలక్ష్మి, భావన ధర్మ శేఖర్, పెద్దింటి విజయలక్ష్మి, డివివి రమణ( అర్చక ఎక్స్ అఫీషియో మెంబర్ ) తదితరులు ప్రమాణ స్వీకారం చేశారు. ఆలయ అభివృద్ధితోపాటు, సేవా కార్యక్రమాలు చేయాలని, ప్రజల్లో ఆధ్యాత్మిక భావన పెంపొందేందుకు దేవస్థాన కమిటీ కృషి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా ఎంతో ప్రాశస్త్యమున్న ఈ ఆలయ అభివృద్ధికి, దేవస్థానం కమిటీకి మంత్రిగా సంపూర్ణ సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ కోరిన వారికి కొంగు బంగారంగా నిలిచే తల్లి కొండాలమ్మ తల్లి అన్నారు. స్థానిక ప్రజల కోరిక మేరకు ఎన్నికలకు ముందు కొండాలమ్మ దర్శనం చేసుకున్న తాను అమ్మ ఆశీర్వాదం, ప్రజల అభిమానంతో ఎమ్మెల్యేనై అనంతరం మంత్రిని అయ్యానన్నారు. సౌమ్యుడు, దాన గుణం ఉన్న



వ్యక్తి బొబ్బిలి దుర్గారావు దేవస్థాన కమిటీ ఛైర్మన్ గా పనిచేసేందుకు నూటికి నూరు శాతం అర్హులని మంత్రి దుర్గేష్ ప్రశంసించారు.రాబోయే రోజుల్లో కానూరు గ్రామాన్ని, నిడదవోలు నియోజకవర్గాన్ని మరింతగా అభివృద్ధి చేస్తానని మంత్రి దుర్గేష్ హామీ ఇచ్చారు. ప్రస్తుతం కానూరు- ఉసులుమర్రు రోడ్డు సీసీ రోడ్డు పనులు ప్రారంభించామని, అదే రోడ్డు పనులను పెరవలి వరకు పొడిగించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. 16 నెలల కాలంలో రూ. 3 కోట్ల పై చిలుకు ముఖ్యమంత్రి సహాయ నిధులు ( సీఎంఆర్ఎఫ్ ) నియోజకవర్గ ప్రజలకు అందించామని, మరీ ముఖ్యంగా కానూరు గ్రామానికి అత్యధికంగా అందించినట్లు మంత్రి వెల్లడించారు.నిడదవోలు నియోజకవర్గ అభివృద్ధికి కట్టుబడి ఉన్నానని, అడిగిన వెంటనే రాష్ట్రంలోనే తొలిసారి నిడదవోలు నియోజకవర్గ అభివృద్ధి కోసం రూ. 11 కోట్లు విడుదల చేసిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే రోజుల్లో పంచాయతీరాజ్ శాఖ ద్వారా నిడదవోలు నియోజకవర్గానికి మరిన్ని నిధులు తీసుకొస్తానని హామీ ఇచ్చారు. తద్వారా నియోజకవర్గంలో పుంత రోడ్లు, డ్రైన్లు నిర్మాణం చేపడతామన్నారు. ఎన్నో ఏళ్ల తర్వాత ఆర్ అండ్ బి నిధులతో చేపట్టిన చివటం రోడ్డును చూసి స్థానిక ప్రజలు ధన్యవాదాలు చెప్పారన్నారు. అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినప్పుడు, అది ప్రజలకు సత్ఫలితాలు అందించినప్పుడే రాజకీయ నాయకుడిగా తమకు సంతృప్తి కలుగుతుందని అన్నారు. నిడదవోలు మున్సిపాలిటీకి స్పెషల్ గ్రేడ్ హోదా ఇచ్చిన మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ కు కృతజ్ఞతలు చెబుతూ త్వరలోనే ఆ హోదాలో పట్టణ అభివృద్ధికి భారీగా నిధులు వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. త్వరలోనే ఆర్ఓబి నిర్మాణం పూర్తయి ప్రజలకు అందుబాటులోకి వస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు నాయుడు క్యాబినెట్లో మంత్రిగా పనిచేయడం తనకు దొరికిన అదృష్టమని మంత్రి దుర్గేష్ అన్నారు.

# భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జీవితం ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకం

**డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకొని ఆయన విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించిన మంత్రి దుర్గేష్**

**లికేవీపీఎస్ చర్చ్ పేట యూత్ ఆధ్వర్యంలో 200 మందికి దుప్పట్లు పంపిణీ చేసిన మంత్రి దుర్గేష్**

**నిడదవోలు ప్రజా భూమి ప్రతినిధి**



భారత రత్న, రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జీవితాన్ని ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోగలిగితే అదే ఆయనకు నిజమైన నివాళి అని మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. బాబాసాహెబ్ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వర్ధంతిని (డిసెంబర్ 6) పురస్కరించుకొని కేవీపీఎస్ చర్చ్ పేట యూత్ పెద్దల ఆధ్వర్యంలో నిడదవోలు చర్చ్ పేట డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చౌక్ వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమానికి మంత్రి దుర్గేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కేవీపీఎస్ రాష్ట్ర నాయకులు, న్యాయవాది జువ్వల రాంబాబు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో తొలుత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి మంత్రి కందుల దుర్గేష్ పూల మాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు.ఈ సందర్భంగా మున్సిపల్ పారిశుధ్య కార్మికులను ఘనంగా సత్కరించారు. నిరంతరం నిడదవోలు పరిశుభ్రత కోసం పాటు పడుతున్న పారిశుధ్య కార్మికుల సేవలు వెలకట్టలేనిది అని, అంబేద్కర్ విగ్రహం ముందు వారిని సన్మానించడం తనకు సంతృప్తినిచ్చిందని మంత్రి దుర్గేష్ అన్నారు. అనంతరం జ్యోతిర్మయి దివ్యాంగుల సంక్షేమ సంఘం సభ్యులకు, చర్చ్ పేట ఒంటరి మహిళలకు, వృద్ధులకు శ్రీ బూరుగుపల్లి లక్ష్మిపతి గారి జ్ఞాపకార్థం మరికొంత మంది దాతల సహకారంతో 200మందికి చలి దుప్పట్లు పంపిణీ చేశారు ఈ సందర్భంగా కేవీపీఎస్ చర్చ్ పేట యూత్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏపీ నేషనల్ హెల్త్ మిషన్ నాయకులు, సీఐటీయు నాయకులు కామ్రేడ్ దిద్దే దయామణి, సీఐటీయు నాయకులు కామ్రేడ్ గంటి కృష్ణ జీ డానియల్, జగ్జీవన్ రామ్ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు బైపే రాజేశ్వర రావు, జన విజ్ఞాన వేదిక నాయకులు %% పైడియ్య, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు టీ చిరంజీవి, బి. నాగేశ్వర రావు డి. సుబ్రహ్మణ్యం, పెయింటర్స్ యూనియన్ నాయకులు పి చినబాబు, యు. ప్రభాకర్, టీ ముత్యాల రావు, టీ సుధాకర్, గండి శేఖర్ యూత్ నాయకులు టీ నానీ, టీ నంగాల రాజు, లెనిన్ దాకే కృష్ణ,యు. మోషే సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్ సతీష్ రావు కుటుంబాన్ని పరామర్శించిన సూర్యప్రకాష్.

**రామచంద్రపురం, ప్రజాభూమి ప్రతినిధి.**



మాతృ వినియోగంతో ఉన్న హాసన్ బాధ సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు కుటుంబాన్ని రామచంద్రపురం నియోజకవర్గ వైఎస్ఆర్సిపి ఇన్చార్జి , రాజ్యసభ సభ్యులు పిల్లి సుభాష్ చంద్రబోస్ తనయుడు సూర్యప్రకాష్ పరామర్శించారు. ఈమేరకు విషయం తెలిసిన ఆయన ఆదివారం రామచంద్రపురం మండలం హసన్ బాద గ్రామంలో సర్పంచ్, బిజెపి కిసాన్ మోర్చ రాష్ట్ర కార్యదర్శి, ప్రస్తుత ద్రాక్షారామ నాటక కళాపరిషత్ అధ్యక్షుడు నాగిరెడ్డి సతీష్ రావు తల్లి పరమపదించిన సందర్భంగా సూర్య ప్రకాష్ హసన్ బాదలో సర్పంచ్ స్వగృహంలో వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు ఆయనతో పాటు కాకిలేటి రాంబాబు,వార్డు సభ్యులు చింతపల్లి రాంబాబు, గొల్లపల్లి సుబ్బారాయుడు, రావుల రాజు,నారాయణరావు తదితరులు సర్పంచ్ ను పరామర్శించిన వారిలో ఉన్నారు.

# మోటూరి భైరవ స్వామి ఫౌండేషన్ లో యోగ పోటీలు

**అమలాపురం ప్రజాభూమి ప్రతినిధి**



స్వామి వివేకానంద యోగా ఆశ్రమం లో మోటూరు భైరవ స్వామి ఫౌండేషన్ ఆధ్వర్యంలోయోగా గురువు ఆశ్రమంలో యోగా పోటీలు నిర్వహిం చారు ,ఈ పోటీల్లో అధిక సంఖ్యలో మూడు జిల్లాల నుంచి పిల్లల పాల్గొన్నారు.పాల్గొన్న పిల్లలకి ఫస్ట్ సెకండ్ థర్డ్ ప్లేస్ ఇచ్చి అభినందిం చారు ,యోగా గురువు రాష్ట్రపతి అవార్డు గ్రహీత నేషనల్ యోగా జడ్జి మాట్లాడుతూ వీరు త్వరలో ఫస్ట్ ప్లేస్ వచ్చిన వారికి పంజాబ్ లో జరిగే నేషనల్ యోగా పోటీలకు అదేవిధంగా సెకండ్ థర్డ్ వచ్చినవారుని ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అయినా రాజమండ్రిలో డిసెంబర్ 28 జరిగే జిల్లా పోటీలకు ఎంపిక చేస్తున్నట్టు బైరా స్వామి అన్నారు, యోగా గురువు ఆయుర్వేదం ఫిజియో థెరపీ వైద్యుడు జిమ్ యోగా శ్రీనివాస్ మాట్లాడుతూచిన్నపిల్లలు చిన్నతనం నుంచి యోగా చేయడం వల్ల ఒత్తిడిని అధిగమించొచ్చునన్నారు.చదువు మీద ఏకగ్రీవ పెంచి ఉన్నత స్థాయికి అదే చదువులో ఎదగొచ్చు అని శ్రీనివాస్ గురూజీ అన్నారు.

# పెద్దిపాలెంలో అగ్ని ప్రమాద బాధితులను పరామర్శించిన జనసేన నేత బార్లపూడి క్రాంతి



**బాధిత కుటుంబాలకు రూ. 35 వేలు ఆర్థిక సాయం అందజేసిన జనసేన నాయకులు బసర్లపూడి క్రాంతి**

**ప్రజా భూమి ప్రతినిధి ప్రత్తిపాడు**

ప్రత్తిపాడు మండలం పెద్దిపాలెం గ్రామంలో జరిగిన అగ్నిప్రమాదంలో సర్వం కోల్పోయి నిరాశ్రయులైన కుటుంబాలను జనసేన నాయకురాలు బార్లపూడి క్రాంతి పరామర్శించారు.సర్వం కోల్పోయిన మూడు బాధిత కుటుంబాలను చూసి ఆమె విచారం వ్యక్తం చేశారు.బాధిత కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.10 వేలు చొప్పున ముగ్గురికి 30 వేలు,పాక్షికంగా దెబ్బతిన్న కుటుంబానికి రూ.5 వేలురూపాయలతో మొత్తం 35 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు.బాధిత కుటుంబాలకు అండగా ఉంటానని ఈ సందర్భంగా క్రాంతి భరోసా ఇచ్చారు.పల్లె ప్రాంతాలలో అగ్ని ప్రమాదాలు జరగకుండా నివారణ దిశగా జనసైనికులు చర్యలు చేపట్టాలని బార్లపూడి క్రాంతి సూచించారు.రాష్ట్రవ్యాప్తంగా విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో జరుగుతున్న అగ్ని ప్రమాదాలు నివారణ దిశగా చర్యలు చేపట్టే విధంగా చూడాలని,ఈ విషయం ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్తామని ఈ సందర్భంగా క్రాంతి అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు సూర్నీడి సురేష్ కుమార్,బోసు రాజు,ఉలవల నాని,నల్లల రామకృష్ణ ,బుజ్జి,కర్రి జయబాబు,సత్యంశెట్టి రాజేష్,మాగాపు రాజా తదితరులు పాల్గొన్నారు.

# విహారయాత్రలు ఉత్సాహం ఉల్లాసానికి దోహదం.

**సందడిగా మోడరన్ స్టాఫ్ మారేడుమిల్లి యాత్ర.**

**మోడరన్ అధినేత లయన్ జి.వి. రావు.**

**రామచంద్రపురం, ప్రజాభూమి ప్రతినిధి.**



విహార యాత్రలు ప్రతీ ఒక్కరకీ ఉత్సాహం ఉల్లాసానికి దోహద పడతాయని మోడ్రన్ అధినేత లయన్ జీవి రావు పేర్కొన్నారు. ఈ మేరకు ఆదివారంరామచంద్రపురం మోడరన్ విద్యాసంస్థల స్టాఫ్ విహారయాత్రలో భాగంగా మారేడుమిల్లిని సందర్శించారు. ఈ సందర్భంగా గడి బాపనమ్మ ఆలయాన్ని, 12 వ శతాబ్దంలో పురాతన శివాలయాన్ని దర్శించారు. అదేవిధంగా జలతరంగిణి వాటర్ ఫాల్స్ నందు ఆనందంగా గడిపారు. ఈ సందర్భంగా మోడరన్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ లయన్ జి. వి. రావు మాట్లాడుతూ నిరంతరం ఉద్యోగ విధులతో గడిపే స్టాఫ్ కి ఆటవిడుపుగా, ఉల్లాసంగా ఉండడానికి ఇటువంటి విహారయాత్రలు దోహదపడతాయని పేర్కొన్నారు. ఇంటర్మీడియట్ ప్రిన్సిపాల్ సి. హెచ్.రాజేష్ మాట్లాడుతూ విహారయాత్ర వల్ల స్టాఫ్ అందరూ నూతన ఉత్తేజాన్ని పొందారన్నారు. మోడరన్ అకాడమిక్ డైరెక్టర్ కె. సాయిరాం చౌదరి,ఇంటర్ మీడియట్ వైస్ ప్రిన్సిపాల్ పి.ఎస్.ప్రకాష్, అకడమిక్ అడ్వైజర్ సి. హెచ్.శ్రీనివాస్, మోడరన్ స్టాఫ్ పాల్గొన్నారు.

# కోడి పందాలపై దాడి

**ప్రజాభూమి ప్రతినిధి, తాళ్లపూడి**

తాళ్లపూడి పోలీస్ స్టేషన్ పరిధి లోని తుపాకుల గూడెం గ్రామం లో కోడి పందాలు ఆడుతున్నారని వచ్చిన సమాచారం మేరకు తాళ్లపూడి పోలీస్ లు దాడి చేయగా నలుగురు వ్యక్తులను అదుపు లోకి తీసుకున్నట్లు తాళ్లపూడి ఎస్సై టి.రామకృష్ణ తెలిపారు. వారి వద్ద నుండి రెండు కోళ్లు, రెండు కత్తులు, 4 వేల 250 రూపాయాల స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఎస్సై తొంపాటు ట్రైనీ ఎస్సై ఆదిత్య శ్రీనివాస్, కానిస్టేబుల్స్ సురేష్, ఫణి కుమార్ లు దాడుల్లో పాల్గొన్నారు.

# నేషనల్ స్కౌట్స్ అండ్ జంబూరి పోటీలలో అవార్డు సాధించిన శ్రీహర్ష

**ప్రజాభూమి ప్రతినిధి, తాళ్లపూడి**



అంబేద్కర్ గురుకుల పాఠశాల న్యూ ఆరు గొల్లు పెద్ద తాడేపల్లిగూడెం లో జరిగిన తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం లో ఏ.పి. సాంఘిక సంక్షేమ గురుకుల పాటశాలల నుండి 19 వ నేషనల్ స్కౌట్స్ అండ్ జంబూరి పోటీలలో పాల్గొని రాష్ట్రానికి అవార్డులను సాధించిన వారిని అభినందిస్తూ ఏ.పి గురుకుల పాటశాలల అడిషనల్ కార్యదర్శి చేతులు మీదుగా పేరెంట్స్ టీచర్స్ కమిటీ సమావేశాల్లో సర్టిఫికెట్లని అంధ చేసారు. ఈ సమావేశం కు సభా అధ్యక్షులు గా ప్రిన్సిపాల్ బి రాజారావు, విద్యా కమిటీ ఛైర్మన్ కే.ప్రకాష్, హాజరు కాగా, ముఖ్య అతిథి గా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాంఘిక సంక్షేమ గురుకులం విద్యాలయాల సంస్థ అడిషనల్ కార్యదర్శి కె.సునీల్ రాజ్ కుమార్ విచ్చేసారు. అవార్డులు సాధించిన విద్యార్థుల తల్లి తండ్రులను సైతం సన్మానించడం పట్ల తల్లి తండ్రులు ఎనలేని ఆనందం వ్యక్త పరచారు. ఆరుగోలను స్కూల్లో అవార్డు అందుకున్న తన కుమారుడు గుమ్మడి శ్రీహర్ష తో పాటు తనను సత్కరించిన ఈ సందర్భం లో న్యూ ఆరుగోలను అంబెద్కర్ గురుకుల పాఠశాల ప్రతినిధులకు గుమ్మడి శేఖర్ ధన్యవాదాలు తెలిపారు.

# ప్రత్తిపాడు నియోజకవర్గ ఇన్చార్జ్ ముద్రగడ ని మర్యాదపూర్వకంగాద కలసిన ప్రత్తిపాడు గ్రామ వైసీపీ శ్రేణులు.



**ప్రజాభూమి ప్రతినిధి,కిర్లంపూడి**

మండల కేంద్రమైన కిర్లంపూడిలో ప్రత్తిపాడు గ్రామానికి చెందిన మెడిబోయిన చంద్రశేఖర్ ఆచంట రాంబాబు గానాల గంగాధర్ల ఆధ్వర్యంలో ప్రత్తిపాడు గ్రామ వైఎస్సార్సీపీ శ్రేణులు, కార్యకర్తలు, సుమారు 60 మంది ముద్రగడ నివాసానికి చేరుకుని ప్రత్తిపాడు నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ముద్రగడ గిరిబాబు ని మర్యాద పూర్వకంగా ఆదివారం కలిశారు.ఈ కార్యక్రమం లో ప్రత్తిపాడు నియోజకవర్గ విభాగం అధ్యక్షులు ఏడిద రెడ్డి నాయుడు ఎస్సీ సెల్ అధ్యక్షులు గుడాల వెంకటరత్నం ప్రత్తిపాడు మండల వైఎస్సార్సీపీ అధ్యక్షులు రామిశెట్టి నాని సేరు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# కొబ్బరి చెట్టుతో పొంచి ఉన్న ప్రమాదం.

**ప్రయాణికుల్ని హడలెత్తిస్తున్న కొబ్బరి చెట్టు.**

**నేలకు వరిగితే విద్యుత్ వైర్లకు ముప్పే.**

**ఇంజరం సమీపంలో ద్రాక్షారామం - యానాం ప్రధాన రహదారిలో.**

**కాజులూరు, ప్రజాభూమి ప్రతినిధి.**



ద్రాక్షారామం -యానం ప్రధాన రహదారిపై ఏళ్ల తరబడి పెరిగిన కొబ్బరి చెట్టు వంకరగా పెరగడంతో ఈ చెట్టు కారణంగా ఎప్పుడు ఏప్రమాదం జరుగుతుందోనని ప్రయాణికులు నిత్యం హడలెత్తిపోతున్నారు.దీంతో రహదారికి ఇరువైపులా విద్యుత్ లైన్లు ఉండడంతో ప్రయాణికుల్లో



క్షణం క్షణం భయం భయంగా ప్రయాణం కోనసాగించాల్సిన అవసరం ఏర్పడింది. ఈ ప్రధాన రహదారి వెంబడి నిత్యం వేలాది మంది ప్రయాణికులతో పాటు వందలాది వాహనాలు ఇటు యానాం అటు ద్రాక్షారామం తోపాటు చుట్టుపక్కల గ్రామాలు సైతం రాకపోకలు కొనసాగించడంతో ఈ కొబ్బరి చెట్టు కారణంగా ఏ క్షణాన్నైనా ప్రమాదం జరిగనుంది. ఇలా నిత్యం భయం భయంగా ప్రయాణించే కన్నా చెట్టును ప్రమాదం జరగకముందే తొలగించాలని రహదారి చోదకులతో పాటు చుట్టుపక్కల గ్రామాలు చెందిన పలువురు తొలగించాలని కోరుతున్నారు. అలాగే ఇక్కడ ప్రధాన రహదారిలో కాలువపై పురాతన ఇందిరా వంతెన కూడా శిథిలమై రాకపోకలు నిలిపివేయడంతో పక్కనే ప్రత్యామ్నాయంగా కాలువకు తూరలు వేసి మరో రహదారిని ఏర్పాటు చేసారు కాని ఎక్కడ వంతెనపై మాత్రం రహదారి చోదకులు వెళ్లకుండా మాత్రం కట్టడ చేయకపోవడంతో కూలడానికి సిద్ధంగా ఉన్న వంతెనపై కూడా వాహనాలుతో రాకపోకలు సాగిస్తున్నారు. సంబంధిత ఆర్ అండ్ బి అధికారులు ఈ వంతులపై రాకపోకలు నిలిపివేసి రాతప్ప కనీసం హెచ్చరిక బోర్డులు కూడా పెట్టకపోవడంతో వాహనాలు యధావిధిగా పలు సందర్భాల్లో వెళ్లడంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరిగిందోనని ప్రయాణికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎప్పటికైనా కొబ్బరి చెట్టుని తొలగించి, ఇందిరా వంద రూపాయలు రాకపోకలు జరగకుండా వంతెనకు అడ్డంగా ప్రత్యామ్నాయంగా ప్రత్యేక ఏర్పాట్లు చేయడంతో పాటు హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని ప్రయాణికులు కోరుతున్నారు.

# ఐ టి యు మహాసభల పోస్టర్ల ఆవిష్కరణ

**ప్రజాభూమి, ప్రతినిధి, వి.ఆర్.పురం.**



డిసెంబర్ 31 నుండి జనవరి 4వ తేదీ వరకు విశాఖపట్నంలో జరిగే సిఐటియు అఖిలభారత మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ ఆ మహాసభల పోస్టర్ ను ఆదివారం ప్రజాసంఘాల నాయకులు కార్యకర్తలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లపు వెంకట్ మాట్లాడుతూ దేశ నలుమూలల నుంచి కార్మిక వర్గ మేధావులు ఈ ఆల్ ఇండియా మహాసభలకు విచ్చేస్తున్నారని, కార్మికుల పట్ల ఈ పాలకులు అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై పెద్ద ఎత్తున ఈ మహాసభల్లో చర్చ జరగనుందని, కార్మికుల కర్షకుల హక్కులు చట్టాలను పరిరక్షించేందుకు చేయాల్సిన కార్యాచరణ పై భవిష్యత్ ప్రణాళిక రూపొందించనున్నారని ఆయన తెలిపారు. కావున ప్రతి గ్రామంలోనే ఉన్నటువంటి కార్మికులు కర్షకులు ఈ మహాసభల విజయవంతం కొరకు కృషి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కారం లక్ష్మి, ఆదివాసి గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి పులి సంతోష్ కుమార్, సిఐటియు మండల కన్వీనర్ కో కన్వీనర్లు గొర్రె రాజు, ఎం రాజేశ్వరి, సిఐటియు నాయకులు సున్నం. రంగమ్మ, సునీత కనక లక్ష్మి, రాములమ్మ, సుజాత, ముత్తమ్మ, నూతన వరలక్ష్మి, మహిళా సంఘం మండల కార్యదర్శి కన్వీనర్ సోడి రమాదేవి, మడకం దారమ్మ, సున్నం.రమాదేవి, గొర్రె శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాభూమి

జనరల్ 6

సోమవారం 08 ,డిసెంబర్ 2025




## రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్

**అమలాపురం, ప్రజాభూమి ప్రతినిధి.**

డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ రాహుల్ మీనా ఆదేశాల మేరకు, జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలోని రౌడీ షీటర్లను స్టేషన్లకు పిలిపించి వారికి ప్రత్యేక కౌన్సిలింగ్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. జిల్లాలో శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా నిరోధించడం.రౌడీ షీటర్లు పాత నేర చరిత్రను విడిచిపెట్టి, మంచి జీవనం గడిపేలా వారికి మార్గనిర్దేశం చేయడం.చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే, కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టంగా హెచ్చరించడం.నేరాలకు దూరంగా ఉంటూ గౌరవప్రదమైన జీవనోపాధిని ఎంచుకోవాలని వారికి సూచించడం.ఎస్పీ రాహుల్ మీనా మాట్లాడుతూ, "జిల్లాలో ఎలాంటి అసాంఘీక శక్తులు, రౌడీయిజం, గూండాయిజంలకు తావు లేకుండా చూస్తాము. నేరాలకు పాల్పడే వారిపై, పాత నేరాలను పునరావృతం చేసే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడానికి వెనుకాడబోము. ఈ కౌన్సిలింగ్ ద్వారా వారు తమ ప్రవర్తనను మార్చుకుంటారని ఆశిస్తున్నాము," అని తెలిపారు.

## ఫిట్ ఇండియా" కార్యక్రమాన్ని నిర్వహించిన జిల్లా ఎస్. పి. రాహుల్ మీనా

**అమలాపురం, ప్రజాభూమి ప్రతినిధి.**




డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎస్పీ రాహుల్ మీనా యొక్క ఆదేశాల మేరకు జిల్లా పోలీస్ సిబ్బందిలో శారీరక, మానసిక ఉల్లాసాన్ని పెంపొందించే లక్ష్యంతో ఆదివారం నాడు అమలాపురం డీఏఆర్ ఆఫీస్ ప్రాంగణం (ఏఆర్ గ్రౌండ్స్) నందు 'ఫిట్ ఇండియా' కార్యక్రమాన్ని అత్యంత ఉత్సాహంగా నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ఫిట్ ఇండియా' స్ఫూర్తితో, విధి నిర్వహణలో నిరంతరం బిజీగా ఉండే పోలీస్ సిబ్బంది ఆరోగ్యంపై దృష్టి సారించడానికి ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది ఉల్లాసంగా, ఉత్సాహంగా యోగ, మరియు జుంబా డ్యాన్స్ వంటి యాక్టివిటీస్‌లో చురుకుగా పాల్గొన్నారు.'ఫిట్నెస్ మా జీవన విధానం' అనే నినాదంతో, విధి నిర్వహణలో ఎంత బిజీగా ఉన్నా, ఆరోగ్యాన్ని కాపాడుకోవడం మన ప్రథమ బాధ్యత అనే ముఖ్య సందేశాన్ని ఈ కార్యక్రమం ద్వారా సిబ్బందికి తెలియజేశారు.ఈ కార్యక్రమాన్ని ఆర్.ఐ. బ్రహ్మానందం మరియు కోటేశ్వరరావు దగ్గర ఉండి పర్యవేక్షించి, విజయవంతంగా నిర్వహించారు. జిల్లా పోలీస్ సిబ్బంది సంపూర్ణ ఆరోగ్యంతో విధి నిర్వహణలో మరింత సమర్థవంతంగా పనిచేయాలనే లక్ష్యంతో ఇలాంటి కార్యక్రమాలను భవిష్యత్తులోనూ కొనసాగిస్తామని అధికారులు తెలిపారు.

## పోలవరం నియోజకవర్గ జనసేన సోషల్ మీడియా కన్వీనర్, కో–కన్వీనర్ల నియామకం



**ప్రజాభూమిప్రతినిధి, జీలుగుమిల్లి**

ఏలూరు జిల్లా పోలవరం నియోజకవర్గానికి సంబంధించి జనసేన పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ మరియు కో–కన్వీనర్లను నియమిస్తూ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుండి శనివారం అధికారిక ప్రకటన విడుదలైంది. ఈ నియామకాలను ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ధృవీకరించారు.నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్‌గా కొయ్యలగూడెం కి చెందిన వామిశెట్టి మధు ను నియమించారు.అదే విధంగా కో–కన్వీనర్లుగాదాకరపు మధు (కొయ్యలగూడెం మండలం),నాలి చక్రవర్తి (టి. నర్సాపురం మండలం),కాల్నీడి వెంకట మురళి (టి. నర్సాపురం మండలం)ను నియమించినట్లు విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలరాజు మాట్లాడుతూ, పార్టీ సిద్ధాంతాలు, కార్యకలాపాలు మరియు ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పథకాలను సోషల్ మీడియా వేదిక ద్వారా ప్రజలకు విస్తృతంగా చేరవేసే బాధ్యత కన్వీనర్ బృందంపై ఉందన్నారు. నియోజకవర్గంలో పార్టీ శక్తివంతం కావడానికి సోషల్ మీడియా కీలక పాత్ర పోషిస్తుందని, ఇందుకు నిత్యం చురుకుగా, సమర్థంగా పనిచేయాలని సూచించారు.

## అంబేద్కర్ కార్యక్రమాన్ని జరుపుకోవడని మనందరి అదృష్టం

**ట్రేడ్ యూనియన్ అధ్యక్షులు పి దుర్గారావు**

**ప్రజాభూమి ప్రతినిధి, జీలుగుమిల్లి**



అంబేద్కర్ కార్యక్రమాన్ని జరుపుకోవడం మన అందరం అదృష్టం చేసుకున్నామని ట్రేడ్ యూనియన్ అధ్యక్షులు పి దుర్గారావు అన్నారు. దర్భగూడెం గ్రామంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్. బి. ర్ అంబేద్కర్. 69 వ వర్ధంతి సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామంలో ఉన్న అంబేద్కర్. యువజన సంఘం మరియు. గ్రామ పెద్దలు మహిళలు కూడా పాల్గొని ఘనంగా నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో పెద్దలు ట్రేడ్ యూనియన్ అధ్యక్షులు పి. దుర్గారావు గారు మాట్లాడుతూ. ఈరోజు.బి ఆర్. అంబేద్కర్ యొక్క 69వ వర్ధంతి కార్యక్రమాన్ని. జరుపుకోవడం. చాలా సంతోషం. ఆ మహానీయుడు మన భారతదేశానికి .రాజ్యాంగాన్ని. రచించి దశ, దిశ చూపిన గొప్ప దిక్సూచి అని అన్నారు. మహా మేధావి ఇలాంటి గొప్ప మహానీయుడు మనదేశంలో మన జాతి లో జన్మించడమే మహా అదృష్టంగా నేను భావిస్తున్నాను. మనమంతా ఆయన అడుగుజాడల్లో నడుస్తూ ఆయన ఆలోచనలు ఆశయాలు నెరవేర్చాలని నేను కోరుకుంటున్నాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళలు, గ్రామస్తులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ ఎస్ఐ గా బాధ్యతలు చేపట్టిన విష్ణు నారాయణ



**ప్రజాభూమి,పులివెందుల**

పులివెందుల ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లో ఎస్సైగా విష్ణు నారాయణ ఆదివారం బాధ్యతలు చేపట్టారు. పులివెందుల అర్బన్ పోలీస్ స్టేషన్లో ఎస్సైగా పనిచేస్తున్న విష్ణునారాయణను పులివెందుల ట్రాఫిక్ స్టేషన్ కు బదిలీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు తుచా తప్పకుండా పాటించాలని, నిబంధనలు పాటించని వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

## వైసిపి పార్టీ సంస్థాగత బలోపేత లక్ష్యంగా ముందుకెళ్లాలి

**గ్రామ అనుబంధ విభాగ కమిటీల సమావేశం**



**ప్రజాభూమి, పులివెందుల**

వైఎస్ఆర్సిపి అధినేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి , వైయస్ అవినాష్ రెడ్డి ఆదేశాల మేరకు వై.యస్.ఆర్.సి.పి గ్రామ అనుబంధ విభా గాల కమిటీ పర్యవేక్షణ ఆదివారం లింగాల వ ం ం డ ల ం కర్ణపాపయపల్లి గ్రామములో వైసిపి లింగాల మండల గ్రామ నాయకులు, సారెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, కృష్ణారెడ్డి, బాబు రెడ్డి, జగన్మోహన్ రెడ్డి, నాగేంద్రారెడ్డి తదితర నాయకుల కార్యకర్తల సమక్షంలో నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసిపి గ్రామ అనుబంధాల కమిటీ సమావేశాలు పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేయడం, రాబోయే ఎన్నికలకు సన్నద్ధమవడం, వివిధ కార్యక్రమాలపై చర్చించడం వంటి అంశాలపై జరుగుతున్నాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కమిటీలను కూడా వేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో లింగాల మండల వైసీపీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు

## నేడు యధావిధిగా ప్రజా సమస్యల పరిష్కార వేదిక

**అమలాపురం, ప్రజాభూమి ప్రతినిధి.**

ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా వినతుల స్వీకరణ కార్యక్రమం స్థానిక కలెక్టరేట్ గోదావరి భవన్ నందు యధావిధిగా ఉంటుందని జిల్లా కలెక్టర్ ఆర్. మహేష్ కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో వెల్లడించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టం) కార్యక్రమం ద్వారా అర్జీదారులనుండి వినతులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ అదేశాల మేరకు ప్రజా సమస్యల పరిష్కారానికి పీజీఆర్ఎస్ ద్వారా అర్జీల స్వీకరణ చేపట్టనున్నట్టు తెలిపారు. స్థానిక కలెక్టరేట్, డివిజన్, పురపాలక సంఘాలు మండల కేంద్రాల్లో సంబం ధిత అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి అర్జీలు స్వీకరిస్తారన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవా లని జిల్లా కలెక్టర్ కోరారు. అదేవిధంగా అర్జీదారులు తమ అర్జీలను Meekos am. ap.gov.in వెబ్సైట్ నందు నమోదు చేసుకోవచ్చని మోదైన అర్జీల స్థితి, సంబంధిత సమాచారం తెలుసుకునేందుకు 1100 కి నేరుగా కాల్ చేసి తెలుసుకో వచ్చునని ఆయన ప్రకటనలో తెలిపారు.

## అనపర్తి లో జరిగిన రాష్ట్ర స్థాయి నేషనల్ కరాటే ఛాంపియన్షిప్ పోటీల్లో అఖిల్ స్కూల్ విద్యార్థినికి కాంస్య పతకం

**జోషిత ను అభినందించిన స్కూల్ చైర్మన్ ఇనకోటి గంగాధర్**



**ప్రజా భూమి ప్రతినిధి ప్రత్తిపాడు.**

అనపర్తి లో జరిగిన రాష్ట్ర స్థాయి నిర్వహించిన పోటీలలో ప్రత్తిపాడు మండలం అఖిల్ టాలెంట్ స్కూల్లో 8వ తరగతి చదువుతున్న సీనియర్ జర్నలిస్ట్ దొడ్డి శ్రీనివాస్ కుమార్తె జోషిత.విశేష ప్రతిభ కనబరిచి కాంస్య పతకం సాధించారని అఖిల్ విద్యాసంస్థల చైర్మన్ ఇనకోటి గంగాధర్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరాటే ప్రస్తుత పరిస్థితుల్లో అమ్మాయిలు విద్యతో పాటు ఆత్మ రక్షణగా కరాటేను తప్పకుండా నేర్చికోవాలన్నారు.ఈ సందర్భంగా జోషితను పలువురి అభినందించారు.

## సి పి ఐ (ఎం ఎల) లిబరేషన్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి గా బుగత బంగార్రావు

**ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం**



లిబరేషన్ రాష్ట్ర కార్యదర్శి గా బుగత బంగార్రావు డిసెంబర్ 6,7 తేదీ ల లో కడప జిల్లా లో జరిగిన సి పి ఐ( ఎం ల్) లిబరేషన్ రాష్ట్ర మహాసభ ల లో రాష్ట్ర కార్యదర్శి గా బుగత బంగారరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.39 మందితో కూడిన రాష్ట్ర కమిటీ సభ్యులు కార్యదర్శి గా బంగార్రావు ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.వివిధ జిల్లాల నుండి ప్రాతినిధ్యం వహించిన ప్రతినిధులు 39 మంది రాష్ట్ర కమిటీ సభ్యులను ఈ మహా సభ లో పాల్గొని బుగత బంగార్రావు రాష్ట్ర కార్యదర్శి గా ఎన్నిక కావడం ఇది రెండోసారి.ఈ మహాసభలకు ముఖ్య అతిథులుగా జాతీయ కార్యదర్శి దీపాంకర్ భట్టాచార్య, పొలిట్ బ్యూరో సభ్యులు స్వదేశ్ భట్టాచార్య, శంకర్ పరిశీలకులు గా కేంద్ర కమిటీ సభ్యులు చంద్ర మోహన్ హాజరయ్యారు.మానుకొండ లచ్చబాబు ని రాష్ట్ర కమిటీ సభ్యులు సి పి ఐ (ఎం ఎల్) లిబరేషన్ పార్టీ ఏకగ్రీవం ఎన్నుకుంది. ఈ సమావేశం లో అనేక అంశాలు సభ ముందుకి రాగ వాటిపై దీర్ఘంగా చర్చించి తీర్మానం చేసింది.

## ప్రతీ కుటుంబానికి ఆరోగ్య భద్రత కల్పించాలన్నదే ం ముఖ్యమంత్రి సంకల్పం

**వారం, పది రోజుల్లోనే చెక్కుల పంపిణీ చేపట్టడం ఆనందదాయకం.**

**మొత్తం 40మందికి రూ.17,92,681ల విలువైన చెక్కుల పంపిణీ.**

**కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు.**

**ప్రజా భూమి కొత్తపేట ప్రతినిధి.**



రావులపాలెం – రాష్ట్రంలోని ప్రతీ కుటుంబానికి ఆరోగ్యభద్రత కల్పించాలనేదే ముఖ్యమంత్రి చంద్రబాబు సంకల్పమని ఎమ్మెల్యే బండారు సత్యానందరావు తెలిపారు. రావులపాలెం క్యాంపు కార్యాలయంలో ఆదివారం సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఆత్రేయపురం 8, ఆలమూరు 14, కొత్తపేట 13, రావులపాలెం 5 మొత్తం 40మందికి రూ.17,92,681ల విలువైన చెక్కులను నేడు పంపిణీ చేశామన్నారు. ఎవరైనా తక్షణం వైద్యం చేయించు కోవాలనుకుంటే లెటర్ ఆఫ్ క్రెడిట్ క్రింద ఆసుపత్రి నుంచి ఎస్టిమేషన్ తీసుకువస్తే ఉదాహరణకు ఆసుపత్రి వారు రూ.5లక్షలు ఖర్చవుతుందని అంచనా వేస్తే ఆ లేఖ పట్టుకునివెళ్లి సీఎం సహాయనిధికి దరఖాస్తు చేస్తే ఎల్వోసీ కింద రూ.2.5 లక్షల వరకూ మంజూరు చేస్తున్నారని తెలిపారు. మరో విధానంలో ఆసుపత్రిలో ఖర్చుల బిల్లులు తీసుకెళితే వాటిని బట్టి వైద్యానికి ఇంత ఖర్చవుతుందనే అంచనాను బట్టి సహాయం మంజూరు చేస్తున్నారని తెలిపారు. మన నియోజకవర్గంలో ఎక్కువమందికి సీఎం చంద్రబాబు సహాయం అందిస్తున్నారని తెలిపారు. సీఎం సహాయనిధి కోసం ఎవరికి ఎటువంటి సహకారం కావల్సి ఉన్నా ఆఫీసులో సంప్రదించాలన్నారు. గత వైసిపి పాలనలో ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు అందేది కాదన్నారు. వాళ్లకు కావల్సిన వారు ఒకరిద్దరికి తప్ప ఎఅందిస్తున్నారని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో ఆకుల రామకృష్ణ, గుత్తుల రాంబాబు, కేతా శ్రీను, జక్కంపూడి బాలాజీ, కొప్పిశెట్టి ప్రసాద్, గనిశెట్టి వీరేష్, కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కన్వీనర్లతో సమావేశం నిర్వహించిన కడప జిల్లా పార్లమెంటు ఉపాధ్యక్షుడు



**ప్రజాభూమి,పులివెందుల**

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఉత్తర్వుల మేరకు కడప జిల్లా పార్లమెంట్ ఉపాధ్యాక్షులు, మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ తూగుట్ల. రాఘవ రెడ్డి బద్వేలు నియోజకవర్గంలోని కలసపాడు మండలం లో తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఐదు బూతులకు 9, 11, 13, 14, 15 సంబంధించిన కన్వీనర్ లను కలిశారు. ఈ సందర్భంగా రాఘవ రెడ్డి అక్కడ ఉన్న పరిస్థితులను వారిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జరగబోయే ఎన్నికల నేపథ్యంలో టిడిపి కలసపాడు మండలం అధ్యక్షుడు వెంకట రామి రెడ్డి , మండలం నాయకులను, బూతు కార్య కర్తలను కలిసి బూతులకు సంబంధించిన సమస్య లను వారిని అడిగి తెలుసుకోవడం జరిగిందన్నా రు. ఏవైనా సమస్యలు ఉంటే మా దృష్టికి తెచ్చే అవి పార్టీ దృష్టికి తీసుకువెళ్తామన్నారు. ప్రతి ఒక్కరూ సమన్వయంగా పనిచేయాలన్నారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలు గెలుపే ధ్యేయంగా పనిచేయాలన్నారు. కష్టపడి పని చేసే వారిని పార్టీ గుర్తిస్తుందన్నారు..

## డల్లాస్ లో లోకేష్ కు ఘన స్వాగతం పలికిన భూమిరెడ్డి సాయి శ్రీనివాస్ రెడ్డి

**ప్రజాభూమి,పులివెందుల**



అమెరికా డల్లాస్‌లో నిర్వహించిన తెలుగు డయాస్పోరా సమావేశానికి ఏపీ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. తెలుగు నాడు స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్య క్షులు భూమిరెడ్డి సాయి శ్రీనివాస్ రెడ్డి మంత్రిలోకేష్ కు ఘనంగా స్వాగతం పలికారు. ఏపీ విద్యా ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పెట్టుబడుల ఆకర్షణే లక్ష్యంగా చేపట్టిన అమెరికా పర్యటనలో భాగంగా శనివారం ఉదయం డల్లాస్ చేరుకోగా ఎన్నారై టిడిపి శ్రేణులు కూటమి అభిమానులు ఘనస్వాగ తం పలికారు. అందులో భాగంగా టిడిపి ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి తనయుడు భూమిరెడ్డి సాయి శ్రీనివాస్ రెడ్డి తెలుగు నాడు స్టూడెంట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. గత ఎన్నికల్లో కూటమి విజయానికి కృషి చేసినం దుకుగాను ప్రవాసాంధ్రులకు ఈ కార్యక్రమంలో నారా లోకేష్ ధన్యవాదాలు తెలియజేశారు.

## పూలే జయంతి ని మహిళా ఉపాధ్యాయ దినోత్సవం గా ప్రకటించాలి – ఆప్టా ,

**అమలాపురం ప్రజాభూమి ప్రతినిధి**



బడుగు, బలహీన వర్గాల మరియు ముఖ్యంగా మహిళా విద్య కొరకు జీవితాంతం వరకు పోరాడిన మహిళ శ్రీమతి సావిత్రి భాయ్ పూలే. దేశం లో మొట్టమొదటి బాలిక పాఠశాల ను ప్రారంభించి 1848 విద్యా ఉద్యమం ప్రారంభించిన సంఘ సంస్కర్త.ఆమె జయంతి అయిన జనవరి 3 తేదీని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గత సంవత్సరం మహిళా ఉపాధ్యాయ దినోత్సవం గా అధికారికంగా ప్రకటించింది.ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం కూడా సావిత్రి భాయ్ పూలే జయంతి ని అధికారికంగా జరపాలని, అదే విధంగా ఆ రోజును మహిళా ఉపాధ్యాయ దినోత్సవం గా ప్రకటించాలి అని ఎ పి ప్రైమరీ టీచర్స్ అసోసియేషన్ (ఆప్టా) డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షుడు షబ్బీర్ హుస్సేన్ మరియు జిల్లా ప్రధాన కార్యదర్శి షానవాజ్ హుస్సేన్ మాజింద్రాణి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి మరియు మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేష్ బాబు కి లేఖ ద్వారా ప్రాతినిధ్యం చేయడం జరిగింది.

## కూటమి ప్రభుత్వంలో వైసిపి హవా



**కూటమి ఎంపీటీసీలు వాక్ అవుట్**

**తూతు మంత్రముగా సర్వసభ్య సమావేశం**

**యు. కొత్తపల్లి ప్రజా భూమి**

కూటమి ప్రభుత్వంలో వైసిపి హవా కొనసాగుతుందని కూటమి ఎంపీటీసీలు ఆందోళన వ్యక్తం చేశారు ఆదివారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ కారే సుధా అధ్యక్షతన నిర్వహించిన సర్వసభ్య సమావేశానికి అధికారులు, పలువురు ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు పాల్గొన్నారు. సమావేశం ప్రారంభం దశలోనే 2025, 26 సంబంధించిన బడ్జెట్ ఏ ఏ గ్రామాల్లో ఎంత ఖర్చు చేశారు అనే దానిపై పలువురు ఎంపీటీసీలు ఎంపీడీవో లక్ష్మీరెడ్డిని నిలదీశారు దీంతో వైసిపి ఎంపీపీ భర్త కో ఆప్షన్ సభ్యుడు కారే శ్రీనివాస్ కూటమి ఎంపీటీసీలను ప్రతిఘటించడంతో ఎంపీడీవో వైసిపి నాయకులకు వత్తాసు పలుకుతున్నారని కూటమి ఎంపీటీసీలు వాకౌట్ చేయడంతో సర్వసభ్య సమావేశం తూతూ మంత్రంగా కొనసాగింది. ఈ సందర్భంగా కూటమి ఎంపీటీసీలు సమావేశానికి కావలసిన కోరం సభ్యులు సరిపోకపోవడంతో సమావేశం ఎలా నిర్వహిస్తారని కూటమి ఎంపీటీసీలు సమావేశం నుండి బయటకు వచ్చిన ఎంపీటీసీలు పత్రికా సమావేశం ఏర్పాటు చేసి మండలంలో చేస్తున్న పనులు పిఠాపురానికి చెందిన కాంట్రాక్టర్కు ఇచ్చి కమీషన్లు పొందుతున్నారని గ్రామాలలో వైసీపీకి చెందిన వ్యక్తులకే పనులు కల్పిస్తున్నారని తెలిపారు. కూటమికి చెందిన ఎంపీటీసీలను ఎంపీడీవో పట్టించుకోకుండా ఎటువంటి సమాచారం సైతం అందివ్వటం లేదని యు కొత్తపల్లి మండలంలో కూటమి ప్రభుత్వం ఉందో లేదో తెలియటం లేదని పిఠాపురం మార్కెట్ యాడ్ వైస్ చైర్మన్ గాది రాజబాబుఆవేదన వ్యక్తం చేశారు.

## ఇంటర్మీడియట్ విద్యార్థులకు ఉపాధ్యాయుల కేటాయించండి

ఉప్పాడ లో కో ఎడ్యుకేషన్ కింద ఈ ఏడాది చేపట్టిన ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉపాధ్యాయులు లేక ఇంటర్మీడియట్ విద్యార్థులకు విద్యా బోధన లేదని అమీనాబాద్ సర్పంచ్ నక్క మణికంఠ సర్వసభ్య సమావేశంలో ఎంఈఓ వేణుగోపాలకు విన్నత పత్రం అందించారు ఈ సందర్భంగా ఇంటర్మీడియట్ లో బోధన లేకపోవడం తన దృష్టిలో ఈ విషయాన్ని ఉన్నత అధికారుల దృష్టికి తీసుకువెళ్తానాని ఎంఈఓ బదులు ఇచ్చారు ఇప్పటికే సంవత్సరం కాలం పూర్తయింది పరీక్షల సమయాల్లో ఇంటర్మీడియట్ విద్యార్థులు ఏ ఏధంగా రాస్తారని సర్పంచ్ నిల తీశారు ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ లు మాదిరెడ్డి దొరబాబు, చెట్టు బత్తిన. సురేష్ కుమార్ ) నాని. ).ఎంపీటీసీలు దాకే నాగమల్లేశ్వరి, సత్తిబాబు, ఏపీవో కొండబాబు, ఏవో జోగిరాజు, ఎలక్ట్రికల్ ఏఈ ప్రసాద్, వేమగిరి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## వాలీ బాబు కాదు వరాల బాబు ఎస్ ఎం సి చైర్మన్ గుర్లింక చిన్న

**ఉప్పలగుప్తం ప్రజాభూమి ప్రతినిధి,**



రాష్ట్రవ్యాప్తంగా జరిగిన ఉపాధ్యాయుల తల్లిదండ్రులు ఆత్మీయ సమావేశం భాగంగా భీమనపల్లి హైస్కూల్లో జరిగిన ఉపాధ్యాయులు తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశం ఎస్ఎంసి చైర్మన్ గుర్లింక చిన్న మాట్లాడుతూ హైస్కూల్లో కి అత్యధిక మొత్తంలో డొనేషన్ ఇచ్చినది వలి బాబు దంపతులు పై ప్రశంసలు కురిపించారు. నంగవరం గ్రామానికి చెందిన సలాది దొరయ్య నాయుడు అన్నపూర్ణల దంపతులు నాలుగో కుమారుడు సలాది వలి బాబు సలాది దొరై నాయుడు మాస్టారు చాలాకాలం భీమనపల్లి హైస్కూల్లో పనిచేసి మంచి పేరు తెచ్చుకు న్నారు. ఈయన దగ్గర చదువుకున్న ఎంతోమంది ఉన్నత స్థితిలో ఉన్నారు మాజీ ఉప ముఖ్యమంత్రి నిమ్మకాయల చినరాజప్ప రాష్ట్ర ఆక్వా అథారిటీ డైరెక్టర్ దేశంశెట్టి లక్ష్మీ నారాయణ. ప్రముఖ న్యాయవాది డిబి లోక్ ఈయన శిశువులే క్రమశిక్షణకు మారుపేరు దొరయ్య నాయుడు మాస్టారు.ఈయన కుమారుడే సలాది బాబు ఈయన అమెరికా దేశంలో ప్రముఖ కంపెనీ లో పనిచేస్తూ తాను చదివిన భీమనపల్లి హైస్కూల్ కు తన వంతు సాయంగా స్కూల్లో అవసరం తగ్గట్టుగా కార్యక్రమాలు పూర్తి చేసుకొనిపోతున్నాడు. ప్రతి తరగతి గదికి స్టాప్ రూమ్లోలకు టీచర్లకు కుర్చీలు బల్లలు ఇవే కాకుండా అడిగిన ప్రతి అవసరాన్ని తీర్చిన వాలీబాబూ కాదు అవసరాల బాబు అని ఎస్ ఎం సి చైర్మన్ గుర్లింక చిన్న కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ దేశంశెట్టి నాగరత్న కుమారి .శిరంగు బాబు ఆకేటి పెద్ద .కోల్లపల్లి గోపి కరాటం రాము. గుర్లింక వెంకన్న బాబు. మంచెం బాబ్జి .గోలకోటి తాతాజీ జంపన సుమన్ వర్మ. ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ భాగ్యలక్ష్మి.మధు . ప్రసాదు అనుపమ జయలక్ష్మిఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

## వైఎస్ జార్జిరెడ్డి వర్ధంతి వేడుకలు

**వర్ధంతి వేడుకల్లో పాల్గొన్న వైయస్ విజయమ్మ**

**ప్రజాభూమి,పులివెందుల**



దివంగత మహానేత వైఎస్సార్ సోదరుడు దివంగత వైఎస్ జార్జిరెడ్డి 26వ వర్ధంతి వేడుకలు ఆదివారం పులివెందులలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పట్టణంలోని డిగ్రీ కళాశాల రోడ్డులో ఉన్న వైఎస్సార్ సమాధుల తోటలో వైఎస్ జార్జి రెడ్డి ఘాట్ వద్ద మాజీ ఎమ్మెల్యే వైఎస్ విజయమ్మ, జార్జిరెడ్డి సతీమణి, వైఎస్ సుధీకర్ రెడ్డి, జనార్ధన్ రెడ్డి తో పాటు ఇతర కుటుంబ సభ్యులు ఆయన సమాధికి పూలమాలలువేసి నివాళు లర్పించారు. అనంతరం ఫాదర్లచే ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు

## దేశ రక్షణలో సైనికులు, మాజీ సైనికుల త్యాగాలు వెలకట్టలేనివి

**జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్**



**ఆదివారం ఉదయం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో సాయుధ దళాల పతాక నిధికి తన వంతు విరాళాన్ని హుండిలో వేసి సాయుధ దళాల పతాక దినోత్సవ వేడుకలను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్**

**–ఆర్మీ, ఎయిర్ ఫోర్స్, నావికాదళం సాయుధ దళాల పతాక నిధికి విరివిగా విరాళాలు అందించండి: జిల్లా కలెక్టర్..**

**– : జిల్లాలో అర్హులైన మాజీ సైనికులకు, అమరులైన సైనిక కుటుంబాలకు భూ పంపిణీ కోసం చర్యలు చేపట్టాం..**

**ప్రజా భూమి, అనంతపురం ప్రతినిధి**

దేశ రక్షణలో సైనికులు, మాజీ సైనికుల త్యాగాలు వెలకట్టలేనివని జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ పేర్కొన్నారు. ఆదివారం ఉదయం నగరంలోని జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో సాయుధ దళాల పతాక నిధికి తన వంతు విరాళాన్ని హుండిలో వేసి..సాయుధ దళాల పతాక దినోత్సవ వేడుకలను జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉమ్మడి జిల్లా సైనిక సంక్షేమ అధికారి పి.తిమ్మప్ప జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ కు పుష్పగుచ్ఛం అందించి, కలెక్టర్ చొక్కా జేబుపై గౌరవ సూచకంగా ఆర్మీ సాయిధ దళాల పతాక నిధి స్టికర్ ను అతికించారు. విరాళాన్ని అందించినందుకు, అర్హులైన మాజీ సైనికులకు భూమి కేటాయింపుకు చర్యలు చేపట్టినందుకు కలెక్టర్ కు ధన్యవాదాలు తెలిపారు. గత సంవత్సరం జిల్లాలో దాతల నుండి సాయిధ దళాల పతాక నిధికి 6.68 లక్షల విరాళాలను సేకరించామని జిల్లా సైనిక సైనిక సంక్షేమ అధికారి పి.తిమ్మప్ప కలెక్టర్ కు వివరించగా, అందరి సహకారంతో ఈ సంవత్సరం వీలయినంత అధిక మొత్తంలో సాయుధ దళాల పతాక నిధి విరాళాలను సేకరించాలని కలెక్టర్ ఆదేశించారు. ఆర్మీ, ఎయిర్ ఫోర్స్, నావికాదళం సాయుధ దళాల పతాక నిధికి విరివిగా విరాళాలు అందించాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లాలో అర్హులైన మాజీ సైనికులకు, అమరులైన సైనిక కుటుంబాలకు భూ పంపిణీ కోసం చర్యలు చేపట్టామని తెలిపారు. అంతకుముందు సాయుధ దళాల పతాక దినోత్సవ ర్యాలీని నగరంలోని ఆర్ట్స్ కళాశాల నుండి క్లాక్ టవర్ వరకు నిర్వహించి, విరాళాలను సేకరించారు. ఈ సందర్భంగా జిల్లా సైనిక సంక్షేమ అధికారి పి.తిమ్మప్ప మాట్లాడుతూ దేశ సరిహద్దుల రక్షణలో అహర్నిశలు ప్రాణాలు సైతం ఫణంగా పెట్టి దేశ సేవ చేస్తున్న సైనికులు, అమర జవాన్లు, మాజీ సైనికుల కుటుంబాలకు అండగా మేమున్నామని, పౌర సమాజం తమ వంతుగా సైనికులకు ఇచ్చే గౌరవ సూచనగా 1949 నుండి ప్రతి ఏటా డిసెంబర్ 7 న సాయుధ దళాల పతాక నిధి దినోత్సవాన్ని భారత రక్షణ శాఖ (కేంద్రీయ సైనిక్ బోర్డు) , రాష్ట్ర సైనిక సంక్షేమ శాఖలు నిర్వహిస్తున్నాయని, సైనికుల స్ఫూర్తి తో ఎన్సీసీ, ఎన్ఎస్ఎస్ యువత సైన్యంలో చేరాలని, దేశ సేవ చేయాలని కోరారు. మన సైనికులు, అమర వీరులకు, మాజీ సైనికులకు మన రాష్ట్ర ప్రభుత్వం, సైనిక సంక్షేమ శాఖ అండగా ఉంటోందని, ఇటీవల ఆపరేషన్ సింధూర్ లో అమరుడైన శ్రీ సత్య సాయి జిల్లా గోరంట్ల మండలం కల్లి తండా అగ్నివీర్ స్వర్గీయ మూడ్ మురళి నాయక్ తల్లి తండ్రులకు మన రాష్ట్ర ప్రభుత్వం తరపున 50 లక్షల రూపాయల ఆర్థిక సహాయాన్ని, 5 ఎకరాల భూమిని, 300 ల చదరపు గజాల ఇంటి స్థలాన్ని రాష్ట్ర ప్రభుత్వం బీసీ సంక్షేమ శాఖ మంత్రి శ్రీమతి సవితమ్మ అందజేశారని ఉమ్మడి జిల్లా సైనిక సంక్షేమ అధికారి వివరించారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వ నిధులతో మురళి నాయక్ సమాధిని పాల రాతితో నిర్మించామని, సమాధి వరకు రూ 16 లక్షలతో సిమెంట్ రోడ్డును శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ వేయించారని, పుట్టపర్తిలో మురళి నాయక్ విగ్రహ ఏర్పాటుకు సైనిక సంక్షేమ శాఖ చర్యలు చేపట్టిందని వివరించారు. ర్యాలీలో ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ డా.పద్మశ్రీ, మాజీ సైనికుల సంఘం నాయకులు విశ్వేశ్వర రావు, వీర్ నారీలు పాల్గొని సాయుధ దళాల పతాక నిధికి విరాళాలను అందించారు. అలాగే హరే రామ హరే కృష్ణ భక్తుడు రవిశంకర్ పది వేల రూపాయల విరాళం చెక్కును అందజేశారు. పలువురు మాజీ సైనికులు, ఎన్సీసీ, ఎన్ఎస్ఎస్ విద్యార్థులు, సిబ్బంది గిరీశ్, బాబా ఫక్రుద్దీన్, అమరనాథ్, అనిల్, రమాదేవి ర్యాలీలో పాల్గొన్నారు.

## పంపనూరును రాష్ట్రంలోనే ప్రసిద్ధ పుణ్యక్షేత్రంగా మారుద్దాం

**ఆలయ నూతన కమిటీ ప్రమాణస్వీకారోత్సవంలో ఎమ్మెల్యే పరిటాల సునీత**

**అట్టహాసంగా ఆలయ కమిటీ ప్రమాణస్వీకారం**

**30లక్షలతో సౌచాలయాల నిర్మాణానికి భూమి పూజ**

**క్షేత్ర అభివృద్ధి, భక్తుల సౌకర్యాలే మనకు ప్రధానమన్న ఎమ్మెల్యే సునీత**



**ప్రజా భూమి, ధర్మవరం**

ఆత్మకూరు మండలంలోని పంపనూరు సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయాన్ని రాష్ట్రంలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రంగా మారుద్దామని.. రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత పిలుపునిచ్చారు. పంపనూరు ఆలయ నూతన పాలక మండలి ప్రమాణస్వీకారోత్సవం ఆదివారం అట్టహాసంగా సాగింది. ఈ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే పరిటాల సునీత ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా ఆలయానికి వచ్చిన ఎమ్మెల్యేకు అర్చకులు, అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం ఆమె సుబ్రహ్మణ్యేశ్వర స్వామి, మంజునాథ స్వామి, పార్వతి దేవి అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆ తర్వాత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి పల్లకి సేవలో పాల్గొన్నారు. ఆలయ ఆవరణానికి సమీపంలో 30లక్షల స్వచ్ఛభారత్ మిషన్ నిధులతో



22 సౌచాలయాల (మరుగుదొడ్ల) నిర్మాణానికి భూమి పూజ చేశారు. అనంతరం ఆలయ నూతన పాలక మండలి ప్రమాణ స్వీకారంలో పాల్గొన్నారు. ఛైర్మన్ గా వేణుగోపాల్ రెడ్డి, ఇతర సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత నూతన పాలక మండలి సభ్యులు శుభాకాంక్షలు తెలియజేశారు. ఆలయ ఛైర్మన్ స్థానం కోసం, స్వామికి సేవ చేయాలన్న ఉద్దేశ్యంతో ఎంతో మంది పోటీ పడ్డారన్నారు. కానీ మొదటి నుంచి స్థానికుడైన వేణుగోపాల్ రెడ్డికి ఈ అవకాశం కల్పించాలనుకున్నామన్నారు. సుబ్రహ్మణ్యస్వామి అంటే అందరికీ భక్తితో పాటు భయం కూడా ఉందన్నారు. స్వామి ఎంతో మహిమగల దైవం అన్నది ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదన్నారు. ఆలయ అభివృద్ధికి నూతన పాలక మండలి సభ్యులు చిత్తశుద్ధితో బాధ్యతగా పని చేయాలని సూచించారు. ఈ అవకాశం చాలా తక్కువ మందికి వస్తుందని.. మీ హయాంలో ఆలయ అభివృద్ధి బాగా జరగాలన్నారు. ఇక్కడికి వచ్చే వేలాది మంది భక్తులకు త్వరగా దర్శనం కావడంతో పాటు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాల్సిన బాధ్యత మీపై ఉందన్నారు. వేలాది మంది భక్తులకు అన్నదాన కమిటీ వారు భోజనం పెట్టడం ఒక గొప్ప కార్యక్రమం అన్నారు. ఆ కమిటీ సభ్యులకు పూర్తిగా సహకరించాలన్నారు. గతంలో తాను మంత్రిగా ఉన్న సమయంలోనే ఇక్కడ పెద్ద ఎత్తున అభివృద్ధి జరిగిందన్నారు. ఇప్పుడు 30లక్షలతో సౌచాలయాల నిర్మాణం కూడా ప్రారంభించామన్నారు. ఆలయ అభివృద్ధికి రూ. 14.50కోట్లు కావాలని అంచనా వేశారన్నారు. ఈ నిధుల కోసం ముఖ్యమంత్రితో పాటు దేవాదాయశాఖ మంత్రి, ఇతర అధికారుల వద్దకు వెళ్దామని.. అంతా కలసి ఒక ప్రణాళిక ప్రకారం ముందుకెళ్దామన్నారు. పంపనూరు బస్టాండ్ దగ్గర 6టాయిలెట్స్ నిర్మాణానికి మరియు శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానం భక్తుల సౌకర్యార్థం మరో 12 టాయిలెట్స్ నిర్మాణానికి అంచనాలు తయారు చేశామన్నారు. రాష్ట్రంలోనే ఈ క్షేత్రం గురించి అంతా చెప్పుకునే విధంగా ఆలయాన్ని తీర్చిదిద్దుదామని ఎమ్మెల్యే సునీత పిలుపునిచ్చారు..

## ఆలూరులో బీసీలందరినీ బిజెపి వెన్నంటే నడిపిస్తా ..!

**– బిజెపి జిల్లా అధ్యక్షుడు రామకృష్ణ జన్మదిన వేడుకల్లో గుమ్మనూరు నారాయణ**



**ప్రజాభూమి ప్రతినిధి, ఆలూరు:**

ఆలూరులో బీసీ సామాజిక వర్గానంతటిని బిజెపి వెన్నంటే నడిపిస్తానని ఆలూరు మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ గుమ్మనూరు నారాయణ పేర్కొన్నారు. ఈ మేరకు కర్నూలు జిల్లా ఆలూరులో బిజెపి జిల్లా అధ్యక్షుడు రామకృష్ణ జన్మదిన వేడుకలు బిజెపి నియోజకవర్గ నాయకురాలు గుమ్మనూరు కమలమ్మ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి గుమ్మనూరు నారాయణ మాట్లాడుతూ తాను ఇప్పటివరకు ఏ పార్టీలో పనిచేసిన పార్టీ అభివృద్ధికి, బలోపేతానికి కృషి చేశానే తప్ప స్వార్థప్రయోజనం ఏనాడు ఆశించలేదన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ దేశ అభివృద్ధికి, పురోగతికి ఎన్నో సంస్కరణలు చేపట్టారన్నారు. ఈ కారణంగానే దేశం శరవేగంతో పురోగమిస్తోందన్నారు. అలాంటి నాయకుడి కొనసాగుతున్న బిజెపి పార్టీలో తాను చేరడం తన అదృష్టంగా భావిస్తున్నానన్నారు. కర్నూలు జిల్లాలోనే ప్రప్రథమంగా ఆలూరు నియోజకవర్గంలో బిజెపి పార్టీకి బలమైన పునాదులు వేసి పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు. ఆలూరు నియోజకవర్గం లో బిసి సామాజిక వర్గం అధికంగా ఉందన్నారు. ఈ సామాజిక వర్గాన్ని ఏకతాటిపైకి తెచ్చి బిజెపి పార్టీ అభివృద్ధికి, బలోపేతానికి కృషిచేసి బీసీ సామాజిక వర్గం అంతా బిజెపి వెన్నంటే ఉండేలా కృషి చేస్తారని భరోసా ఇచ్చారు.

**కర్నూలు జిల్లాలో బిజెపికి మంచి రోజులు:**కర్నూలు జిల్లాలో బిజెపికి మంచి రోజులు వస్తున్నాయని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు రామకృష్ణ పరమహంస పేర్కొన్నారు. ఈ మేరకు కర్నూలు జిల్లా ఆలూరు నియోజకవర్గం కేంద్రంలో బిజెపి నియోజకవర్గ నాయకురాలు గుమ్మనూరు కమలమ్మ ఆధ్వర్యంలో రామకృష్ణ జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రామకృష్ణ మాట్లాడుతూ కర్నూలు నగరంలో గౌరీ గోపాల్ ఆస్పత్రి ఎదురుగా ఈనెల 15వ తేదీన మాజీ ప్రధాని వాజ్పేయి అటల్ బిహారీ విగ్రహ ఏర్పాటు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించనున్నామన్నారు. ఈ కార్యక్రమానికి కేంద్రం నుండి అమిత్ షా, బండి సంజయ్ లను ఆహ్వానించనున్నామన్నారు. అలాగే ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖా గుప్తా కూడా వచ్చే అవకాశం ఉందన్నారు. కర్నూలు జిల్లాలో రానున్న రోజుల్లో బిజెపి పార్టీకి మంచి రోజులు వస్తున్నాయని అందులోను బలమైన బీసీ సామాజిక వర్గం నుండి వచ్చిన గుమ్మనూరు నారాయణ లాంటి యువకిశోరాలతో పార్టీ మరింత బలోపేతం అవుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వాజ్పేయి విగ్రహ ఏర్పాటు కమిటీ సభ్యులు రమేషయ్య, బిజెపి జిల్లా కార్యదర్శి సీనప్ప యాదవ్, జిల్లా ఉపాధ్యక్షుడు వెంకటరమణ, ఆలూరు మండల కన్వీనర్ బసవరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అయ్యప్ప ఆలయంలో అఖండ భజన

**ప్రజాభూమి, హిందూపురం టౌన్**



హిందూపురం పట్టణంలో బెంగుళూరు రోడ్డులో వెలసిన అయ్యప్ప స్వామి ఆలయంలో ఆదివారం అఖండ భజన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో వెలసిన మూల విరాట్ అయ్యప్ప స్వామి విగ్రహాన్ని వివిధ రకాల పుష్పాలు, ఆభరణాలతో ప్రత్యేకంగా అలంకరించారు. ఇందులో భాగంగా రమేష్ కుమార్ మాట్లాడుతూ, అయ్యప్ప స్వామి పూజ అంటే హరిహరసుతుడైన అయ్యప్పను స్తుతించే విధానం, ఇందులో ముఖ్యంగా దీక్షలో ఉన్న భక్తులు 'స్వామియే శరణం అయ్యప్ప' అంటూ మాల ధరించి, నియమాలను పాటిస్తూ, శబరిమల యాత్రకు సిద్ధమవుతారని పేర్కొన్నారు. ఈ పూజలో గణపతి పూజ, పంచ ప్రాణ పూజ, ధూపం, దీపం, నైవేద్యం, తాంబూలం సమర్పించడం ప్రధానం, దీనికి సంపూర్ణ పూజా విధానం, పడి పూజ వంటివి ముఖ్యమైన అంశాలుగా చెప్పారు. అయ్యప్ప మాలధారులు చేసే ముఖ్యమైన పూజలలో పడి పూజ ఒకటని తెలియజేశారు. మహా మంగళహారతి అనంతరం భక్తులకు తీర్థప్రసాద వినియోగం, అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గురుస్వామి రవితాకూర్, ప్లేట్ వెంకటేష్, జయప్ప, తిరుమలేశ్, శ్రీరాములు, శ్రీకాంత్, కొండయ్య, సంజీవ, నరసింహులు, దాతలు పుల్లారెడ్డి, సంతేబిదనూరు శ్రీరాములు, నారాయణప్ప, భక్తాదులు పాల్గొన్నారు..

## శ్రీ సత్యసాయి జిల్లా బీజేపీ కిసాన్ మోర్చా అధ్యక్షుడిగా సోమల ప్రకాష్ నాయుడు నియామకం

**పట్టణ-మండల స్థాయిల నుండి రాష్ట్ర హోదాల దాకా ఎదుగుతూ విశ్వాసం చాటుకున్న నేతకు కీలక బాధ్యతలు**

**ప్రజాభూమి, ముదిగుబ్బ**



పుట్టపర్తి భారతీయ జనతా పార్టీ శ్రీ సత్యసాయి జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షుడిగా ముదిగుబ్బకు చెందిన యువ, దృఢ సంకల్ప నాయకుడు సోమల ప్రకాష్ నాయుడు నియమితులయ్యారు. ఆదివారం పుట్టపర్తి బీజేపీ కార్యాలయంలో జరిగిన ప్రత్యేక సమావేశంలో జిల్లా బిజెపి అధ్యక్షులు జిఎం శేఖర్ ఆయనకు అధికారికంగా నియామక పత్రాన్ని అందజేశారు. పార్టీ శ్రేణుల్లో పట్టణ, మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిల వరకూ పలు కీలక బాధ్యతలతో ఎదుగుతూ, విశ్వాసం, క్రమశిక్షణలను నిలబెట్టుకున్న నాయకుడిగా సోమల ప్రకాష్ నాయుడిని పార్టీ పెద్దలు అభివర్ణించారు. ఆయన సేవా దృక్పథం, వ్యవసాయ రంగంపై అవగాహన, పార్టీ బలోపేతంలో చేసిన కృషి పరిగణనలోకి తీసుకుని ఈ కీలక పదవి అప్పగించినట్లు నేతలు తెలిపారు.

**"రైతు సంక్షేమమే మా లక్ష్యం" ు నూతన జిల్లా అధ్యక్షుడు ప్రకాష్**

నియామకం అనంతరం ప్రసంగించిన సోమల ప్రకాష్ నాయుడు మాట్లాడుతూ... "మా మీద నమ్మకం ఉంచి ఈ బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర నాయకులు పివిఎన్ మాధవ్, మంత్రి సత్యకుమార్ యాదవ్, మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కుమారస్వామి, జిల్లా అధ్యక్షుడు జిఎం శేఖర్, మాజీ ఎమ్మెల్యే పార్థసారథి కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను." అదే విధంగా, జిల్లా రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని, రైతు సంక్షేమం భాజపాకు ప్రథమ ప్రాధాన్యమని పేర్కొన్నారు. అలాగే గ్రామ స్థాయి నుంచి మండల స్థాయి వరకు బీజేపీని మరింత బలపడేలా కార్యకర్తలతో కలిసి పనిచేస్తానని ఆయన స్పష్టం చేశారు.

**పార్టీ శ్రేణుల్లో ఆనందం...**

కొత్త జిల్లా అధ్యక్షుడిగా సోమల ప్రకాష్ నాయుడు బాధ్యతలు స్వీకరించడంతో మండలాలు, గ్రామాల నుంచి భారీ సంఖ్యలో బీజేపీ కార్యకర్తలు సమావేశానికి హాజరై సంబరాలు జరుపుకున్నారు. ముదిగుబ్బ మండల బిజెపి నాయకులు పసుపులేటి వెంకటేష్, జాస్తి అశోక్ కుమార్, శివకుమార్, మధుసూదన తదితరులు సమావేశంలో పాల్గొన్నారు.ప్రకాశ్ నాయుడు నియామకంతో జిల్లా బీజేపీ కిసాన్ మోర్చాలో కొత్త ఉత్సాహం నెలకొన్నట్లు పార్టీ శ్రేణులు అభిప్రాయ పడ్డాయి.

## ఐచర్ వాహనం దగ్ధం.

**ప్రజాభూమి, పుట్లూరు.**



పుట్లూరు మండలంలోని కొండాపురం గ్రామం వద్ద తెల్లవారుజామున ఐచర్ వాహనం దగ్ధమైన ఘటన చోటు చేసుకుంది. గజ్జల భాస్కర్ రెడ్డి వయస్సు 38, ఆజాద్ నగర్, అనంతపురం కు చెందిన ఐచర్ వాహనం AP39UQ 5989 అనంతపురం నుంచి విజయవాడ కు స్క్రాప్ టైర్స్ వేసుకొని వెళుతుండగా 7.12.2025 ఏ. కొండాపురం వద్ద సుమారు తెల్లవారుజామున 1.00 గంటకు అకస్మాత్తుగా వెనక క్యాబిన్ నుంచి మంటలు రాగా అప్పటికే బండి పూర్తిగా కాలిపోతూ ఉండగా డ్రైవర్ శ్రీధర్ అగ్నిమాపక సిబ్బంది కి సమాచారం అందివ్వడంతో అగ్నిమాపక సిబ్బంది వచ్చి మంటలు ఆర్పివేసారు, ఐచర్ వాహనాన్ని ఉదయం 11.30 గంటలకు పుట్లూరు స్టేషన్ తరలించినట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటనపై పుట్లూరు ఎస్ ఐ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## రాగాలతో రోగాలు నయం



**–అలరించిన కవి సమ్మేళనం, సంగీత విభావరి**

**ప్రజాభూమి, హిందూపురం టౌన్**

హిందూపురం పట్టణంలోని చిన్మయ పాఠశాలలో నిర్వహించిన కవి సమ్మేళనం, సంగీత విభావరి ఎంతో అలరించింది. మండల విద్యాధికారి డాక్టర్ ఎహెచ్ గంగప్ప ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ వ్యక్తిగత కార్యదర్శి వీరయ్య జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతపురం, కుప్పం, చిత్తూరు వివిధ ప్రాంతాల నుండి విచ్చేసిన కవులు తమ తమ కవితలను వెలిబుచ్చారు. సంగీత విభావరిలో కళాకారులు పాటలు పాడారు. హిందూపురం ఎంఈఓ గంగప్ప, కనగాలపల్లి ఎంఈఓ శ్రీదేవి, మలుగూరు ఉన్నత పాఠశాల హెచ్ఎం పద్మావతి, ఏఎస్ఐ మల్లేష్, శేఖర్ అకాడమీ శేఖర్ విద్యార్థులు పాటలు పాడారు. అభినవ అంబేద్కర్ గా తెలుగు పండితుల లక్ష్మీనారాయణ వేషధారణ ఎంతో ఆకట్టుకుంది. అదేవిధంగా వైష్ణవి శివతాండవం నృత్యం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. పాంచజన్య పాఠశాల విద్యార్థుల స్వాగతం పాటకు భరతనాట్యం అద్భుతంగా చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ జర్మన్ డిఈ రమేష్ కుమార్, వీరయ్య కళాకారులను ఉద్దేశించి మాట్లాడుతూ, రాగాలతో రోగాలు నయం చేసుకోవచ్చని పేర్కొన్నారు. కళలు రాజుల కాలం నుండి కూడా ప్రోత్సహించడం జరుగుతోందన్నారు. ఎంఈఓ గంగప్ప మాట్లాడుతూ, తెలుగు భాష గొప్పదనాన్ని, ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటి చెప్పి తెలుగు భాషకు వన్నెతెచ్చిన మహానటుడు నందమూరి తారకమ రామారావు ఇష్టపడ్డ ఊరు నందమూరి పురంలో ఈ కార్యక్రమాలు జరగడం ఎంతో సంతోషదాయకరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాంచజన్య పాఠశాల అధ్యక్షులు పాంజన్య శ్రీనివాసులు, ఉమర్ ఫరూక్ ఖాన్, కవులు నాగిరెడ్డి, ఆది, కుంచె శ్రీ, రఘురామయ్య, మనోహర్, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామిని దర్శించుకున్న చిలకం మధుసూదన్ రెడ్డి

**ప్రజాభూమి, ధర్మవరం**



ధర్మవరం పట్టణంలోని కేశవ నగర్ లో గల నూతన శ్రీ అయ్యప్ప స్వామి వారి గ్రామోత్సవ కార్యక్రమంలో జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. చిలకం మధుసూదన్ రెడ్డి అయ్యప్ప స్వామివారిని దర్శించుకున్నారు. గురుస్వామి డీజే విజయ్ కుమార్ చిలకం మధుసూదన్ రెడ్డి కుటుంబ సభ్యుల పేరు మీద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, క్షేమ సుఖాలుగా ఉండాలని కోరుకున్నాను అన్నారు. ఆలయ ప్రాంగణంలో ప్రసాదం స్వీకరించి భక్తులతో మమేకమయ్యారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## క్రీడలను ప్రోత్సహించడం అభినందనీయం

**–విజేతలకు బహుమతులు ప్రదానం**

**ప్రజాభూమి, హిందూపురం టౌన్**



క్రీడలు, క్రీడాకారులను ప్రోత్సహించేందుకు చౌళ్ళురు యువకులు ముందుకు రావడం అభినందనీయమని వక్తలు పేర్కొన్నారు. ఆదివారం హిందూపురం రూరల్ మండల పరిధిలోని చౌళూరు ప్రభుత్వ పాఠశాల ఆవరణలో యువ నాయకులు పి.బి. ప్రసన్న, పీబి మనీష్ కుమార్ ఆధ్వర్యంలో వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ సందర్భంగా పాల్గొన్న జట్ల మధ్య పోటీలను నిర్వహించారు. అనంతరం టోర్నమెంట్ విజేతగా జట్టుకు రూ. 6666/-, ద్వితీయ స్థానంలో నిలిచిన జట్టుకు రూ.4444/-, తృతీయ స్థానంలో నిలిచిన జట్టుకు రూ.2222/- నగదు బహుమతి అందజేశారు. రూపాయలు అందజేశారు. ఈ కార్యక్రమంలో చౌడూరు గ్రామ పెద్దలు, యువకులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## సీనియర్ జర్నలిస్టు కాలవ రమణకు ఘన నివాళి

**ప్రజాభూమి, హిందూపురం టౌన్**



హిందూపురం పట్టణానికి చెందిన సీనియర్ పాత్రికేయులు కాలవ రమణకు ఆదివారం ప్రెస్ క్లబ్ లో ఘనంగా నివాళు లర్పించారు. కాలవ రమణ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఈ సందర్భంగా జరిగిన సంతాప సభలో పాత్రికేయులు కాలవ రమణ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం వివిధ పత్రికల్లో కాలవ రమణ 30 ఏళ్లపాటు సేవలందించాలని సీనియర్ పాత్రికేయులు కొనియాడారు. కేవలం హిందూపురంలోనే కాకుండా ఉమ్మడి అనంతపురం జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో రమణ పని చేసి ప్రజా సమస్యల పరిష్కారానికి ఎంతో కృషి చేశారని పాత్రికేయులు గుర్తుచేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా పాత్రికేయులు పాల్గొన్నారు.

## ఎర్రదొడ్డి గంగమ్మ దేవాలయం ఈవో చోరికి పాల్పడిన ఘటనపై సీఎం సీరియస్

**సీఎం ఆదేశాలతో ఆలయ ఈవో మురళీ కృష్ణ సస్పెన్షన్**

**ఈవో మురళీకృష్ణ మీద కేసు నమోదు... అరెస్ట్**

**దేవాలయాల్లో తప్పుడు విధానాలకు పాల్పడితే కఠిన చర్యలని స్పష్టం చేసిన సీఎం.**



అమరావతి: సత్యసాయి జిల్లా కదిరి రూరల్ పరిధిలో గంగమ్మ గుడి లో ఆలయ ఈవోనే చోరీ చేసిన ఘటన పై ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఈవో మురళీకృష్ణ ను సస్పెండ్ చేస్తూ దేవాదాయ శాఖ ఆదేశాలు ఇచ్చింది. గుడిలో 5 కిలోల వెండి ఆభరణాలు, చీరలు సహా ఇతర విలువైన వస్తువులను అదే దేవాలయం ఈవో మురళీ కృష్ణ చోరి చేటస్తూ రెడ్ హ్యాండెడ్ గా దొరికి పోయాడు. ఆలయ ఈవోనే చోరికి పాల్పడిన ఘటనపై సీఎం చంద్రబాబు సీరియస్ అయ్యారు. ఈ ఘటనకు పాల్పడిన ఈవో మురళీ కృష్ణను సస్పెండ్ చేయాల్సిందిగా దేవదాయ అధికారులను ఆదేశించారు. ఈ మేరకు ఈవో మురళి కృష్ణ ను సస్పెండ్ చేస్తూ దేవాదాయ శాఖ ఉన్నత అధికారులు ఉత్తర్వులు ఇచ్చారు. అలాగే చోరికి ప్రయత్నించిన ఈవో మురళీకృష్ణపై కేసు నమోదు చేయాలని సీఎం ఆదేశించారు. స్థానిక దేవాదాయ శాఖ అధికారుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు..ప్రాథమిక విచారణలో చోరీ నిర్ధారణ కావడంతో అతన్ని అరెస్ట్ చేశారు. భక్తుల మనోభావాలు దెబ్బ తీసేలా వ్యవహరించిన వారిపై కఠినంగా చర్యలు తీసుకోవాలని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.

## రక్తదానం చేద్దాం..ప్రాణ దాతలువుదాం..

ప్రజాభూమి ప్రతినిధి – కోట



తిరుపతి జిల్లా కోట మండలం విద్యానగర్ లో ఎం.వి.రావు. ఫౌండేషన్. చైర్మన్ ముప్పవరపు లీలా మోహన్ కృష్ణ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. విద్యా ప్రదాత స్వర్గీయ ముప్పవరపు.వెంకటేశ్వరరావు మరియు ముప్పవరపు.ఆదిలక్ష్మి



జ్ఞాపకార్థం ఎం.వి.రావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో మిస్టర్ కార్ వాష్ సెంటర్ వద్ద రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని మేడిపల్స్ రక్తనిధి కేంద్రం ఇంచార్జ్ ఎం.సురేష్, పలగాటి.సాయి రెడ్డి ప్రారంభించారు. ముప్పవరపు. వెంకటేశ్వరరావు, ముప్పవరపు ఆదిలక్ష్మి చిత్రపటాలకు పూలమాల వేసి జ్యోతి చేసి నివాళులర్పించారు. డిసెంబర్ 7న భారత సైనిక దళాల పతాక దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈ రక్తదాన శిబిరం ఏర్పాటు చేశామని దేశ వ్యాప్తంగా ఉన్న భారతదేశ సైనికులకు కొవ్వొత్తులు వెలిగించి నివాళులర్పించారు. దేశ రక్షణలో సైనికుల పాత్ర ఎంతో కీలక మని అమర జవాన్లకు రక్తదాతలు జోహార్లు అర్పించారు. మాతృభూమి కోసం తమ ధన మాన ప్రాణాలు పణంగా పెట్టిన వీర జవాన్ లందరికీ వేల వందనాలని కొనియాడారు. అనంతరం రక్తదాతల నుంచి గూడూరు పట్టణానికి చెందిన మేడి పల్స్ రక్తనిధి కేంద్రం వారు రక్తాన్ని సేకరించారు. రక్తదాతలకు సర్టిఫికేట్ తో పాటు మెడిపల్స్ కిట్ జ్యూస్ పండ్లు బిస్కెట్ తో పాటు ఫ్లాస్కోను రక్తదాతలకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముప్పవరపు.లీలా మోహన్ కృష్ణతో పాటు కార్యదర్శి ఎం.విజయలక్ష్మి, వేమారెడ్డి.షనీల్ రెడ్డి, పలగాటి.సాయిరెడ్డి రక్త దాతలు మెడిపల్స్ సిబ్బంది పాల్గొన్నారు...

## తిరుపతి జిల్లా వైసీపీ సంస్థాగత కార్యదర్శిగా కె తిరువేంగడం

ప్రజాభూమి ప్రతినిధి నారాయణ వనం

తిరుపతి జిల్లా వైసీపీ సంస్థాగత కార్యదర్శిగా నారాయణవనం మండలం తిరువత్యం పంచాయతీకి చెందిన వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు కే తిరువేంగడం ను వైయస్సార్ సిపి అధిష్టానం నియమించింది. ఈ సందర్భంగా వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు కె తిరువేంగడం మాట్లాడుతూ పార్టీ నాపై నమ్మకం ఉంచి తిరుపతి జిల్లా వైసీపీ సంస్థాగత కార్యదర్శిగా నియమించినందుకు వైఎస్ఆర్సిపి రాష్ట్ర అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డిగారికి, తిరుపతి జిల్లా అధ్యక్షులు కరుణాకర్ రెడ్డిగారికి, మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి గారికి, ఎంపీ మిథున్ రెడ్డి గారికి, సత్యవేడు నియోజకవర్గ నూకతోటి రాజేష్ గారికి, మండల వైయస్సార్సీపి అధ్యక్షులు సొరకాయలు, ఎంపీపీ దివాకర్ రెడ్డి, వైఎస్ఆర్సిపి ఉమ్మడి జిల్లా క్రియాశీలక కార్యదర్శి రాజేష్ కిరణ్ లకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. నాపై నమ్మకం తో పార్టీ బాధ్యతలు అప్పగించడంతో సత్యవేడు నియోజకవర్గంలో వైయస్సార్సీపి పార్టీ బలోపేతం కోసం నిరంతరం కృషి చేస్తానని అన్నారు.

## గ్రామాభివృద్ధికి అక్షర జూనియర్ కళాశాల విద్యార్థుల సేవ

### -ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరంలో భాగంగా నాగలాపురం మండలం ఎస్ఎస్ పురం గ్రామంలో గుంతల పూడిక

ప్రజాభూమి ప్రతినిధి – నాగలాపురం



నాగలాపురం మండలంలోని ఎస్ఎస్ పురం గ్రామంలో రహదారులపై ఏర్పడిన అతిపెద్ద గుంతలను శుభ్రపరిచి, గ్రావెల్ మట్టి వేసి పూడ్చే సేవా కార్యక్రమాన్ని అక్షర జూనియర్ కళాశాల విద్యార్థులు ఆదివారం నిర్వహించారు. జాతీయ సేవా పథకం ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిర కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు సామాజిక సేవలో భాగస్వాములయ్యారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ప్రేమ్ కుమార్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ జి. ఉదయ్ కుమార్, అధ్యాపకులు ఢిల్లీ, కార్తీక్ పర్యవేక్షించారు. గ్రామ ప్రజలకు ఉపయోగపడే పనుల్లో విద్యార్థులు ముందంజ వేయడం ప్రశంసనీయం అని నిర్వాహకులు పేర్కొన్నారు.

## పారిశుధ్యానికి నోచుకోని పంచాయతీ

**-పంచాయితీ అభివృద్ధిని గాలికి వదిలిన అధికారులు**
**-నెలలు గడుస్తున్న పారిశుధ్యానికి నోచుకోని పంచాయతీ**
**-అంటు రోగాలకు బొట్టు పెట్టి మరి ఆహ్వానిస్తున్నారు.**
**-పిల్లలు పెద్దలుతీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్న సరే పట్టించుకునే దిక్కు లేదు.**
**-పంచాయతీ ప్రభుత్వ అధికారులుపట్టించుకోరు. పొర్లు దండాలు పెట్టిన కనికరించరు**

ప్రజాభూమి ప్రతినిధి – వరదయ్యపాలెం

తిరుపతి జిల్లా తొండంబట్టు పంచాయతీ తొండంబట్టు గ్రామంలో పారిశుధ్య సమస్య తీవ్ర రూపం దాలుస్తోంది.



గ్రామంలోని ముఖ్య రహదారులు, కాలనీలలో మురుగు నీరు పోయేటందుకు కాలువలు లేకపోవడంతో మురుగు నీరు నేరుగా రోడ్ల పైకి వస్తోంది. ఇదే పరిస్థితిలో ప్రజలు రోజూ మురుగు నీటిని తొక్కుకుంటూ నడవాల్సి వస్తోంది. ఈ మురుగు నీటి వల్ల స్కూల్ కి పోయే పిల్లలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. గ్రామస్తులు వెల్లడించిన వివరాల ప్రకారం, పలుమార్లు అధికారులు, పంచాయతీ కార్యాలయానికి ఫిర్యాదులు చేసినా సమస్య పరిష్కారం కాలేదు. చిన్న పిల్లలు, వృద్ధులు ప్రతి రోజూ ప్రమాదంలో నడుస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మురుగు నీరు నిల్వ వల్ల దోమల పెరుగుదల, దుర్వాసన, వ్యాధుల వ్యాప్తి ప్రమాదం పెరుగుతుందని ప్రజలు భయపడుతున్నారు. గ్రామానికి శాశ్వత మురుగు కాలువలు, డ్రైనేజీ నిర్మాణం అత్యవసరం అని గ్రామస్తులు కోరుతున్నారు. ప్రజల ఆరోగ్యం, పర్యావరణ శుభ్రత కోసం వెంటనే చర్యలు తీసుకొని సరైన పారిశుధ్య సౌకర్యాలు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని స్థానికులు వాపోతున్నారు...

## నిర్విరామంగా ముఖ్యమంత్రి సహాయ నిధి

ప్రజాభూమి ప్రతినిధి - గూడూరు టౌన్



తిరుపతి జిల్లా గూడూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు గూడూరు నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ పాశం.సునీల్ కుమార్ ఆధ్వర్యంలో ఆదివారం కోట మండలంలోని ముఖ్యమంత్రి సహాయ నిధి కింద 35 చెక్కులను కోట మండల లబ్ధిదారులకు ఎమ్మెల్యే అందించారు. అనారోగ్యంతో బాధపడుతూ..చికిత్స చేసుకుని ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన 23 లక్షల 74 వేల 944 రూపాయలు. 35 చెక్కులను పంపిణీ చేసిన గూడూరు



నియోజకవర్గ శాసనసభ్యులు పాశిం సునీల్ కుమార్. ఈ సందర్భంగా తిరుపతి జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్.జలీల్ అహ్మద్ మాట్లాడుతూ..తెలుగుదేశం పార్టీ అధికారంలో వచ్చినప్పటి నుంచి ముఖ్యమంత్రి సహాయ నిధి కార్యక్రమం నిర్విరామంగా కొనసాగుతూనే ఉందని అని అన్నారు. ఈ సమావేశంలో లబ్ధిదారుల వివరాలు ప్రకటించారు. కోట మండలం నుంచి నేదురమల్లి.స్వరూప, నెల్లూరు పల్లి కొత్తపాలెం గ్రామం, 20000/- రూపాయలు. ఉల్లిపాయల. మల్లికార్జున, కేశవరం గ్రామం, 25000/- రూపాయిలు, ఎంబేటి.నాగార్జున, కొక్కుపాడు గ్రామం, 30785/- రూపాయలు. కర్లపూడి.ఆదమయ్య, తిన్నెపూడి గ్రామం, 41084/- రూపాయలు. రాయపు.ఉషా, కోట గ్రామం, 37292/- రూపాయలు, కోరపాటి రామనాయుడు, మద్దాలి గ్రామం, 42200/- రూపాయిలు, మండపాటి. శ్రీలక్ష్మి, వెంకన్నపాలెం గ్రామం, 27114/- రూపాయలు. ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ.. అనారోగ్యంతో బాధపడుతూ ఎంతో ఖర్చుతో కూడిన చికిత్స చేయించుకోవటం కోసం ఎమ్మెల్యేని సహాయం కోసం అడిగితే అడిగిన వెంటనే ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా తమకు ఆర్థిక సహాయం అందజేశారని ఎమ్మెల్యే చేసిన సహాయం ఎప్పటికీ మర్చిపోమని ఈ సందర్భంగా సునీల్ కుమార్ కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కోట మండల టీడీపీ అధ్యక్షులు పలగాటి.భాస్కర్ రెడ్డి, టీడీపీ తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు జలీల్ అహ్మద్, పెన్నక్కి చెరువు ఆయకట్టు అధ్యక్షులు మోహన్ రెడ్డి, వెంకన్నపాలెం సర్పంచ్ మధు యాదవ్, తదితరులు పాల్గొన్నారు...

## సంక్షేమ బోర్డును పునరుద్ధరించి భవన నిర్మాణ కార్మికులను ఆదుకోవాలి -ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి రాధాకృష్ణ

### -వర్షాల కారణంగా ఉపాధి కోల్పోయిన బిల్డింగ్ కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలి

### - భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కత్తి రవి

ప్రజాభూమి ప్రతినిధి – శ్రీకాళహస్తి టౌన్




భవన నిర్మాణ సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలని భవన నిర్మాణ కార్మికుల సంక్షేమాన్ని కూటమి ప్రభుత్వం పట్టించుకోవాలని భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కత్తి.రవి డిమాండ్ చేశారు. స్థానిక శ్రీకాళహస్తి పట్టణంలో బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నియోజకవర్గ మహాసభ రమేష్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు కత్తి.రవి ఏఐటీయూసీ ఏరియా కార్యదర్శి తొండు మల్లికార్జున్ సిపిఐ ఏరియా కార్యదర్శి జనమాల.గురవయ్య సిపిఐ పట్టణ కార్యదర్శి రొద్ద గోపి మాట్లాడుతూ..గత వారం రోజులుగా తుఫాన్ కారణంగా బిల్డింగ్ కార్మికులు ఉపాధి కోల్పోవడం జరిగిందని కూటమి ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. భవన నిర్మాణ కార్మికులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇన్సూరెన్స్, చట్టాల పై అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరు లేబర్ గుర్తింపు కార్డు, ఈ శ్రమ్ పోర్టల్ లో నమోదు చేసుకోవాలని సూచించారు. రాష్ట్రంలో గతంలో వైసిపి ప్రభుత్వం నేడు టీడీపీ ప్రభుత్వాలు భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డులోని నిధులను ఇతర అవసరాలకు మళ్లించి వాడుకున్నారని తీవ్రంగా విమర్శించారు. దారి మళ్ళిన నిధులను తిరిగి సంక్షేమ బోర్డుకు జమ చేయాలని కోరారు. భవన నిర్మాణ కార్మిక సంక్షేమ చట్టాన్ని నిర్వీర్యం చేశారని మండి పడ్డారు. భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కారం కాలేదని 40 వేలకు పైగా రాష్ట్రంలో పెండింగ్ క్లైములు పరిష్కారానికి నోచుకోకుండా ఉన్నాయని తెలిపారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు భవన నిర్మాణ కార్మిక సంక్షేమ చట్టాన్ని తిరిగి పునరుద్ధరించాలని తెలిపారు. పెండింగ్ క్లైములును వెంటనే పరిష్కరించాలని, భవన నిర్మాణ కార్మికుల పిల్లల చదువులకు, పెళ్లిళ్లకు ప్రసవాలకు అందివ్వాల్సిన డబ్బులు ఇవ్వాలని త్వరితగతిన లబ్ధిదారులకు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో దివాకర్, సురేష్, రవికుమార్, రమేష్, గురవయ్య, రమణయ్య, భవన నిర్మాణ కార్మికులు, తదితరులు పాల్గొన్నారు...

## వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అట్టహాసంగా కోటి సంతకాల సేకరణ

- చంద్రగిరి నియోజకవర్గం నుంచి భారీగా తరలి వచ్చిన పార్టీ నేతలు, కార్యకర్తలు
- చంద్రగిరి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెవిరెడ్డి.మోహిత్ రెడ్డి

ప్రజాభూమి ప్రతినిధి – చిన్నగొట్టిగల్లు




తిరుపతి జిల్లా చిన్నగొట్టిగల్లు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కోటి సంతకాల సేకరణ పాల్గొన్న చంద్రగిరి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెవిరెడ్డి.మోహిత్ రెడ్డి. ఈ చెవిరెడ్డి.మోహిత్ రెడ్డి మాట్లాడుతూ..ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ప్రైవేట్ పరం చేయడాన్ని వ్యతిరేకిస్తూ పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు. జగనన్న తీసుకు వచ్చిన ప్రతి సంక్షేమ కార్యక్రమాన్ని సీఎం చంద్రబాబు క్రెడిట్ చోరీకు పాల్పడుతున్నారు. ప్రభుత్వ నిధులతో నిర్మించిన మెడికల్ కాలేజీలతో పాటు వాటికి అనుబంధంగా వచ్చే ఆసుపత్రులను పి.పి.పి పేరుతో ప్రవేట్ వ్యక్తులకు కట్టపెడుతున్నాడు అని అన్నారు. కమీషన్ల కోసం పేద ప్రజల గొంతునులిమి చంపేస్తున్న



ప్రభుత్వానికి రోజులు దగ్గరపడ్డాయి. పేదల కోసం కట్టించిన మెడికల్ కాలేజీలను ప్రయివేటు పరం చేస్తున్న ఇంతటి దౌర్భాగ్య సీఎం దేశంలో ఎక్కడైనా ఉంటాడా అని అడుగుతున్నా.. అని అన్నారు. ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ప్రవేట్ పరం చేయడం పై చంద్రబాబు నాయుడు పుట్టిన చంద్రగిరి నుంచే ఒక లక్షా పదహారు వేల మంది సంతకం చేసి వ్యతిరేకించారు. దీన్ని బట్టి ప్రజా వ్యతిరేకత ఎంత ఉందో రాష్ట్రానికి తెలియజేస్తున్నాం. ప్రజా నాయకుడు చెవిరెడ్డి.భాస్కర్ రెడ్డిని జైల్లో పెట్టేశాం, 175 రోజులుగా ఆయనను బయటకు రానీయకుండా చేశామని కొంత మంది పచ్చపార్టీ నేతలు సంతోష పడుతున్నారు. ఆయన జైల్లో ఉండే ప్రతి రోజు ప్రజలు మీకు చరమగీతం పడటానికి దగ్గరపడుతున్న రోజుగా గుర్తుంచుకోవాలని హెచ్చరిస్తున్నా..అని అన్నారు. నకిలి మద్యం కేసులో ఎలాంటి సంబంధంలేని మాజీ మంత్రి జోగి రమేష్‌ను అడ్డగోలుగా అరెస్ట్ చేసి రాక్షస ఆనందం పొంతున్నారు. పిన్నెల్లి.రామకృష్ణ రెడ్డి, కాకాని గోవర్ధన్ రెడ్డి, మిథున్‌రెడ్డిలను తప్పుడు కేసులతో అరెస్ట్ చేశారు. జగనన్న నాయకత్వంలో కీలకంగా పనిచేసే వారందరినీ టార్గెట్ చేసి జైలులో నిర్భందిస్తున్నారు. మీరు చేసే చర్యలకు ప్రతి చర్య తప్పని సరగా ఉంటుందన్న విషయాన్ని గుర్తుంచుకోవాలని హెచ్చరిస్తున్నా.. అని అన్నారు. మీ అవినీతి, అరాచకం, పేదలకు చేస్తున్న అన్యాయంను జగనన్న నాయకత్వంలో బలంగా జనంలోకి తీసుకువెళ్లడానికి జగనన్న సైన్యం సిద్ధంగా ఉందని చెప్పటానికి ఒక ఉదాహరణ కోటి సంతకాల ప్రజా ఉద్యమం. 2029 ఎన్నికల్లో ప్రజల మద్దతు, దేవుని ఆశీస్సులతో 175కు 160 సీట్లకు పైగా గెలిచితీరుతాం..ఆ గెలుపు చంద్రగిరి నుంచే మొదలవుతుంది. కోటి సంతకాల ప్రజా ఉద్యమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు, అభినందనలు తెలుపుకుంటున్నా..అని అన్నారు.

## 20 మంది విద్యార్థులను చితకబాదిన ఉపాధ్యాయుడు అరుణ్ కుమార్

### - విచక్షణ రహితంగా విద్యార్థులను పైపుతో కొట్టిన ఉపాధ్యాయుడు

### - మహోన్నతమైన స్థానాన్ని అపవిత్రము చేసిన ఉపాధ్యాయుడు అరుణ్ కుమార్

ప్రజా భూమి ప్రతినిధి ఓజిలి:-



గురు విష్ణు గురు బ్రహ్మ గురుదేవో మహేశ్వరః అనే వాక్యానికి అర్థం తెలియని ఉపాధ్యాయుడు ఎంతోమంది పిల్లలకు విద్యాబోధన చేసి తన బోధించిన విద్య ద్వారా ఎంతోమంది విద్యార్థిని విద్యార్థులు ఎన్నో ఉన్నత శిఖరాలకు వెళ్లాలని దృఢ సంకల్పంతో పిల్లల భవిష్యత్తు పూలపాటగా వేసే ఉపాధ్యాయులు ఉన్న ఈ రోజులలో తిరుపతి జిల్లా ఓజిలి మండలం ఏకలవ్య స్కూల్లో ఏడవ తరగతి చదువుతున్న 20 మంది విద్యార్థులను డ్రిప్ పైపుతో ఓ ఉపాధ్యాయుడు విచక్షణ రహితంగా చితకబాదిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఓజిలి మండలంలోని ఏకలవ్య గురుకుల పాఠశాలలో ఏడవ తరగతి చదువుతున్న విద్యార్థులు ఒక విద్యార్థి చేసిన పొరపాటుకు కోపోద్రికుడైన ఉపాధ్యాయుడు అరుణ్ కుమార్ డ్రిప్ పైపుతో 20 మంది విద్యార్థులను చితకబాదాడు. దీనితో విద్యార్థులకు దేహమంతా గాయాలయ్యాయి. ఆదివారం విద్యార్థులను చూసేందుకు వచ్చిన వారి తల్లిదండ్రులకు విషయం తెలియడంతో పాఠశాల వద్ద ఆందోళన వ్యక్తం చేశారు. ఉపాధ్యాయుడిని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం ఓజిలి పోలీస్ స్టేషన్లో ఉపాధ్యాయుడు అరుణ్ కుమార్ పై ఫిర్యాదు చేశారు. ఆమేరకు ఇచ్చిన ఫిర్యాదుపై దర్యాప్తు చేస్తున్నట్లు ఓజిలి ఎస్సై కుర్ర శ్రీకాంత్ తెలిపారు.

## విద్యార్థుల విజయ లక్ష్యంతో పల్లమాల పాఠశాలలో 100 డేస్ ప్రోగ్రాంను పరిశీలించిన అధికారులు

ప్రజాభూమి ప్రతినిధి – బుచ్చినాయుడు కండ్రిగ



తిరుపతి జిల్లా బి.ఎన్. కండ్రిగ మండలంలోని పల్లమాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న ఎస్, ఎస్సి విద్యార్థుల 100 డేస్ ప్రోగ్రామ్ మరియు ప్రత్యేక తరగతులను రెవెన్యూ అధికారి శ్రీదేవి మొదటి మండల విద్యా అధికారి, కె.రవీంద్రనాథ్ సందర్శించారు. విద్యార్థుల బోధన, అభ్యాస కార్యకలాపాలు, తరగతి గదుల నిర్వహణ, అధ్యాపకుల బోధన పద్ధతులను పరిశీలించిన అధికారులు, పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులకు మరింత ప్రయోజనం చేకూరేలా పలు విలువైన సూచనలు అందించారు. విద్యార్థులు మంచి మార్కులు సాధించేందుకు రెగ్యులర్ ప్రాక్టీస్, మోడల్ పేపర్ల అభ్యాసం, సందేహ నివృత్తి సమయాల పెంపు ప్రత్యేక దృష్టి అవసరమైన విద్యార్థుల పై గురువులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని అధికారులు సూచించారు. పాఠశాల అభివృద్ధి, విద్యార్థుల ఫలితాల మెరుగుదలపట్ల అధ్యాపక వర్గం చూపుతున్న కృషిని అధికారులు అభినందించారు...

## నీర్పాకోట, కాంపాలెం భూమి వివాదం పై ఏఎస్పీ, ఆర్డీవో సమగ్ర విచారణ

### ప్రభుత్వ భూమిలో ఎవరూ ప్రవేశించవద్దని హెచ్చరిక





ప్రజాభూమి ప్రతినిధి – బుచ్చినాయుడు కండ్రిగ

తిరుపతి జిల్లా బి.ఎన్ కండ్రిగ మండలంలోని నీర్పాకోట, కాంపాలెం గ్రామాల మధ్య సాగుతున్న భూమి వివాదం, పరస్పరం పెట్టుకున్న కేసుల అంశాలపై తిరుపతి అదనపు ఎస్పీ రవి మనోహర ఆచారి, సూళ్లూరుపేట ఆర్డీవో కిరణ్మయి, శ్రీకాళహస్తి డీఎస్పీ నరసింహమూర్తి, సీఐ తిమ్మయ్య, ఆదివారం గ్రామాల్లో విచారణ చేపట్టారు. గత వారం తిరుపతిలో జరిగిన ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ కమిటీ సమావేశంలో ఎమ్మెల్యే ఆదిమూలం ఈ అంశాన్ని ప్రస్తావిస్తూ..దళితుల పై అక్రమ కేసులు బనాయించి జైలుకు పంపడం, అగ్రకులస్తులు దళితుల భూములను కబ్జా చేసేందుకు ప్రయత్నించడం, స్థానిక అధికారులు పట్టించుకోకపోవడం వంటి విషయాలను కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. కలెక్టర్ ఆదేశాల మేరకు ఉన్నతాధికారులు విచారణ నిర్వహించారు. విచారణ సందర్భంగా..ఇరువర్గాలు పెట్టుకున్న కేసుల వివరాలను సంబంధిత బాధితుల నుండి అధికారులు తెలుసుకున్నారు. ఎస్సీ కులానికి చెందిన గోపీకృష్ణ పై అటెంప్ట్ మర్డర్ కేసు నమోదై అతను జైలు శిక్ష అనుభవించగా.. అగ్రకులస్తుల పై నమోదైన కేసుల్లో పురోగతి ఏం జరిగిందని ఎమ్మెల్యే నిలదీయడం జరిగింది. తదుపరి, భూమి వివాదం పై ఆర్డీవో కిరణ్మయి మాట్లాడుతూ..సర్వే నంబర్ 87/9లోని 0.29 సెంట్ల భూమికి సంబంధించి ఎవరి వద్దైన లీగల్ పత్రాలు ఉన్నాయా అని అడగగా.. ఇరువర్గాల దగ్గర కూడా పత్రాలు లేవని తెలిపారు. ప్రభుత్వ రికార్డుల ప్రకారం ఈ భూమి పూర్తిగా ప్రభుత్వ భూమి అని, దీనిని అప్పటికే బుచ్చినాయుడుకండ్రిగ తహసీల్దార్ శ్రీదేవి ధృవీకరించి, ప్రభుత్వ భూమిలో ప్రవేశం నిషేధం అనే హెచ్చరిక బోర్డులూ ఏర్పాటు చేసినట్లు ఆర్డీవో తెలిపారు. ప్రభుత్వ హెచ్చరిక బోర్డులు ఉన్న ఈ భూమిలోకి ఇరు వర్గాలు ఎవరైనా ప్రవేశించిన పక్షంలో వారి పై రెవెన్యూ అధికారులు కేసులు నమోదు చేస్తామని కూడా ఆర్డీవో స్పష్టం చేశారు...

## విధుల్లో ఉన్న పోలీసు సిబ్బంది ఎల్లప్పుడూ రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి

- ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలి.
- ప్రజలకు ఆదర్శంగా నిలిచి రోడ్డు భద్రత పై మరింత అవగాహన పెంచాలి.
- ప్రమాదాల తీవ్రతను తగ్గించేందుకు హెల్మెట్ వినియోగాన్ని ముఖ్యతను తెలపాలి.
- జిల్లా ఎస్పీ ఎల్.సుబ్బరాయుడు ఐపీఎస్




ప్రజాభూమి ప్రత్యేక ప్రతినిధి – తిరుపతి

మార్పు అనేది చెప్పడం వల్ల కాదు..చెప్పేవారు కూడా మారి ఉండాలి..ఈ నానుడిని స్ఫూర్తిగా తీసుకుని, తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్.సుబ్బరాయుడు, ఐపీఎస్. రోడ్డు ప్రమాదాలను తగ్గించాలనే అత్యంత ముఖ్యమైన లక్ష్యంతో ఒక కొత్త మార్పుకు శ్రీకారం చుట్టారు. ఇటీవల కాలంలో యువత రోడ్డు ప్రమాదాలకు గురై ప్రాణాలు కోల్పోతున్న ఘటనలు పెరుగుతున్న నేపథ్యంలో భవిష్యత్తులో ఇటువంటి విషాదాలు జరగకుండా ముందస్తుగా చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ నిర్ణయించారు. ఈ నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని పోలీసు సిబ్బంది ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి అనే కట్టుదిట్టమైన ఆదేశాలు జారీ చేశారు. పోలీసు సిబ్బందే ముందుగా నియమాలు పాటిస్తే ప్రజల్లో మరింతగా అవగాహన పెరుగుతుందని భద్రత పై విశ్వాసం పెంపొందుతుందని ఆయన స్పష్టంగా తెలిపారు. మనం మారితేనే సమాజం మారుతుంది అనే భావంతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ ఆదేశాలకు అనుగుణంగా..ఈ రోజు రేణిగుంట పోలీస్ వారు ముందడుగు వేసి ఆదర్శప్రాయంగా ఈ చర్యను అమలులోకి తెచ్చారు. గాజుల మండ్యం పోలీస్ స్టేషన్ సిబ్బంది నుండి రోడ్డు భద్రతా అవగాహన కార్యక్రమానికి శ్రీకారం చుట్టి, రేణిగుంట ఎస్డీపీవో శ్రీనివాస రావు, గాజుల మండ్యం సీఐ మంజునాథ్ మరియు స్టేషన్ సిబ్బంది సమక్షంలో మొత్తం 36 హెల్మెట్లు పోలీసు సిబ్బందికి పంపిణీ చేశారు. ఈ పంపిణీతో పాటు భవిష్యత్తులో డ్యూటీకి వెళ్లే ప్రతి పోలీసు సిబ్బంది హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలనీ మరోసారి దృఢంగా సూచించారు. ఈ సందర్భంగా రేణిగుంట పోలీసు అధికారులు మాట్లాడుతూ.. పోలీసులే ముందుగా నిబంధనలు పాటిస్తే ప్రజలు కూడా సహజంగానే భద్రతా నియమాలను పాటిస్తారని హెల్మెట్ వినియోగం ప్రాణాలను రక్షించే అత్యంత ముఖ్యమైన అంశమని గుర్తు చేశారు. సిబ్బందికి భద్రత, సంక్షేమం, దృష్టిలో ఉంచుకని ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. తిరుపతి జిల్లా పోలీసులు పౌరులకు విజ్ఞప్తి చేస్తూ..రోడ్డు పై ప్రయాణించే ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలు తప్పకుండా పాటించాలని హెల్మెట్‌ను అలవాటుగా ధరించాలని, నిర్లక్ష్యం ప్రాణాలను హరిస్తుందనే విషయం మరవకూడదని స్పష్టంగా తెలియజేస్తున్నారు. ప్రతి కుటుంబం సురక్షితంగా ఉండాలంటే ప్రతి వ్యక్తి బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కోరుతున్నారు...

## వన్నీకుల క్షత్రియ సంఘం ఆత్మీయ సమావేశం



ప్రజాభూమి ప్రతినిధి – శ్రీకాళహస్తి టౌన్

తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి పట్టణంలోని పొన్నాలమ్మ గుడి ఆవరణంలో శ్రీకాళహస్తి నియోజకవర్గం సంబంధించిన అందుబాటులో ఉన్న వన్ని కుల క్షత్రియ ముఖ్య నాయకులు ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ప్రస్తుతం అధికారంలోకి వచ్చిన 18 నెలల కాలంలో ఏ విధంగా వన్నె రెడ్డి సోదరులకు రాజకీయంగా ఏ విధంగా ప్రాధాన్యత ఇచ్చారో అంశాల పై చర్చించుకోవడం జరిగింది. గతంలో ఎన్నికల ముందు ఆనాటి ప్రతిపక్షంలో పెద్ద ఎత్తున పోరాటం చేసినటువంటి వన్నిరెడ్డి కులంలో ఉన్నటువంటి నాయకులకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అప్పుడు పార్టీ అధినేతగా కొన్ని హామీలను ఇచ్చారు. యువ గళం పాదయాత్ర సందర్భంగా..యువనేత నారా లోకేష్ బాబు బండారుపల్లి వెంకటాపురం మధ్య వన్నెకుల క్షత్రియ సోదరులతో ఆత్మీయ కలయికని ప్రత్యేకంగా ఏర్పాటు చేసుకొని వారికి రాజకీయంగా సముచిత ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. ఎమ్మెల్సీగా నామినేటెడ్ చైర్మన్గా స్థానికంగా ట్రస్ట్ బోర్డు చైర్మన్ గా గాని లేదా తుడా చైర్మన్ గాని ఆ రెండింటిలో ఏదో ఒక చైర్మన్ ని అవకాశమిస్తానని వాటి పాలకవర్గంలో సభ్యులుగా అవకాశం కల్పిస్తామని వారు హామీ ఇవ్వడం జరిగింది. ఆ కులాన్ని ఆర్థికంగా సామాజికంగా బలోపేతం చేస్తామని వారు హామీ ఇవ్వడం జరిగింది. ఎంబీసీగా ఆ కులాన్ని చేర్చే బాధ్యతను కూడా తీసుకుంటామని చెప్పడం జరిగింది. వారు మరొక్కసారి పునరాలోచన చేసి వన్నెకుల క్షత్రియులకు సముచిత స్థానం కల్పిస్తారని ఆశాభావం వ్యక్తం చేస్తున్నాం అని అన్నారు. శాసనసభ్యులు ఉన్నటువంటి బొజ్జల.సుధీర్ రెడ్డి అప్పుడు ఇన్చార్జి హోదాలో వన్నెకుల క్షత్రియలతో వారి స్వగ్రామంలో ప్రత్యేకంగా బ్రేక్ ఫాస్ట్ విత్ వన్నెకుల క్షత్రియులు అనే కార్యక్రమాన్ని రెండు రోజులు పాటు నియోజకవర్గ ముఖ్య నాయకులతో సమావేశమయ్యారు. వారు కూడా రాజకీయంగా ఆర్థికంగా సామాజికంగా ప్రథమ ప్రాధాన్యత ఇస్తామని మీ జనాభా దామాషా ప్రకారం అవకాశాలు ఇస్తామని లోకేష్ ఇచ్చిన హామీలన్నింటిని అమలు చేయిస్తామని, నన్ను బలపరచమని పార్టీని బలోపేతం చేయమని వారు కోరి వన్ని క్షత్రియులకు హామీ ఇవ్వడం జరిగింది. వారిచ్చిన హామీలు అమలు పరస్తారని ఆశాభావాన్ని వ్యక్తం చేసారు. అధికారంలోకి వచ్చిన రెండు నెలలకే ప్రత్యేకంగా వన్ని కుల క్షత్రియ సోదరులు సమావేశమై వారికి విజ్ఞప్తి చేస్తూ.. హామీలు అమలు చేస్తారని ఆశా భావాన్ని వ్యక్తం చేయడమైనది. మరి ఒకటిన్నర సంవత్సరకాలంలో ఎలాంటి రాజకీయంగా ప్రాధాన్యత కలిగినటువంటి అవకాశాలు రాలేదని ఆవేదన చేశారు. ఈ ఆత్మీయ సమావేశంలో నాయకులు వ్యక్తపరిచారు. కమ్యూనిటీ భవనానికి రెండెకరాల స్థలాన్ని అందుకు నిధులను ప్రభుత్వం ద్వారా ఇప్పించాల్సిందిగా రాజకీయంగా ఈ సామాజిక వర్గానికి ఏవైతే హామీలను ఇచ్చారో వాటన్నింటిని ప్రతిపక్షములో ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ బాబు, స్థానిక శాసనసభ్యులు బొజ్జల.సుధీర్ రెడ్డికి విజ్ఞప్తి చేస్తున్నామని వాటన్నింటి పై ఈ సమావేశంలో చర్చించుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి రెడ్డివారి గురవారెడ్డి, రాష్ట్ర వన్ని కుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ మిన్నల.రవి, పార్టీ నాయకులు పేట.బాలాజీ రెడ్డి, దొరై రాజురెడ్డి, ముని రెడ్డి, సోయిండి. ఈశ్వర్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, మురళి, గంగిరెడ్డి, నాగరాజా, మస్తాన్ రెడ్డి, శివారెడ్డి, మునయ్య, మునిసుబ్బారెడ్డి, ఆనంద్ రెడ్డి, పురుషోత్తం, సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు...

## నీరు లేక అవస్థలు పడుతున్న ఆరూరు దళిత గ్రామ ప్రజలు - చెప్పిన పట్టించుకోని గ్రామ అధికారులు



ప్రజాభూమి ప్రతినిధి – చిట్టమూరు

చిట్టమూరు మండలం ఆరూరు పంచాయతీ మిట్ట హరిజనవాడలో గత 15 రోజుల నుండి త్రాగడానికి చుక్క నీరు లేక గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు. గ్రామస్తులు ప్రజా భూమి ప్రతినిధి రిపోర్టర్ కి ఆవేదన తెలియజేశారు. గ్రామస్తులు మాట్లాడుతూ మా గ్రామంలో గత 8 సంవత్సరాలగా త్రాగడానికి మంచినీళ్లు లేక ఉప్పు నీరు త్రాగుతూ ఎన్నో అవస్థలు పడ్డామని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత సంవత్సరంలోపు అధికారులు చొరవతో కొత్తగా ఆరూరు లో మంచి నీరు బోరు వేయడం జరిగిందని, గ్రామంలోని అధికారి కొత్త బోరు వేసి అందులో కొత్త మోటార్,కొత్త పంపు, పాత పైపులు వేశారు . మోటర్కు కరెంట్ సప్లై వచ్చే బంతిల్ కేబుల్ ను పాతది. పాతది ఎక్కువ అతుకులు జాయిన్ ట్లు జాయింట్లుగా ఉన్నది తుప్పు పట్టినటువంటి కేబుల్ ను లాగి మోటర్ రన్ చేశారు. అది వేసినప్పటి నుంచి సక్రమంగా ఏరోజు నీరు మాకు వచ్చి ఎరగము . గత 15 రోజుల నుండి మా గ్రామంలో నీళ్లు లేక ఎంతో కష్టాలు పడుతున్నామని , మేము ఫోన్ చేసి అడగగా కరెంటు సప్లై అందటం లేదని కరెంట్ ప్రాబ్లం అని చెప్తున్నారు అని, దాని పట్టించుకోని చేసిన పాపాన పోలేదని, అధికారులు నాయకులు వచ్చి ఆ మోటర్ వైర్ మార్చి చేసింది ఏమి లేదు అని, గ్రామస్తులు ఆవేదన చెందుతున్నారు. ఇప్పటికైనా మండల అధికారులు నాయకులు చొరవ తీసుకొని ఆ వైరును మారిపించి,నీరు మంచి నీరు వచ్చిన పైప్ లైన్ పాతవి,అతుకులు, జాయింట్లు ఎక్కువ ఉన్నందున బురద నీరు చేరి త్రాగడానికి కూడా వీలు లేనంతగా ఉన్నాయి వైర్, పైపు లైను వేపించి ,మాకు త్రాగడానికి నీళ్లు ఇప్పించవలసిందిగా వేడుకుంటున్నామని ప్రజా ప్రతినిధి రిపోర్టర్ కి గ్రామస్థులు తెలియజేశారు.

## గూడూరు - వెంకటగిరి రోడ్డుకు మోక్షం

### -వెంకటగిరి ఎమ్మెల్యే కురగొండ్ల రామకృష్ణ



ప్రజాభూమి – వెంకటగిరి

తిరుపతి జిల్లా గూడూరు – వెంకటగిరి రహదారి పనులు నెలలుగా నిలిచిపోయాయి. ప్రయాణం ప్రజలకు భారంగా మారింది. వినతులు, ఫిర్యాదులు చేసినా పనుల మీద పురోగతి కనిపించలేదు. ఈ పరిస్థితి ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ దృష్టికి చేరింది. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే కాంట్రాక్టర్‌కు ఫోన్ చేశారు. ఇప్పుడు పనులు మొదలు పెట్టండి. లేదంటే బ్లాక్‌లిస్టు తప్పదు అని హెచ్చరించారు. ఎమ్మెల్యే హెచ్చరికతో కాంట్రాక్టర్ మళ్లీ పనులు మొదలుపెట్టారు. ఆగి పోయిన రోడ్ పనులు తిరిగి ప్రారంభమయ్యాయి. ఎన్నాళ్లుగానో ఇబ్బందులు పడుతున్న ప్రజలు పనులు మొదలవడం చూసి హర్షం వ్యక్తం చేస్తున్నారు. కొందరు ఎమ్మెల్యేకు నేరుగా ఫోన్ చేసి ధన్యవాదాలు తెలుపుతున్నారు. ఇప్పుడైనా రోడ్డు పూర్తవుతుందన్న నమ్మకం కలిగింది అని వారు పేర్కొన్నారు. అభివృద్ధి పనుల్లో దూకుడు పెంచిన వెంకటగిరి ఎమ్మెల్యే. నిలిచిపోయిన పనులను కదిలించడంలో ఎమ్మెల్యే జోక్యం కీలకమైంది. రాబోయే రోజుల్లో రహదారి పూర్తయితే ప్రయాణ సౌలభ్యంతో పాటు, అభివృద్ధి పనుల పై ఎమ్మెల్యే దూకుడు పెంచారని ప్రజలు భావిస్తున్నారు...

## గూడూరును జిల్లా చేయాలి

### టవర్ క్లాక్ సెంటర్లో రిలే దీక్షలు

### తొలి రోజు భారీగా తరలి వచ్చిన కార్మిక, ఉద్యోగ, ప్రజా సంఘాలు




ప్రజాభూమి ప్రతినిధి – గూడూరు టౌన్

తిరుపతి జిల్లా గూడూరును జిల్లా కేంద్రం చేయాలని లేని పక్షంలో నెల్లూరు జిల్లాలో కలపాలని జేఏసీ కన్వీనర్ దశరధరామి రెడ్డి కోరారు. గూడూరు పట్టణంలోని గడియారం స్థంభం వద్ద జేఏసీ ఆధ్వర్యంలో రిలే దీక్షలను ప్రారంభించారు. గూడూరును జిల్లా చేయాలంటూ గత కొద్ది రోజులుగా నియోజకవర్గ స్థాయిలో నిరసనలు జరుగుతున్నాయి. అన్నీ రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, ఉద్యోగ సంఘాలు, ప్రజలు తమ వంతు మద్దతు ప్రకటించారు. ఈ క్రమంలో భాగంగా పట్టణంలోని గడియారం స్థంభం వద్ద జేఏసీ ఆధ్వర్యంలో రిలే దీక్షలు ప్రారంభమయ్యాయి. తొలి రోజు ఆదివారం జేఏసీ ప్రతి నిధులతో పాటు ఉద్యోగులు, స్వచ్ఛంధ సంస్థలు, ప్రజా సంఘాలు, మీడియా ప్రతినిధులు, దళిత, మైనారిటీ సంఘాల నాయకులు దీక్షలో పాల్గొన్నారు. గూడూరును జిల్లా కేంద్రం చేయాలంటూ వారు నినదించారు. ఈ సందర్భంగా జేఏసీ కన్వీనర్ దశరధరామి రెడ్డి మాట్లాడుతూ.. గూడూరును జిల్లా కేంద్రం చేయాలన్నారు. లేని పక్షంలో నెల్లూరు జిల్లాలో కలపాలని ప్రభుత్వాన్ని కోరుతున్నట్లు తెలిపారు. తిరుపతి జిల్లాలో కలిపినందు వల్ల నియోజకవర్గ ప్రజలు అవస్థలు పడుతున్నారని గత ఎన్నికల ప్రచారంలో గూడూరుకు వచ్చిన ప్రస్తుత సీఎం చంద్రబాబు గూడూరును నెల్లూరు జిల్లాలో కలుపుతామని స్పష్టమైన హామీ ఇచ్చారని గుర్తు చేశారు. సీఎం ఇచ్చిన హామీని నెరవేర్చాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జేఏసీ ప్రతినిధులు చిరువెళ్ల సునీల్, షేక్.జమాలుల్లా, నాగేశ్వర రావు, శంకర్ రెడ్డి, వేగూరు.రాజేంద్ర ప్రసాద్, విజయకుమార్, భాస్కర్ గౌడ్, శ్రావణ్ కుమార్, రవి, సునీల్, నారాయణ, ఉపాధ్యాయ సంఘాల నాయకులు అట్ల.రవి, శివ రామిరెడ్డి, షేక్.బాబు, జైపాల్ రెడ్డి, మీడియా ప్రతినిధులు ఉడతా శరత్ యాదవ్, బాబు మోహన్ దాస్, స్వామి, రసూల్, కిషోర్ కుమార్, వెంకటయ్య, ఆత్మకూరు సురేష్, నిరంజన్, సుభాన్, శ్రీనివాసచారి, నాగు, నాగరాజు, బీజేవైఎం రాష్ట్ర నాయకులు మనోజ్ కుమార్, ఏఎస్ఏ రాష్ట్ర అధ్యక్షులు సర్దార్, షఫి, హరన్, మైనారిటీ నాయకులు షేక్ ఇబ్రహీం, ఆర్టీసీ యూనియన్ నాయకులు వివిధ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు...

## వాకాడు సబ్ ఇన్స్పెక్టర్ నిఖిల్ బాబును మర్యాద పూర్వకంగా కలిసిన మీడియా ప్రతినిధులు




ప్రజాభూమి ప్రతినిధి – వాకాడు

తిరుపతి జిల్లా వాకాడు మండలం సబ్ ఇన్స్పెక్టర్ గా ఆర్.నిఖిల్ బాబు శనివారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా వాకాడు మండలం మీడియా ప్రతినిధులు వాకడు సబ్ ఇన్స్పెక్టర్ ని మర్యాద పూర్వకంగా కలిసి శాలువా పూలమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా వాకాడు సబ్ ఇన్స్పెక్టర్ నిఖిల్ మాట్లాడుతూ.. మీడియా సహకారం ఉంటే మండల ప్రజలకు అన్ని వేళలా మా సహకారం అందిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వాకాడు మండలం మీడియా ప్రతినిధులు సురేష్, కస్తూరయ్య, సిరాజ్, రేవంత్, అనిల్, వెంకటేష్, వల్లి.ప్రసాద్, బాబు, గురవయ్య, పాల్గొన్నారు...

## స్త్రీనిధి, బ్యాంక్ రుణాలు విరివిగా తీసుకొని సద్వినియోగం చేసుకోండి

### - ఏపిఎం టి.ధనంజయ రెడ్డి



ప్రజాభూమి ప్రతినిధి నారాయణవనం

సూక్ష్మ ఆర్థిక రుణ ప్రణాళిక ప్రకారం అర్హత కలిగిన సంఘాల సభ్యులు స్త్రీనిధి, బ్యాంకు రుణాలను విరివిగా తీసుకొని సద్వినియోగం పొందాలని ఏ పిఎం టి. ధనంజయ రెడ్డి పిలుపునిచ్చారు .ఈ నెలలో మండల వాప్తంగా మహిళా సంఘం సమావేశాలు ప్రారంభమై జరుగుతున్నందున వాటిలో చర్చించి తీర్మానించు కొని దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.ప్రైవేటు ఏజెన్సీలు, వడ్డీ వ్యాపారస్తులు,మైక్రో ఫైనాన్స్ సంస్థల కబంధ హస్తాలలో చిక్కుకోకుండా తక్కువ వడ్డీకే రుణాలు అందుతాయన్నారు.తీసుకున్న రుణాలను ప్రతి మహిళా జీవనోపాదులకు ఉపయోగించుకొని ఆస్తులను సమకూర్చుకొని గౌరవం పెంచు కోవాలని తెలిపారు.సెర్ఫ్ మార్గదర్శకాల ప్రకారం ఆదర్శ మహిళా సంస్థల అభివృద్ధి కోసం ఈనెల 9వ తేదీ నుండి 12వ తేదీ వరకు మండల స్థాయిలో ఏర్పాటు చేసిన శిక్షణా కార్యక్రమానికి ప్రతి గ్రామ సంఘం అధ్యక్షురాలు సన్నద్ధం కావాలని ఒక ప్రకటనలో కోరారు.

## అలరించిన గురువులు గురువు స్వాతి మీనాక్షి శిష్యులచే భరత నాట్యం నాట్య ప్రదర్శనలు



ప్రజాభూమి ప్రతినిధి – తిరుచానూరు

తిరుపతి జిల్లా తిరుపతి స్థానిక శిల్పారామం నందు వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా..ఆదివారం సాయంత్రం నిర్వహించిన నృత్య విహార్ అకాడమీ ఆఫ్ డ్యాన్స్, బెంగళూరు భరత నాట్యం నృత్య ప్రదర్శనలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమం లో భాగంగా ధీమ్ థానా, పుష్పాంజలి, చిన్న చిన్న మురుగ, మూషిక వాహనం, బాగ్యధా లక్ష్మి, ఏక తంతయ, మాదు మీకుం కన్నె, శివ తాండవం, గణేష్ గౌతువం, బ్రమా ఒకటే నృత్యప్రదర్శన చేసిన చిన్నారులు హర్షవర్ధిని పి.దీక్షిత, క్రిషా, అనన్య, రక్షిత, ఇషా గౌడ్, అనంతరం అలరించిన చిన్నారులకు శిల్పారామం ఇన్చార్జి ఏ.వో సూర్య తేజు, ఏఈ.రాధాకృష్ణ సర్టిఫికేట్లును అందజేశారు...

## గాదంకి టోల్ గేట్ వద్ద గందరగోళం!

### - స్థానికులకు, విఐపి లకు ప్రత్యేక మార్గం చూపాలి..



ప్రజా భూమి ప్రతినిధి ,చంద్రగిరి:

గాదంకి టోల్ గేట్ లో సిబ్బంది తమ ఇస్తారాజ్యంగా వ్యవహరిస్తున్నారని, స్థానికులు, వాహనదారులు ఆదివారం ఆందోళనకు దిగారు. లోకల్ గా ఉన్న వారిపట్ల సిబ్బంది దురుసుగా వ్యవహరిస్తున్నారని, స్థానికులు ఆవేదన వ్యక్తపరిచారు. వి. ఐ. పీ. లనే పేరుతో తమకు ఇష్టం వచ్చిన వారికి ఒక దారిలో పంపుతూ ఇస్తారాజ్యంగా వ్యవహరిస్తున్నారని తెలిపారు. స్థానికుల మనీ ఆధార్ కార్డు చూపిన లోకల్ అయితే నీకు కొమ్ములు వచ్చాయా అంటూ బూతులు తిట్టడం, అవహేళన చేస్తుండడంతో స్థానికులు ఆందోళనకు దిగారు. ప్రభుత్వ విధుల వాహనం అని ఉన్నా, అధికారుల గుర్తింపు కార్డు చూపినా సిబ్బంది వ్యవహరించే తీరు దారుణంగా ఉందని పలువురు ఆందోళనకు దిగారు. ఇకనైనా జాతీయ రహదారుల అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకుని స్థానికులకు, వి ఐ పీ లకు ప్రత్యేక మార్గం చూపాలని కోరుతున్నారు.

## ప్రభుత్వ మెడికల్ కాలేజీ ప్రైవేటీకరణకు వ్యతిరేకిస్తూ.. కోటి సంతకాల సేకరణ



ప్రజాభూమి ప్రతినిధి – వరదయ్యపాలెం

రాష్ట్రంలో 10 కొత్త మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన ప్రజా ఉద్యమం, కోటి సంతకాల సేకరణ పై రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్‌కు నివేదించేందుకు మాజీ ముఖ్యమంత్రి, వైయస్సార్‌సీపీ అధ్యక్షుడు వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఈ నెల 17న ఆయనతో భేటీ కానున్నారు. జగనన్న తలపెట్టిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో భాగంగా తిరుపతి జిల్లా వరదయ్యపాలెం మండలంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో జిల్లా వైసీపీ మహిళా విభాగం సెక్రటరీ కవిత, వేణు మండల వైసీపీ కార్యదర్శి తుమ్మ.దినేష్ ఆధ్వర్యంలో ప్రజల అభిప్రాయాలు, సంతకాల రూపంలో సేకరిచడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైసీపీ మహిళా నాయకులు కవిత మాట్లాడుతూ..కొత్త మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ పై ప్రజాభిప్రాయాన్ని గవర్నర్ కి నివేదించడంతో పాటు, పార్టీ రాష్ట్ర వ్యాప్తంగా సేకరించిన కోటి సంతకాల ప్రతులను కూడా గవర్నర్ మా అధినేత మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చూపించనున్నారు. ఆ మేరకు 26 జిల్లాల నుంచి ఆ పత్రాలను ప్రత్యేక వాహనాల్లో విజయవాడకు తీసుకొని వెళతారని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉమాపతి, మధు, ఆకాష్, అమ్ములు, అనూష, చంద్రమ్మ, మహేష్, తదితరులు పాల్గొన్నారు...

## సిపిఎం నాయకులు మెలుగు రమేష్ కు మాతృవియోగం

### -జయమ్మకు సిపిఎం జిల్లా కమిటీ ఘన నివాళి



ప్రజాభూమి ప్రతినిధి – సత్యవేడు:

సత్యవేడు మండల సిపిఎం పార్టీ ప్రాంతీయ కార్యదర్శి మెలుగు రమేష్ కు జన్మనిచ్చిన తల్లి జయమ్మ (70) మరణించడంతో మాతృవియోగం కలిగింది.ఈ సందర్భంగా సిపిఎం పార్టీ తిరుపతి జిల్లా కమిటీ జయమ్మ పార్థివ దేహానికి పూలమాలవేసి ఘన నివాళి అర్పించారు.జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు, కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. జయమ్మ గత కొద్ది రోజులుగా అనారోగ్య పరిస్థితిలో చికిత్స పొందుతూ వస్తున్నారు.ఈ నేపథ్యంలో ఆదివారం తుది శ్వాస విడిచారు.జయమ్మ మరణం కుటుంబంలో తీవ్ర విషాదాన్ని నింపింది.ఆమె స్వగ్రామమైన కన్నావరంలో ఈరోజు సాయంత్రం దహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు దాసరి జనార్ధన్,సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు విజయమ్మ,జిల్లా కమిటీ సభ్యులు వెంకటేష్, మరియు సత్యవేడు నియోజకవర్గ పార్టీ కార్మిక సంఘాల నాయకులు కార్యకర్తలు పాల్గొని నివాళులర్పించారు.

## చెవిరెడ్డి జయమ్మ చిత్రపటానికి నివాళులర్పించిన మాజీ శాసన సభ్యులు మధుసూదన్ రెడ్డి



ప్రజాభూమి ప్రతినిధి – శ్రీ కాళహస్తి రూరల్

తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెవిరెడ్డి.మధుసూదన్ రెడ్డి యుగంధర్ రెడ్డి, మాతృమూర్తి చెవిరెడ్డి జయమ్మ ఇటీవల ఆకస్మిక మృతి చెందారు. నేడు వారి స్వగ్రామం పుల్లారెడ్డి కండ్రిగ గ్రామంలో వారిహొకర్మక్రియలులో పాల్గొని చిత్రపటానికి పుష్పాలు వేసి నివాళులర్పించిన శ్రీకాళహస్తి మాజీ శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి, శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు.తారక శ్రీనివాసులు, అనంతరంహొవారి కుటుంబ సభ్యున్ని పరామర్శించి ప్రగాఢ సంతాపం తెలియచేసారు. ఈ కార్యక్రమంలో శ్రీవారి.సురేష్, ఫోటో ఫరీద్, కంట.ఉదయ్ కుమార్, ఫజల్, వెంకటయ్య, యుగంధర్ రెడ్డి, వెంకట రమణారెడ్డి, యుగంధర్, తదితరులు పాల్గొన్నారు...

## వాకాడు సబ్ ఇన్స్పెక్టర్ నిఖిల్ బాబుకి కాపులూరు హరి క్రిష్ణా రెడ్డి ఘన సత్కారం



ప్రజాభూమి ప్రతినిధి – వాకాడు

తిరుపతి వాకాడు సబ్ ఇన్స్పెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన ఆర్.నిఖిల్ బాబుని హరి మెస్ అధినేత కాపులూరు.హరి కృష్ణ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సత్కారించారు. ఈ సందర్బంగా యువ నాయకుడు హరి మెస్ క్యాటరింగ్ అండ్ హైరర్స్ అధినేత కాపులూరు.హరి క్రిష్ణా రెడ్డి మాట్లాడుతూ..వాకాడు సబ్ ఇన్స్పెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన ఆర్.నిఖిల్ బాబు విధి నిర్వహణలో రాజీ పడకుండా అత్యుత్తమ సేవలు వాకాడు ప్రజలకు అందించాలని అలాగే వాకాడు ప్రజల మన్ననలు ఆశీస్సులు పొంది ఉన్నత స్థాయి అధికారిగా ఎదగాలని హరి క్రిష్ణా రెడ్డి కోరారు. తనకు చిరు సత్కారం చేసిన హరికృష్ణ రెడ్డితో వాకాడు నూతన ఎస్సై నిఖిల్ బాబు ఆత్మీయ కరాచాలనం చేశారు...

## శ్రీకాణిపాకం వరసిద్ధి వినాయక స్వామి పాలకమండలి ప్రమాణ స్వీకారం.

**దేవస్థానం ధర్మకర్తలి మండలి అధ్యక్షులు మరియు సభ్యులు ప్రమాణ స్వీకార మహోత్సవం.**





ప్రజాభూమి ప్రత్యేక ప్రతినిధి – తిరుపతి

తిరుపతి జిల్లా శ్రీకాణిపాకం స్వయంభు వరసిద్ధి వినాయక స్వామి ధర్మకర్తల మండలి అధ్యక్షులు మరియు ధర్మకర్తల మండలి సభ్యులు ప్రమాణ స్వీకార మహోత్సవం సందర్భంగా శ్రీకాళహస్తీశ్వర దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు కొట్టే.సాయి ప్రసాద్ హాజరవడం జరిగింది.ఈ మహోత్సవ కార్యక్రమములో ఆంధ్రప్రదేశ్ హస్తకళల నైపుణ్య అభివృద్ధి అధ్యక్షులు మరియు జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ పసుపులేటి.హరిప్రసాద్, తిరుమల తిరుపతి దేవస్థానం ధర్మకర్తల మండలి సభ్యులు భాను ప్రకాష్ రెడ్డి. చిత్తూరు శాసన సభ్యులు గురజాల.జగన్మోహన్, పూతలపట్టు శాసనసభ్యులు మురళి, కుప్పం నియోజక వర్గ ఎమ్మెల్సీ డాక్టర్ శ్రీకాంత్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బిసి కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్ హాజరు అవడం జరిగింది. ఈ సభలో శ్రీకాళహస్తి దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు శ్రీకాళహస్తి యొక్క దేవస్థానం ప్రాశస్త్యం గురించి మరియు భక్తుల దర్శన భాగ్య విధి విధానాలు గురించి శ్రీవరసిద్ధి వినాయక కాణిపాకం దేవస్థానం యొక్క ప్రాశిస్తం గురించి ప్రసంగించడం జరిగింది...

## రంగినేని చెంచయ్య నాయుడు, పల్ల.శ్రీనివాస్ యాదవ్ తో మర్యాద పూర్వక భేటీ



ప్రజాభూమి ప్రతినిధి – శ్రీకాళహస్తి టౌన్

మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యాలయంలో శ్రీకాళహస్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రంగినేని చెంచయ్య నాయుడు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్ల.శ్రీనివాస్ యాదవ్ ని మర్యాద పూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా శ్రీకాళహస్తీశ్వర స్వామి అమ్మవార్ల తీర్థప్రసాదాలు అందజేసి రాష్ట్రా అధ్యక్షులను దుశాల్వాతో సన్మానించారు. ఏఎంసీ మార్కెట్ చైర్మన్‌గా నియమించినందుకు నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ యాదవ్ రంగినేని చెంచయ్య నాయుడుకి శుభాకాంక్షలు తెలిపారు..

## ఘనంగా త్రి సాయుధ దళాల పతాక దినోత్సవం

**అర్మ్డ్ ఫోర్సెస్ ఫ్లాగ్ డే హుండీ డ్రైవ్‌ను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్**

**జిల్లా సైనిక సంక్షేమాధికారి కేవీ రాఘవులు**



ప్రజాభూమి ప్రతినిధి – చిత్తూరు:

త్రి సాయుధ దళాల పతాక దినోత్సవాన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పతాకాన్ని పిన్ చేసి అర్మ్డ్ ఫోర్సెస్ ఫ్లాగ్ డే (ఏఎఫ్ఎఫ్ డీ) హుండీ డ్రైవ్‌ను అధికారికంగా ప్రారంభించారు. కార్యక్రమాన్ని జిల్లా సంక్షేమాధికారి కేవీ రాఘవులు స్వయంగా పర్యవేక్షించారు. మాజీ సైనిక సంఘ ప్రతినిధులు, ఎన్సీసీ అధికారులు, ఎన్సీసీ క్యాడెట్లు, సైనిక్ వెల్ఫేర్ సిబ్బంది పాల్గొనడంతో కార్యక్రమం మరింత ప్రతిష్టాత్మకంగా సాగింది. ఈ సందర్భంగా కలెక్టర్ సుమిత్ కుమార్ మాట్లాడుతూ దేశ భద్రత కోసం త్రి సాయుధ దళాలు అందిస్తున్న సేవలు అపూర్వమని, వారి త్యాగాలను స్మరించుకోవడానికి ఫ్లాగ్ డే ఎంతో ప్రాముఖ్యమైందని పేర్కొన్నారు. ఫ్లాగ్ డే నిధులను మాజీ సైనికులు, వీరమరణం పొందిన సైనికుల కుటుంబాల సంక్షేమానికి వినియోగించబడుతాయని, ఈ నేపథ్యంలో ప్రజలు మరింతగా సహకరించాలని పిలుపునిచ్చారు. జిల్లా సైనిక సంక్షేమాధికారి కేవీ రాఘవులు మాట్లాడుతూ త్రి సాయుధ దళాలు దేశానికి గర్వకారణమని, వారి కుటుంబాలను నిలబెట్టడానికి సమాజం నుంచి అందుతున్న సహకారం అమూల్యమని అభిప్రాయపడ్డారు. హుండీ డ్రైవ్‌ను జిల్లాలోని అన్ని విభాగాలు, సంస్థలు, విద్యాసంస్థల వరకు విస్తరించనున్నట్టు రాఘవులు వెల్లడించారు.

# కీచక ప్రొఫెసర్ ను అరెస్ట్ చేయాలి

- **విద్యాలయంలో అమ్మాయిలకు భద్రత కల్పించాలి**
- **విద్యార్థినీలకు రక్షణ కల్పించలేని వీసీ రాజీనామా చేయాలి : ఎస్ఎఫ్ఐ, ఐద్వా**



ప్రజాభూమి ప్రతినిధి – తిరుపతి కలెక్టరేట్:

జాతీయ సంస్కృత విశ్వ విద్యాలయం లో విద్యార్థిని పై లైంగిక వేధింపులకు పాల్పడిన ప్రొ. లక్ష్మణ్ ను తక్షణమే అరెస్ట్ చేసి శిక్షించాలని ఎస్ఎఫ్ఐ, ఐద్వా మహిళా సంఘం ఆధ్వర్యంలో సంస్కృత యూనివర్సిటీ ముందు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఎన్ఎస్ యు లో విద్యార్థిని లోబర్చుకొని ప్రాక్టికల్స్, మార్క్స్ కోసం అమ్మాయిని లోబర్చుకోవడం, వేదించడమే కాకుండా అసభ్యక ఫొటోలు తీసి బ్లాక్ మెయిల్ చేయడం, అక్కడి తో ఆగకుండా మరో ప్రొఫెసర్ ఆ వీడియోస్ పెట్టుకొని ఆ అమ్మాయిను వేదించడం చుస్తే ధర్మలు బోధిస్తు సంస్కృత యూనివర్సిటీలో విషసంస్కృతం నెలకొనడం సిగ్గు చెటని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఇది జరిగి వారం అవుతున్న యూనివర్సిటీ వీసీ గప్పుచప్పుడు కాకుండా లోలోప్పులే సర్దుబాటు చేయడం దుర్మార్గం అని తక్షణమే నైతిక భాధ్యత గా వీసీ రాజీనామా చేయాలనీ వారు డిమాండ్ చేశారు. విద్యాలయాలలో అమ్మాయిలు కు రక్షణ కల్పించి, అంతర్గత కమిటీ లు వేసి పర్యవేక్షణ చేయాలనీ, కిచక ప్రొఫెసర్స్ ను యూనివర్సిటీ నుంచి బయటకు తరిమెయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో ఐద్వా జిల్లా కార్యదర్శి డాక్టర్ సాయి లక్ష్మి, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శి లు అక్బర్, రవి, ఎస్ ఎఫ్ ఐ రాష్ట్ర గర్ల్ కో కన్వినర్ పవిత్ర, జిల్లా ఉపాధ్యక్షులు వినోద్, అశోక్, జిల్లా నాయకులు శ్రీనివాస్, నగర నాయకులు మారుతీ, మార్కెండెయ, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## వి ఆర్ కండ్రిగ రోడ్డు మరమ్మత్తు చర్యలను ప్రభుత్వం త్వరగా చేపట్టాలి

**-తిరుపతి జిల్లా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు డిమాండు**



ప్రజాభూమి ప్రతినిధి – సత్యవేడు

సత్యవేడు నియోజకవర్గంలోని నాగలాపురం-విఆర్ కండ్రిగ రోడ్ల మరమ్మత్తు చర్యలనుప్రభుత్వం త్వరగా చేపట్టాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తుఫాను తిరుపతి జిల్లాను పూర్తిగా అతలాకుతలం చేసిందన్నారు.ఈ పరిస్థితుల్లో ఇక్కడ రోడ్లు చాలా అద్వానంగా దర్శనమిస్తున్నాయన్నారు. కురిసిన వర్షానికి రోడ్లు కోతకు గురై గుంతల మయంగా పూర్తిగా దెబ్బతిందన్నారు.ఆటోలు కూడా వచ్చే పరిస్థితి లేదన్నారు. ప్రజలకు రవాణా అసౌక్యం కలిగే పరిస్థితి నెలకొందన్నారు. సోమవారం నాగలాపురం నుంచి కన్నావరం గ్రామానికి తాము చేరుకున్న నేపథ్యంలో ప్రయాణం నరకాన్ని తలపించిందన్నారు. విద్యార్థులు స్కూల్లకి, కార్మికులు పనులకి,అత్యవసర పరిస్థితులలో ప్రజలు హాస్పిటల్ కి వెళ్లడానికి రోడ్ల దుస్థితి ఆటంకంగా మారిందని తెలిపారు. అలాగే సత్యవేడు నియోజకవర్గంలోని రోడ్లు, పుత్తూరు –చెన్నై హైవే రోడ్డు, ఇలా కార్పొరేషన్ రోడ్ల నుండి గ్రామస్థాయి రోడ్ల వరకు పూర్తిగా ధ్వంసమై ప్రజా రవాణాకు ఇబ్బంది కలిగిస్తుందన్నారు.రోడ్ల మరమ్మత్తు, నిర్మాణానికి త్వరిత గతిన కేంద్ర ప్రభుత్వం నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు.గతంలో వైసిపి ప్రభుత్వం రోడ్ల దుస్థితిని పట్టించుకోలేదని విమర్శించిన ఇప్పటి తెలుగుదేశం కూటమి ప్రభుత్వం రోడ్లను బాగు చేసే చర్యలను ఎందుకు చేపట్టడం లేదని ప్రశ్నించారు.మన రాష్ట్ర మంత్రులు అర్జీలు ఇవ్వడానికి మాత్రమే పరిమితం కాకుండా పార్లమెంట్లో ఆందోళన చేపట్టి నిధులు కేటాయించడానికి కృషి చేయాలన్నారు. కాబట్టి తక్షణమే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిధులు కేటాయించి రోడ్ల మరమ్మత్తు నిర్మాణ పనులు చేపట్టి ప్రజల అసౌక్యాన్ని తొలగించాలని తిరుపతి జిల్లా సిపిఎం పార్టీ జిల్లా కమిటీ డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు.అలాగే తుఫాను ప్రభావంతో పంట నీట మునిగి నష్టపోయిన రైతాంగానికి నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు దాసరి జనార్ధన్,కమిటీ సభ్యులు వెంకటేష్ పాల్గొన్నారు.

# జిల్లా విద్యాశాఖ బోధనేతర ఉద్యోగుల ఎన్నికలు

**- కార్యవర్గ పదవులన్నీ ఏకగ్రీవం - జిల్లా అధ్యక్షులుగా డి కుమార్**




ప్రజాభూమి బ్యూరో – చిత్తూరు:

ఉమ్మడి చిత్తూరు జిల్లా విద్యాశాఖ బోధనేతర ఉద్యోగులు, సిబ్బంది ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. ఆదివారం స్థానిక ఏపీ ఎన్జీవో కార్యాలయంలో జరిగిన ఈ ఎన్నికలకు నిర్వహణాధికారిగా నెల్లూరు జిల్లా అసోసియేషన్ అధ్యక్షులు కే రాజేంద్రప్రసాద్, సహాయ ఎన్నికల అధికారిగా నెల్లూరు జిల్లా యూనియన్ అసోసియేట్ అధ్యక్షులు ఏవీ సురేష్ వ్యవహరించారు. ఎన్నికల పరిశీలకులుగా నెల్లూరు జిల్లా సంఘం కార్యదర్శి ఎస్ సురేష్ పాల్గొన్నారు. ఈ క్రమంలో 16 కార్యవర్గ ప్రతినిధుల స్థానాలతో పాటు, 4 కార్యవర్గ సభ్యుల స్థానాలకు ఒక్కో నామినేషన్ మాత్రమే నమోదయ్యాయి. ఈ నేపథ్యంలో కార్యవర్గ పదవులన్నీ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారులు ప్రకటించారు. ఉమ్మడి చిత్తూరు జిల్లా విద్యాశాఖ బోధనేతర ఉద్యోగులు, సిబ్బంది అసోసియేషన్ అధ్యక్షులుగా చిత్తూరు జిల్లా విద్యాశాఖ కార్యాలయ సూపరింటెండెంట్ డీ కుమార్, అసోసియేట్ అధ్యక్షులుగా ఎన్ రామ్ కుమార్, ఉపాధ్యక్షులుగా ఎం రమేష్, ఎస్ నాగరాజు, ఎస్ రెడ్డిశేఖర్, ఎస్ఏ రహమత్ భాష, ఎన్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా బీ చైతన్య, కార్యనిర్వాహక కార్యదర్శిగా సి బాలాజీ, కార్యదర్శులుగా షమాసుల్తాన్, జి రేణుకాపతి, జీబీ తులసీరామ్, బి దీపిక, కే రాజేష్, మహిళా కార్యదర్శిగా ఐ కృపావతి, కోశాధికారిగాఎన్ గోపాల్ తో పాటు, కార్యవర్గ సభ్యులుగా ఎస్ రవిశేఖర్, టీజే యువరాజ్, టీ సాయిప్రశాంతి, వీ మునిరాజ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉమ్మడి చిత్తూరు జిల్లా విద్యాశాఖలో పనిచేస్తున్న బోధనేతర ఉద్యోగులు, సిబ్బంది సమస్యలను పరిష్కరింప చేస్తానని చిత్తూరు జిల్లా విద్యాశాఖ బోధనేతర ఉద్యోగులు, సిబ్బంది అసోసియేషన్ నూతన అధ్యక్షులు డి కుమార్ స్పష్టం చేశారు. ఈ మేరకు ఆయన ఎన్నికల అనంతరం విలేకరులతో మాట్లాడారు. తన మూడేళ్ల పదవి కాలంలో ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని విద్యాశాఖ బోధనేతర ఉద్యోగులు, సిబ్బంది సమస్యలను ఎప్పటికప్పుడు జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకుపోయి పరిష్కరిస్తానన్నారు. జిల్లా స్థాయిలో పరిష్కారం కాని సమస్యలను రాష్ట్ర అసోసియేషన్ సహకారంతో పరిష్కరింప చేసేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కాగా ఈ కార్యక్రమంలో నూతనంగా ఎన్నికైన కార్యవర్గ ప్రతినిధులు, అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు పద్మకుమారి, రాష్ట్ర గౌరవాధ్యక్షులు ఏ స్వాములు, ఏపీ ఎన్జీవో జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కే రాఘవులు, రమేష్ కుమార్, ఉమ్మడి చిత్తూరు జిల్లా విద్యాశాఖ బోధనేతర ఉద్యోగులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తిరుచానూరు అమ్మవారి ఆలయం దగ్గర యాత్రికుల పై వసూళ్ల దందా..

**బాధితుల ఫిర్యాదుల పై చర్యలు తీసుకోవాలంటూ యాత్రికులు, స్థానికుల డిమాండ్**



ప్రజాభూమి ప్రతినిధి – తిరుచానూరు

తిరుపతి జిల్లా తిరుచానూరు శ్రీపద్మావతి అమ్మవారి ఆలయం గేట్ నెంబర్ – 3 వద్ద గత కొంత కాలంగా కొందరు వ్యక్తులు నామాలు పెడతాం అంటూ యాత్రికులను, ఆడవాళ్లను, చిన్న పిల్లలను ఇబ్బంది పెట్టుతున్న ఘటనలు ఆందోళన కలిగిస్తున్నాయి. వారి వద్ద నామాలు వేయించుకోని వారిని బలవంతపెట్టి 100 రూపాయల నుంచి 500 రూపాయల వరకు వసూలు చేస్తున్నారని యాత్రికులు, స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రతీ రోజు ఈ పరిస్థితే కొనసాగుతుండగా..ఇప్పటికే దాదాపు పది సార్లకు పైగా ఫిర్యాదులు వచ్చినట్లు తెలిసింది. నామాలు వేయించుకోనన్న యాత్రికులను తాకుతూ..బెదిరించి, డబ్బులు ఇవ్వకపోతే దూషణలకు దిగుతున్నారని సమాచారము. యాత్రికుల దగ్గర మొబైల్ ఫోన్లు, బ్యాగులు దొంగిలిస్తున్న సంఘటనలు కూడా నమోదవుతున్నాయని బాధితులు వెల్లడించారు. స్థానికులు, యాత్రికుల సమాచారం ప్రకారం, ఇది ఒక్క రోజు సమస్య కాదు క్రమంగా రౌడీ మాములుగా వసూలు చేస్తూ..మా ఊరి పరువు మర్యాదలు దెబ్బతీస్తున్నారు. ఆలయానికి వచ్చే భక్తులకు భయం కలిగిస్తున్నారు అని వాపోతున్నారు. యాత్రికులకు ఇబ్బంది కలిగిస్తున్న ఈ అక్రమ వసూళ్ల పై ఆలయ అధికారులు, పోలీసులూ తక్షణమే ప్రత్యేక చర్యలు తీసుకోవాలని యాత్రికులు, స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. భక్తుల భద్రత కోసం గేట్ నెంబర్ – 3 వద్ద సీసీ కెమెరాలు, నిరంతర పహారా, ప్రత్యేక సిబ్బందిని ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. తిరుచానూరులో ప్రసిద్ధ దేవాలయం కావడంతో రోజూ వేలాది మంది భక్తులు దర్శనార్థం వస్తుండగా.. ఇలాంటి సంఘటనలు కొనసాగడం ఆందోళనకరం. భక్తుల భద్రత, స్థానికుల గౌరవం కోసం ఈ దందాకు అడ్డుకట్ట వేయాలని ప్రజలు కోరుతున్నారు...

## కోతకు గురైన స్మశాన రహదారికి మరమ్మత్తులు

**పంచాయతీ నిధులతో అండర్ పైప్ లైన్ ఏర్పాటు**





ప్రజాభూమి ప్రతినిధి – బుచ్చినాయుడు కండ్రిగ

తిరుపతి జిల్లా బి.ఎన్ కండ్రిగ మండలంలోని వేణుగోపాలపురం పంచాయతీలోగల కమ్మవారిపాలెం గ్రామ స్మశానానికి వెళ్లే రహదారి వర్షాకాలంలో తీవ్రంగా కోతకు గురవడంతో గ్రామస్థులకు రాకపోకలు ఇబ్బందిగా మారాయి. ఈ సమస్యను పరిష్కరించేందుకు సర్పంచ్, సి.రహిలమ్మ సెక్రటరీ మహమ్మద్ తారీక్, ఆధ్వర్యంలో పంచాయతీ నిధులను వినియోగించి అండర్ పైప్‌లైన్ ఏర్పాటు పనులు చేపట్టారు. స్మశాన రహదారి కిందుగా నీరు పారే విధంగా పైప్ లైన్ అమర్చడంతో రహదారి భద్రతతో పాటు గ్రామస్థుల సౌకర్యం మెరుగుపడే అవకాశం ఉంది. గ్రామాభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని తక్షణ స్పందనతో పనులు ప్రారంభించిన సర్పంచ్‌ను గ్రామస్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో బొమ్మినేని. రమేష్ నాయుడు, వాకాటి.మురళి యాదవ్, జ్ఞాన శేఖర్ గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు...

## అగరాల సమీపంలో డివైడర్ ను ఢీకొన్న కారు..! -6 మందికి రక్త గాయాలు..





ప్రజా భూమి ప్రతినిధి, చంద్రగిరి:

పూతలపట్టు- నాయుడుపేట జాతీయ రహదారి అగరాల సమీపంలో ఓ ప్రైవేట్ కళాశాల వద్ద ఆదివారం వేకువ జామున జరిగిన రోడ్డు ప్రమాదంలో కారు అదుపుతప్పి రోడ్డు ప్రక్కన ఉన్న డివైడర్ ను ఢీకొన్నది.ఈ ప్రమాదంలో ఒక వ్యక్తికి తీవ్ర గాయాలుకు గురయ్యారు. మరో ఐదు మందికి రక్త గాయాలకు గురయ్యారు. పోలీసులు ఇచ్చిన సమాచారం మేరకు రైల్వే కోడూరు ప్రాంతానికి చెందిన 6 మంది అయ్యప్ప భక్తులు శబరిమలై లో స్వామివారిని దర్శించుకుని తిరుగు వస్తుండగా కారు నడుపుతున్న డ్రైవర్ రెప్పపాటు కునుకు తీయడంతో వాహనము అదుపుతప్పి రోడ్డు ప్రక్కన ఉన్న డివైడర్ ను ఢీకొని బోల్తా పడింది. ప్రమాదంలో సాయికుమార్ కు తలకు బలమైన గాయం ఏర్పడి అపస్మారక స్థితికి చేరుకున్నారు. అదే కారులో ప్రయాణిస్తున్న అజయ్ కుమార్, జస్వంత్, మణికంఠ, సతీష్, యోగేష్ రక్త గాయాలకు గురయ్యారు. గాయపడిన వారిని తిరపతి రుయా ఆసుపత్రికి తరలించి, పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# పేరుకే పంచాయతీ

**పంచాయితీ అభివృద్ధిని అటకెక్కించిన అధికారులు**
**అంటు రోగాలకు బొట్టు పెట్టి మరి ఆహ్వానిస్తున్నారు**
**పిల్లలు పెద్దలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్న సరే పట్టించుకునే దిక్కు లేదు**
**పంచాయతీ ప్రభుత్వ అధికారులు పట్టించుకోరు. పొర్లుదండాలు పెట్టిన కనికరించరు.**
**ఈ పంచాయతీ రాజకీయ నాయుకులు ఉండడం గర్వకారణం**



ప్రజాభూమి ప్రతినిధి – తొండంబట్టు

తిరుపతి జిల్లా తొండంబట్టు పంచాయతీ తొండంబట్టు గ్రామంలో పారిశుద్ధ్య సమస్య తీవ్ర రూపం దాలుస్తోంది. గ్రామంలోని ముఖ్య రహదారులు, కాలనీలలో మురుగు నీరు పోయేటందుకు కాలువలు లేకపోవడంతో మురుగు నీరు నేరుగా రోడ్లపైకి వస్తోంది. ఇదే పరిస్థితిలో ప్రజలు రోజూ మురుగునీటిని తొక్కుకుంటూ నడవాల్సి వస్తోంది. ఈ మురుగు నీటి వల్ల స్కూల్ కి పోయే పిల్లలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. గ్రామస్తులు వెల్లడించిన వివరాల ప్రకారం, పలుమార్లు అధికారులు, పంచాయతీ కార్యాలయానికి ఫిర్యాదులు చేసినా సమస్య పరిష్కారం కాలేదు. చిన్నవ్ పిల్లలు, వృద్ధులు ప్రతిరోజూ ప్రమాదంలో నడుస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మురుగు నీరు నిల్వ వల్ల దోమల పెరుగుదల, దుర్వాసన, వ్యాధుల వ్యాప్తి ప్రమాదం పెరుగుతుందని ప్రజలు భయపడుతున్నారు. గ్రామానికి శాశ్వత మురుగు కాలువలు, డ్రైనేజీ నిర్మాణం అత్యవసరం అని గ్రామస్తులు కోరుతున్నారు. ప్రజల ఆరోగ్యం, పర్యావరణ శుభ్రత కోసం వెంటనే చర్యలు తీసుకొని సరైన పారిశుద్ధ్య సౌకర్యాలు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని స్థానికులు స్పష్టం చేస్తున్నారు...